RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 312, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 15 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-




## రూ. 3,32,205 కోట్లతో ఏపీ బడ్జెట్...పార్ట్ - 1

- రెవెన్యూ వ్యయం రూ.2,56,143 కోట్లు
- అమరావతి నిర్మాణానికి రూ. 6 వేల కోట్లు
- విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ 28 వేల కోట్లు
- రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు రూ. 30 వేల కోట్లు

అమరావతి: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఏపీ శాసనసభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నట్లు మిగతా..2లో

## శివతత్వ చీరలు ధరించి సీఎం చంద్రబాబును కలిసిన మహిళా ప్రజాప్రతినిధులు...




- అసెంబ్లీలో ఆధ్యాత్మిక శోభ
- ఒకే రకమైన చీరల్లో కూటమి మహిళా ప్రజాప్రతినిధులు
- స్పీకర్ అయ్యన్న, మంత్రి పయ్యావుల, బాలకృష్ణలతోనూ భేటీ


2లో

# పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి దక్కిన తీర్పు

## మా రెండేళ్ల పాలనకు ఈ ఫలితాలే నిదర్శనం

- తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం
- ఇది తమ రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదమని సీఎం రేవంత్ వ్యాఖ్య
- ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం ఇస్తున్నట్లు ప్రకటన
- ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ




హైదరాబాద్: తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తమ రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన బలమైన తీర్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మిగతా..2లో

# ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ఇది

## రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతాం

- వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుంది
- రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే
- గతంలో ఉన్నట్లే నిక్కచ్చిగానే ఉంటా
- రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయి



అమరావతి: ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. మిగతా..2లో

## కుట్రలు చేస్తే... మీ అందరినీ రాజకీయ సమాధి చేస్తా


2లో

- కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీదే అన్న బండి సంజయ్
- మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటున్నాయని మండిపాటు
- ఆ రెండు పార్టీలు ఒకటే అనే విషయం కరీంనగర్ వేదికగా బయటపడుతోందని విమర్శ

హైదరాబాద్: కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒకటేనని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఆ మూడు పార్టీలకు ప్రేమికుల రోజు శుభాకాంక్షలు అని వ్యంగ్యంగా అన్నారు. కరీంనగర్ లో కాంగ్రెస్,

# తమ సంక్షేమ పాలనకు లభించిన తీర్పు ఇది

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ స్పందన



- తెలంగాణ పురపాలక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం
- 116 మున్సిపాలిటీల్లో 64 కైవసం చేసుకున్న కాంగ్రెస్
- గత ఎన్నికలతో పోలిస్తే భారీగా నష్టపోయిన బీఆర్ఎస్
- కొన్ని కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా ఆవిర్భావం

హైదరాబాద్: తెలంగాణలో జరిగిన పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. ఈ ఫలితాలు తమ సంక్షేమ పాలనకు, ప్రజల తెలంగాణ నమూనాకు ప్రజలు ఇచ్చిన ఆమోదమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. మిగతా..2లో

## తెలంగాణలో రెండు చోట్ల గెలవడంపై స్పందించిన జనసేన పార్టీ


2లో

- జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామన్న జనసేన
- 330కి పైగా అభ్యర్థులు తెలంగాణలో బరిలో నిలిచారన్న జనసేన


## బల్దియా ఎన్నికలు జూన్‌లో?


2లో

- రాష్ట్ర వ్యాప్తంగా పుర పోరు ఫలితాలతో జోష్‌లో ఉన్న అధికార కాంగ్రెస్..
- ఎన్నికల నిర్వహణకు ముందు ప్రీఎలక్షన్ పనులు పూర్తి

# ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది

- బీఆర్ఎస్ పార్టీకి కవిత హెచ్చరిక
- తాము రాజకీయ పార్టీగా మారబోతున్నట్లు తెలియగానే బీఆర్ఎస్ ట్రోలింగ్ చేసిందని ఆగ్రహం
- బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికైనా తప్పులను సరిదిద్దుకోవాలని కవిత సూచన
- వడ్డేపల్లిలో ఏఐఎఫ్‌బీ, తెలంగాణ జాగృతి కలిసి విజయం సాధించిందన్న కవిత



హైదరాబాద్: తమ సంస్థ రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు తమను ట్రోలింగ్ చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కానీ తమను లక్ష్యంగా మిగతా..2లో

## మేము అనుకున్నన్ని రాలేదు... కాంగ్రెస్ పరిస్థితి కూడా అదే


2లో

- మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు
- 30కి పైగా మున్సిపాలిటీలు వస్తాయని అనుకున్నామన్న కేటీఆర్
- హంగ్ వచ్చిన ప్రాంతాల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉందని వ్యాఖ్య

# ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు...

## అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?

- కూటమి బడ్జెట్‌లో నాయకుల పేర్లు తప్ప కేటాయింపులు లేవన్న బొత్స
- మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేసి మోసం చేశారని విమర్శ
- ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్ర అప్పుల లెక్కలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని వ్యాఖ్య
- ఈ బడ్జెట్ ప్రజల ధైర్యాన్ని, స్థైర్యాన్ని దెబ్బతీసిందని తీవ్ర విమర్శ



అమరాతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేత, వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆత్మస్తుతి... పరనింద అన్నట్టు బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఇది అంకెల గారడీతో కూడిన మిగతా..2లో

## 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం


2లో

నల్లమలసాగర్‌పై తెలంగాణ అభ్యంతరం చెప్పడం తగదు:

అమరావతి: పోలవరం- నల్లమలసాగర్ అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడం సమర్థనీయం కాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో

## క్యాన్సర్ రోగులకు కేంద్రం ఉపశమనం... ఇక జిల్లా ఆసుపత్రుల్లో కీమోథెరపీ సేవలు

ఢిల్లీ: క్యాన్సర్ రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేళ్లలో ఈ కేంద్రాలను నెలకొల్పనుండగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్ణయంతో కీమోథెరపీ వంటి కీలక చికిత్సలు రోగుల నివాస ప్రాంతాలకు దగ్గరగా అందుబాటులోకి రానున్నాయి. క్యాన్సర్ చికిత్స కోసం రోగులు నెల తరబడి ఎన్నోసార్లు ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు కీమోథెరపీ కోసం నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు ప్రయాణించడం శారీరకంగా, ఆర్థికంగా పెనుభారంగా మారుతోంది. ప్రయాణం, బస, ఆహారం, రోజువారీ వేతనం కోల్పోవడం వంటి ఖర్చులు కుటుంబాలను కుంగదీస్తున్నాయి. కీమోథెరపీ తీసుకునే రోగులు బలహీనంగా ఉండటంతో, వారికి సహాయకులు తోడుగా వెళ్లాల్సి రావడం అదనపు భారం. ఈ ఇబ్బందులను దూరం చేసేందుకే ప్రభుత్వం జిల్లాస్థాయిలో ఈ డే కేర్ కేంద్రాలను ప్రారంభిస్తోంది. ఈ కేంద్రాల ఏర్పాటుకు ముందు ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిసి లోటుపాట్లపై అధ్యయనం చేసింది. క్యాన్సర్ కేసుల సంఖ్య, రోగుల భారం, మౌలిక సదుపాయాల లభ్యత ఆధారంగా జిల్లాలను ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లాల్లోని వైద్యులు, నర్సులకు ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రాల్లో 4 నుంచి 6 వారాల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కీమోథెరపీ మందుల మోతాదు, దుష్ప్రభావాల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల ఎదుర్కోవడం, మందుల భద్రత వంటి అంశాల్లో వారికి శిక్షణనిచ్చారు. ఈ కేంద్రాల ద్వారా అవసరమైన కీమోథెరపీ మందులను ఉచితంగా అందించనున్నారు. క్యాన్సర్ చికిత్సలో మందుల ఖర్చు అధికంగా ఉండే నేపథ్యంలో ఈ నిర్ణయం రోగులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. మందుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం సరఫరా వ్యవస్థను కూడా బలోపేతం చేస్తోంది.

## రాజకీయ విరాళాల్లో బీజేపీకి రూ. 3,157 కోట్లు, కాంగ్రెస్‌కు రూ. 298 కోట్లు

ఢిల్లీ: 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎలక్టోరల్ ట్రస్టుల ద్వారా రాజకీయ పార్టీలకు అందిన విరాళాల్లో అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సింహభాగం దక్కించుకుంది. మొత్తం నిధుల్లో ఏకంగా 82.52 శాతం వాటాను కమలం పార్టీయే పొందగా, మిగిలిన పార్టీలు చాలా వెనుకబడ్డాయి. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ విడుదల చేసిన తాజా నివేదిక ఈ సంచలన వివరాలను వెల్లడించింది. ఏడీఆర్ నివేదిక ప్రకారం 2024-25లో ఎలక్టోరల్ ట్రస్టులు వివిధ రాజకీయ పార్టీలకు కలిపి మొత్తం రూ. 3,826.35 కోట్లను పంపిణీ చేశాయి. ఇందులో బీజేపీ ఒక్కదానికే రూ. 3,157.65 కోట్లు అందాయి. ఇదే సమయంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీకి కేవలం రూ. 298.78 కోట్లు (7.81 శాతం), తృణమూల్ కాంగ్రెస్‌కు రూ. 102 కోట్లు (2.67 శాతం) మాత్రమే లభించాయి. మిగిలిన 19 పార్టీలకు కలిపి రూ. 267.92 కోట్లు అందాయి. విరాళాలు అందించిన కార్పొరేట్ సంస్థల్లో ఎలివేటెడ్ అవెన్యూ రియాల్టీ ఎల్ఎల్‌పీ రూ. 500 కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత టాటా సన్స్ (రూ. 308 కోట్లు), టీసీఎస్ (రూ. 217 కోట్లు), మేఘా ఇంజినీరింగ్ (రూ. 175 కోట్లు) ఉన్నాయి. రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర నుంచి అత్యధికంగా రూ. 1,225 కోట్లు రాగా, తెలంగాణ నుంచి రూ. 358 కోట్లు అందడం గమనార్హం. దేశంలో మొత్తం 20 రిజిస్టర్డ్ ఎలక్టోరల్ ట్రస్టులు ఉండగా, కేవలం 10 ట్రస్టులు మాత్రమే తమ విరాళాల వివరాలను సమర్పించాయి. ఇంకో 5 ట్రస్టులు తమకు విరాళాలే రాలేదని తెలిపాయి. మరో 5 ట్రస్టుల నివేదికల గడువు ముగిసినా ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటులో లేవని ఏడీఆర్ తన విశ్లేషణలో పేర్కొంది. ఈ లెక్కలు కూడా బయటకు వస్తే విరాళాల మొత్తం మరింత పెరిగే అవకాశం ఉంది.

## ఏఐతో ఐటీ సేవలకు ముప్పుందా?... జేపీ మోర్గాన్ నివేదిక ఏం చెబుతోందంటే...!

ఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాకతో ఐటీ సర్వీసెస్ కంపెనీల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్న ఆందోళనల నడుమ ప్రముఖ రీసెర్చ్ సంస్థ జేపీ మోర్గాన్ కీలక నివేదికను విడుదల చేసింది. ఏఐ వల్ల ఐటీ రంగం పరిధి తగ్గిపోదని, సమీప భవిష్యత్తులో ఈ రంగం అంతరించిపోయే ముప్పేమీ లేదని స్పష్టం చేసింది. పైగా, ఏఐ అనేది ఐటీ కంపెనీలకు మరో శక్తివంతమైన సాధనంగా (టూల్) మారి, మరిన్ని కొత్త పనులను సృష్టిస్తుందని పేర్కొంది. 'ఇండియా ఐటీ సర్వీసెస్: లుకింగ్ త్రూ ది ఏఐ ఫాగ్' పేరుతో జేపీ మోర్గాన్ ఆసియా పసిఫిక్ ఈక్విటీ రీసెర్చ్ బృందం ఈ నివేదికను రూపొందించింది. ఏఐ కారణంగా భారత ఐటీ సంస్థలు కనుమరుగవుతాయన్న భయాల్లో నిజం లేదని తేల్చిచెప్పింది. ఏఐ వల్ల ఉద్యోగాలు పోవడం మాట అటుంచి, కొత్త పని అవకాశాలు పుట్టుకొస్తాయని వివరించింది. గతంలో ఆఫ్‌షోర్ లేబర్, ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సాంకేతిక మార్పులు వచ్చినప్పుడు కూడా ఇలాంటి ఆందోళనలే వ్యక్తమయ్యాయని నివేదిక గుర్తుచేసింది. ఆ టెక్నాలజీలు ఐటీ సేవలను అంతం చేయలేదు, కేవలం పనిచేసే విధానాన్ని మాత్రమే మార్చాయి. ఇప్పుడు ఏఐ కూడా అదే పాత్ర పోషిస్తుందని, అందుబాటులో ఉన్న బడ్జెట్‌లతోనే కంపెనీలు మరిన్ని ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఏఐ ఉపయోగపడుతుందని విశ్లేషించింది. పాత లెగసీ సిస్టమ్‌లను ఆధునికీకరించడం, సాస్ (ఋఋఋ) అప్లికేషన్‌లను మార్చడం, ఏఐ ఏజెంట్లను నిర్మించడం, ఏఐ సిస్టమ్‌లలో విశ్వసనీయతను కల్పించడం వంటి అనేక కొత్త రంగాల్లో ఐటీ సేవల అవసరం పెరుగుతుందని జేపీ మోర్గాన్ పేర్కొంది. టెక్ ప్రపంచంలో ఐటీ కంపెనీల పాత్రను 'ప్లంబర్ల'తో పోల్చింది. క్లిష్టమైన వ్యవస్థలను సజావుగా నడిపించడంలో వాటి పాత్ర అత్యంత కీలకమని అభివర్ణించింది. కేవలం ఏఐ భయాలతో ఐటీ స్టాక్స్ బలహీనపడటం సరికాదని, పెట్టుబడిదారుల ఆందోళనలు వాస్తవ దూరమని నివేదిక స్పష్టం చేసింది.

## మేము అనుకున్నన్ని రాలేదు... కాంగ్రెస్ పరిస్థితి కూడా అదే

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనదైన శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30కి పైగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని తాము అంచనా వేశామని... కానీ తుది ఫలితాల్లో ఆ సంఖ్య కొంత మేర తగ్గిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీపై కూడా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని అన్నారు. హంగ్ ఫలితాలు వచ్చిన మున్సిపాలిటీల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉందని కేటీఆర్ చెప్పారు. చైర్మన్ పీఠాలను దక్కించుకోవడంలో కీలకమైన ఎక్స్ అఫీషియో ఓట్ల విషయంలో ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో చర్చించామని తెలిపారు. తమ పార్టీకి ప్రజాప్రతినిధులు ఉన్న ప్రతి చోటా కచ్చితంగా పట్టు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గాలిలో మేడలు కట్టిందని, కానీ క్షేత్ర స్థాయిలో ప్రజలు వారికి ఆశించినన్ని మున్సిపాలిటీలను ఇవ్వలేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో ఆయన బీజేపీపై సెటైర్లు వేశారు. నిజామాబాద్, కరీంనగర్ వంటి ఒకటి రెండు ప్రాంతాల్లో మినహా ఆ పార్టీ ప్రభావం ఎక్కడా కనిపించలేదని అన్నారు.

## శివతత్వ చీరలు ధరించి సీఎం చంద్రబాబును కలిసిన మహిళా ప్రజాప్రతినిధులు...

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రేపటి మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని, కూటమి ప్రభుత్వానికి చెందిన మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు శివతత్వానికి ప్రతీకగా ఉన్న చీరలను ధరించి సభకు హాజరయ్యారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం వీరంతా ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకే రకమైన వస్త్రధారణతో అసెంబ్లీకి విచ్చేసిన మహిళా ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎస్. సవితతో పాటు ఇతర మహిళా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళా నేతలు ఈ విధంగా ప్రత్యేకతను చాటడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం, అసెంబ్లీ లాబీల్లో ఈ మహిళా ప్రజాప్రతినిధులు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలను కూడా కలిసి మాట్లాడారు. దీంతో శాసనసభ ప్రాంగణంలో సందడి వాతావరణం కనిపించింది.

## 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం

మొదటి పేజి తరువాయి

ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఏటా 3,500 టీఎంసీల గోదావరి వరద నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, అందులోంచి 200 టీఎంసీల నీటిని నల్లమలసాగర్‌కు తరలించాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఈ ప్రాజెక్టుకు అడ్డుపడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని అన్ని ప్రాజెక్టులను పూర్తిచేస్తామని, పోలవరాన్ని వంశధారతో అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు. గడిచిన 20 నెలల్లో తమ సంకీర్ణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో గణనీయమైన ప్రగతి సాధించిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని వివరించారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఎదురైన ఇబ్బందులను అధిగమించిన తీరును, అభివృద్ధిని అడ్డుకోవడానికి జరుగుతున్న కుట్రలను సభలో ప్రస్తావించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కలిసికట్టుగా పనిచేస్తున్నాయని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ముందుందని, గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు విశాఖకు వస్తున్నాయని చెప్పారు. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నం వద్ద రూ.70,000 కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని కచ్చితంగా నెరవేరుస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రజారోగ్య సేవలను మెరుగుపరిచేందుకు 'సంజీవని' ప్రాజెక్టును తీసుకొస్తున్నామని, ఇందులో భాగంగా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తామని తెలిపారు. ఈ నెల 16న బిల్ గేట్స్ రాష్ట్ర పర్యటనకు రానున్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు...

మొదటి పేజి తరువాయి.

ఆత్మస్తుతి... పరనింద అన్నట్టు బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఇది అంకెల గారడీతో కూడిన పసలేని బడ్జెట్ అని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ పేర్లను పదిసార్లు ప్రస్తావించడం తప్ప ప్రజలకు మేలు చేసే అంశాలు ఏవీ లేవని ఆయన దుయ్యబట్టారు. ఈ బడ్జెట్ ప్రజల్లో ఉన్న కొద్దిపాటి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కూడా దెబ్బతీసిందని, ఇది మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో బొత్స మాట్లాడుతూ, ప్రతి రంగంలోనూ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ఆరోపించారు. మహిళా సాధికారతపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని బొత్స తీవ్రంగా తప్పుపట్టారు. ప్రతి ఇంట్లో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "గతంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి, వారిలో పారిశ్రామిక స్ఫూర్తిని నింపడానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ పథకాన్ని తెచ్చారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సున్నా వడ్డీని అమలు చేశాయి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సున్నా వడ్డీ డబ్బులు జమ అయ్యేవి. కానీ ఈ ప్రభుత్వం వచ్చి 19 నెలలైనా ఆ సున్నా వడ్డీ పథకం ఏమైందో తెలియదు. బడ్జెట్‌లో దానికి కేటాయింపులు లేవు. ఎలాంటి ఆర్థిక చేయూత లేకుండా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎలా మారుస్తారో చంద్రబాబు చెప్పాలి. ఇది మహిళలను మోసం చేయడం కాదా?" అని బొత్స ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం కోత పెట్టిందని బొత్స ఆరోపించారు. "గతంలో ఉపాధి హామీ పథకం కింద 100 శాతం నిధులను కేంద్రమే భరించేది. ఇప్పుడు కేంద్రం నిబంధనలు మార్చి మెటీరియల్, లేబర్ కాంపోనెంట్లలో 40 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పింది. గత ప్రభుత్వాల హయాంలో ఏటా సగటున రూ. 5,000 కోట్లు ఈ పథకం కింద ఖర్చు చేసేవారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రం కనీసం రూ. 2,000 కోట్లు కేటాయించాలి. కానీ బడ్జెట్‌లో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే చూపించారు. మిగిలిన బ్యాలెన్స్ సంగతేంటి? అంటే ఈ పథకాన్ని కూడా నీరుగార్చబోతున్నారా?" అని ఆయన నిలదీశారు. రాష్ట్ర అప్పుల విషయంలోనూ ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరిస్తోందని బొత్స ఆరోపించారు. రాష్ట్ర విభజన నుంచి వారసత్వంగా రూ. 9.46 లక్షల కోట్ల అప్పులు వచ్చాయని చెప్పడం సత్యదూరమని అన్నారు. "మా ఐదేళ్ల పాలనలో కార్పొరేషన్లతో కలిపి మేం చేసిన అప్పు కేవలం రూ. 3 లక్షల కోట్లు మాత్రమే. అంతకుముందున్న టీడీపీ ప్రభుత్వం రూ. 2.30 లక్షల కోట్ల అప్పు చేసింది. వాస్తవాలు ఇలా ఉంటే, అప్పుల భారాన్ని మాపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు" అని బొత్స వివరించారు. ఈ బడ్జెట్‌లో కేవలం ప్రగల్భాలు తప్ప, నిర్దిష్ట కేటాయింపులు, ప్రజలకు భరోసా ఇచ్చే అంశాలు ఏవీ లేవని విమర్శించారు.

## రూ. 3,32,205 కోట్లతో ఏపీ బడ్జెట్...పార్ట్ - 1

అమరావతి: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఏపీ శాసనసభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నట్టు ఆర్థిక మంత్రి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా పరుగులు పెట్టించాలనే సంకల్పంతో ఈ బడ్జెట్ ను రూపొందించామని చెప్పారు.

బడ్జెట్ వివరాలు:

మొత్తం బడ్జెట్ - రూ.3,32,205 కోట్లు, రెవెన్యూ వ్యయం - రూ.2,56,143 కోట్లు, రెవెన్యూ లోటు - రూ.22,002 కోట్లు , మూలధన వ్యయం - రూ.53,915 కోట్లు, ద్రవ్య లోటు - రూ.75,868 కోట్లు, సర్దుబాటు నిధి - రూ.1,500 కోట్లు , రాజధాని అమరావతి నిర్మాణానికి - రూ.6,000 కోట్లు, విశాఖ ఆర్థిక ప్రాంతానికి (ఈ ఆర్థిక ప్రాంతం పరిధిలోకి పది జిల్లాలు) - రూ.28,000 కోట్లు , రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు - రూ.13,546 కోట్లు, విద్యుత్ రంగానికి - రూ.13,934 కోట్లు , పరిశ్రమలకు - రూ.3,161 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు - రూ.4,000 కోట్లు, జల్ జీవన్‌కు - రూ.4,000 కోట్లు, రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు - రూ.30,000 కోట్లు ,వీబీ జీ రామ్ జీకి - రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి - రూ.5,451 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్‌కు - రూ.1,037 కోట్లు, తల్లికి వందనంకు - రూ. 9,668 కోట్లు, మహిళా, శిశు సంక్షేమానికి - రూ. 4,581 కోట్లు, సాగు నీటి ప్రాజెక్టులకు - రూ. 9,906 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు - రూ. 1,927 కోట్లు, అన్నదాత సుఖీభవకు - రూ. 6,600 కోట్లు, స్కిల్ డెవలప్‌మెంట్ కు - రూ. 1,232 కోట్లు, యూత్ అండ్ స్పోర్ట్స్‌కు - రూ. 438 కోట్లు , మనబడి- మన భవిష్యత్ పథకానికి - రూ. 1,500 కోట్లు, పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియాకు - రూ. 707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకానికి - రూ. 654 కోట్లు, స్కాలర్‌షిప్ లకు - రూ. 3,836 కోట్లు, సమగ్ర శిక్షణకు - రూ. 2,946 కోట్లు, ఉన్నత విద్యకు - రూ. 2,566 కోట్లు, పాఠశాల విద్యకు - రూ. 32,308 కోట్లు, వైద్య ఆరోగ్య శాఖకు - రూ. 19,306 కోట్లు, డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి - రూ. 2,161 కోట్లు, మత్స్యకారులకు - రూ. 260 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు - రూ. 6,105 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి - రూ. 500 కోట్లు.

## తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తాం

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంతోషాన్ని వ్యక్తం చేశారు. కవిత మద్దతుదారులు పలు ప్రాంతాల్లో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆమె జాతీయ మీడియాతో మాట్లాడుతూ... భవిష్యత్తులో తాము ఒక రాజకీయ పార్టీగా అవతరించబోతున్నామనే భవిష్యత్తులో తాము ఒక రాజకీయ పార్టీగా అవతరించబోతున్నామనే విషయాన్ని ఇప్పటికే ప్రకటించామని తెలిపారు. తమ పార్టీని అధికారికంగా ప్రకటించక ముందే... మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేద్దామని చివరి నిమిషంలో తమ కార్యకర్తలు కోరారని... వారి కోరిక మేరకు తాము ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై ఎన్నికల బరిలోకి దిగామని వెల్లడించారు. సొంత పార్టీ తరపున పోటీ చేయకపోయినప్పటికీ... తెలంగాణ ప్రజలు తమను మంచి ఫలితాలతో ఆదరించారని తెలిపారు. ఎన్నికల్లో తాము ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకున్నామని, మరో మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ పదవిని దక్కించుకోబోతున్నామని కవిత చెప్పారు. మరో 40 చోట్ల తమ కార్యకర్తలు దాదాపుగా గెలుపు అంచుల వరకు వచ్చారని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు తమ పార్టీ భవిష్యత్తుపై భరోసాను కల్పించాయని చెప్పారు. అహంకారం లేని, అత్యంత పారదర్శకమైన రాజకీయాలను అందిస్తామని తాము పదేపదే చెబుతున్నామని... ప్రజలు తమను విశ్వసించారని తెలిపారు. భవిష్యత్తులో కూడా తమకు ప్రజల మద్దతు ఇలాగే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో తాము ప్రధాన భూమికను పోషిస్తామని తెలిపారు.

## పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి దక్కిన తీర్పు

మొదటి పేజి తరువాయి

తమ ప్రజా ప్రభుత్వ పాలనకు, పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి, ప్రపంచస్థాయి ప్రణాళికలతో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ తీర్పు ద్వారా ప్రజలు సంపూర్ణ ఆమోదం తెలిపారని ఆయన శుక్రవారం పేర్కొన్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. వెలువడిన ఫలితాల ప్రకారం, 116 మున్సిపాలిటీలకు గాను 64 చోట్ల కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. అలాగే 7 కార్పొరేషన్లలో 3 చోట్ల స్పష్టమైన మెజారిటీ సాధించగా, మరో కార్పొరేషన్‌లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాని మరో 38 మున్సిపాలిటీలలో కూడా పీఠాలను కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ చారిత్రక విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తల అవిశ్రాంత శ్రమకు దక్కిన ఫలితమే ఈ విజయం. పార్టీ పట్ల వారికి ఉన్న అపారమైన అభిమానానికి ఇది నిలువుటద్దం. పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఈ గెలుపు తమ బాధ్యతను మరింత పెంచిందని సీఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, పారదర్శక పాలనకు తాము పునరంకితం అవుతున్నామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీని, ప్రతి కార్పొరేషన్‌ను అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన సానుకూల తీర్పుగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

## తమ సంక్షేమ పాలనకు లభించిన తీర్పు ఇది

మొదటి పేజి తరువాయి

'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ఈ విజయం కాంగ్రెస్ కార్యకర్తలు, తెలంగాణ ప్రజలదని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికీ అభివృద్ధి ఫలాలు అందించాలనే తమ 'ప్రజల తెలంగాణ' లక్ష్యం స్థిరంగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలకు గాను కాంగ్రెస్ పార్టీ 64 చోట్ల జయకేతనం ఎగురవేసింది. అలాగే 7 కార్పొరేషన్లలో మూడింటిని కైవసం చేసుకుంది. మంచాల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లు హస్తం ఖాతాలో చేరాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కేవలం 13 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లతో సరిపెట్టుకుంది. మరో 38 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల కోసం స్వతంత్రులు, చిన్న పార్టీల మద్దతు కూడగట్టేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) 100కు పైగా స్థానిక సంస్థలను గెలుచుకోగా, ఈసారి ఆ పార్టీ పనితీరు గణనీయంగా తగ్గింది. ఇక బీజేపీ సొంతంగా ఒక్క మున్సిపాలిటీని గెలవనప్పటికీ, తమ ఎంపీ స్థానాలైన కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. మొత్తం 2,582 మున్సిపల్ వార్డులకు గాను కాంగ్రెస్ 1,347, బీఆర్ఎస్ 717, బీజేపీ 261 వార్డులను గెలుచుకున్నాయి. బుధవారం జరిగిన ఈ ఎన్నికల్లో 73 శాతానికి పైగా పోలింగ్ నమోదు కాగా, శుక్రవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిచేశారు.

## కుట్రలు చేస్తే... మీ అందరినీ రాజకీయ సమాధి చేస్తా

మొదటి పేజి తరువాయి.

కరీంనగర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ఎక్కువ స్థానాలు వచ్చినప్పటికీ... మేయర్ పీఠం దక్కించుకుంటామని కాంగ్రెస్, బీఆర్ఎస్ చెబుతున్నాయని... ఏ విధంగా దక్కించుకుంటాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రెండు పార్టీలు ఒకటే అనే విషయం కరీంనగర్ వేదికగా బయటపడుతోందని చెప్పారు. కరీంనగర్ మేయర్ పీఠం తమదేనని బండి సంజయ్ అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తే... కరీంనగర్ నుంచే యుద్ధాన్ని ప్రారంభిస్తానని హెచ్చరించారు. వారందరినీ రాజకీయ సమాధి చేస్తానని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ కార్యకర్తల శక్తి, దమ్ము మీకు తెలియదు అని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్లో బీజేపీకి కేవలం 13 సీట్లే వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంటెలిజెన్స్ విభాగం నివేదిక ఇచ్చిందని సంజయ్ తెలిపారు. అందుకే, ఈ విజయాన్ని ఇంటెలిజెన్స్ కే అంకితమిస్తున్నామని అన్నారు. మేయర్ పదవి కోసం గుంటనక్కలన్నీ ఏకమయ్యాయని మండిపడ్డారు. బీజేపీ సింహమని, సింగిల్ గానే వస్తుందని చెప్పారు. మరోవైపు, కరీంనగర్ కార్పొరేషన్లో మొత్తం 66 డివిజన్లు ఉండగా... బీజేపీ 30 డివిజన్లలో జయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9 స్థానాలకే పరిమితమయ్యాయి. ఈ నెల 16న కార్పొరేటర్ల ప్రమాణస్వీకారం ఉంటుంది.

## ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది

### బీఆర్ఎస్ పార్టీకి కవిత హెచ్చరిక

హైదరాబాద్: తమ సంస్థ రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు తమను ట్రోలింగ్ చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కానీ తమను లక్ష్యంగా చేసుకున్న వారికి ఒకటే విషయం చెబుతున్నానని, ఇది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని హెచ్చరించారు. ఇప్పుడే తొందరపడి మాట జారవద్దని, తమపై కారుకూతలు కూయవద్దని బీఆర్ఎస్ వారిని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ తప్పులను సరిదిద్దుకోవాలని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వారు ఉద్యమకారులను కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, గతంలో 90 శాతం మున్సిపాలిటీలను గెలుచుకున్న బీఆర్ఎస్ ఈసారి 16 స్థానాలకే పరిమితమైందని కవిత గుర్తు చేశారు. ప్రజల మద్దతును ఎందుకు కోల్పోయామో బీఆర్ఎస్ ఆలోచించాలని సూచించారు. ఉత్తర తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పనిచేసిందని కవిత ఆరోపించారు. ఆ రెండు పార్టీల పొత్తుకు ఇది తొలి మెట్టు అన్నారు. కాంగ్రెస్ పార్టీతో మిలాఖత్ అయిన సీపీఐకి కొత్తగూడెంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతివ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌పై సాంబశివరావు చేసిన ఆరోపణలను అంగీకరిస్తున్నారా అని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం లేకపోవడం వల్లే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేశారని అన్నారు. ఆ లోటును తెలంగాణ జాగృతి భర్తీ చేస్తుందని కవిత పేర్కొన్నారు. బీజేపీ కరీంనగర్‌లో తప్ప ఎక్కడా గెలవలేదని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ రూ.30 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తమకు 17 స్థానాలు రావడమే చాలా ఎక్కువ అన్నట్లుగా కేటీఆర్ మాట్లాడటం విచిత్రమని కవిత అన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిబంధనలను ఉల్లంఘించారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. జాగృతి రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించిన తర్వాత తమ పార్టీకి చెందిన నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారని అన్నారు. తక్కువ సమయంలోనే ప్రజలు తమను ఆదరించారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి, ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ కలిసి పోటీ చేసి అద్భుత విజయాన్ని సాధించాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తాము 40 వార్డులు గెలుచుకున్నామని అన్నారు. అధికారికంగా 33 స్థానాల్లో తమ అభ్యర్థులు విజయం సాధించారని, మరో 7చోట్ల సాంకేతిక కారణాల వల్ల స్వతంత్రులుగా గెలిచారని వెల్లడించారు. ముఖ్యంగా వడ్డేపల్లి మున్సిపాలిటీలో తమకు స్పష్టమైన మెజారిటీ వచ్చిందని కవిత వెల్లడించారు. తమ విజయంలో తెలంగాణ జాగృతి ప్రమేయం లేదని ఏఐఎఫ్‌బీ నాయకుడు వడ్డేపల్లి శ్రీనివాసులు నిన్న ప్రకటించారు. అయితే ఈరోజు కవిత ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి అంబటి బోజిరెడ్డి, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించడం గమనార్హం. వడ్డేపల్లి మున్సిపాలిటీలో తెలంగాణ జాగృతి, ఏఐఎఫ్‌బీ కలిసి కైవసం చేసుకున్నాయని కవిత స్పష్టం చేశారు.

## ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ఇది

అమరావతి: ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. "ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల నుంచి ఎక్కువ ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది. హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014-19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది. అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. ఇక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ఇచ్చే నివేదిక వారి పనితీరుకు నిలువుటద్దం. నేను గతంలో ఉన్నట్లు నిక్కచ్చిగానే ఉంటా. మారకపోతే వాళ్లకే నష్టం. మొత్తం 9 పారామీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా. వారికి తెలియని ఇంకొన్ని పారామీటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. లోకేశ్ తన పని తాను చేస్తున్నాడు. నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారు" అని చంద్రబాబు తెలిపారు.

## బల్దియా ఎన్నికలు జూన్‌లో?

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా పుర పోరు ఫలితాలతో జోష్‌లో ఉన్న అధికార కాంగ్రెస్.. మహా నగరంలోనూ వీలైనంత త్వరగా ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. తద్వారా ఇదే ఊపుతో విజయం సాధించవచ్చనే ఆలోచన చేస్తున్నట్లు నగర కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎంత తొందరగా ఎన్నికలు నిర్వహించాలనుకున్నా కనీసం ఐదారు నెలలు ఆగక తప్పని పరిస్థితులున్నాయి. అందుకు తగిన కారణాలున్నాయి. జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు ముగియగానే, కొత్తగా రెండు మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పడటంతో అవి కుదురుకునేందుకు ఆర్నెల్లు పట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఎంత త్వరపడినా కనీసం మే నెల వరకైతే ఎన్నికలకు వెళ్లలేని పరిస్థితులున్నాయి. కాంగ్రెస్ ఎంత తొందర పడినా.. ఎన్నికల నిర్వహణకు ముందు ప్రీఎలక్షన్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అందుకు దాదాపు మూడు నెలలు పట్టనుంది. మహా నగరంలోని 300 వార్డులు మూడు కార్పొరేషన్లుగా మారడంతో.. తిరిగి వార్డు నంబర్లు మారనున్నాయి. ఈ ప్రక్రియ పూర్తయ్యాక వార్డుల వారీగా జనాభా, రిజర్వేషన్లు, తాజా ఓటరు జాబితా తదితర పనులు చేయాల్సి ఉంది. కొన్ని వార్డుల సరిహద్దులకు సంబంధించి మార్పు చేర్పులు జరిగే అవకాశాలు కూడా ఉంటాయని మున్సిపల్ నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ పూర్తిచేసి, ఎన్నికల నోటిఫికేషన్ నుంచి పోలింగ్ రోజు వరకు వివిధ అంశాలను బేరీజు వేస్తే ఎంత త్వరగా చేసినా మే ఆఖరు వరకు సమయం పడుతుంది. మరోవైపు.. కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీఎం) బాలారిష్టాల్లో ఉన్నాయి. ఇంకా వాటి కార్యాలయాల పనులు, సిబ్బంది నియామకాలే పూర్తికాలేదు. చేయాల్సిన మౌలిక సదుపాయాల పనులు చాలా ఉన్నాయి. కొత్త కార్పొరేషన్లు జీతాలకు సైతం ప్రస్తుతం జీహెచ్ఎంసీ నిధులపైనే ఆధారపడ్డాయి. ఎన్నికలు ఆలస్యమయ్యేకొద్దీ, ప్రజలు ఆశించిన సదుపాయాలు అందుబాటులోకి రాక, వ్యతిరేకత పెరిగేందుకు అవకాశముంటుంది. త్వరితంగా ఎన్నికలు జరిగితే కనీసం చెప్పుకునేందుకు అవకాశం ఉంటుంది కనుక.. బహుశా జూన్‌లో నగరంలోని మూడు బల్దియాలకు సంబంధించిన ప్రకటన వెలువడవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. జూన్ రెండో వారం వరకు పాఠశాలలకు సెలవులుంటాయి. సాధ్యమైనంత వరకు ఆలోగా ఎన్నికలకు వెళ్లే యోచనలో అధికార పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో రెండు చోట్ల గెలవడంపై స్పందించిన జనసేన పార్టీ

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో రెండు చోట్ల గెలవడం సంతోషకరమని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని జనసేన పార్టీ తెలంగాణ విభాగం ప్రకటించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో జనసేన ఉనికిని చాటుకున్న విషయం తెలిసిందే. ఆ పార్టీ రెండు చోట్ల విజయం సాధించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలలో 330 పైగా అభ్యర్థులు పోటీలో నిలిచారని తెలిపారు. మంచిర్యాల్ కార్పొరేషన్‌లో 34వ డివిజన్ నుండి జనసేన కార్పొరేటర్ అభ్యర్థి అగ్గు సాగర్ 31 ఓట్ల మెజార్టీతో, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో 14వ వార్డు నుండి 29 ఓట్ల మెజారిటీతో ఆరూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు విజయం సాధించారని తెలిపారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో పార్టీకి ఓటేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల కోసం పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, వీర మహిళలు అందరూ ఎంతో కష్టపడి పనిచేశారని అన్నారు. తక్కువ సమయంలోనే పార్టీ గెలుపు కోసం ఎంతో శ్రమించిన వారందరికీ ఆయన పవన్ కల్యాణ్ తరఫున, రాష్ట్ర నాయకుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పార్టీ ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ, రెండు చోట్ల గెలవడం సంతోషకరమని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో పవన్ కల్యాణ్ పార్టీని స్థాపించారని పార్టీ రాష్ట్ర నాయకులు రాజలింగం అన్నారు. పవన్ కల్యాణ్ ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేస్తామని సీనియర్ నాయకుడు ఆర్కే సాగర్ అన్నారు. తెలంగాణలో జనసేన బోణీ కొట్టిందని మరో నాయకుడు ప్రేమ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని అన్నారు.

## పుల్వామా ఉగ్ర దాడిలో అమరులైన వీర జవాన్లకు ఘన నివాళి



జగ్గంపేట, ఫిబ్రవరి 14 నేటి శుభోదయ: బ్లాక్ డే సందర్భంగా.జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు.ఆధ్వర్యంలో పుల్వామా లో జరిగిన ఉగ్రవాదుల బాంబు దాడిలో అమరులైన 40 మంది వీర జవాన్లకు నివాళులు అర్పించి స్థానిక జే.వి.యర్ కాంప్లెక్స్ వద్ద విద్యార్థులు జవాన్ల వేషధారణలు, జాతీయ జెండాలతో ర్యాలీ, మానవహారం నిర్వహించడం జరిగింది. దేశ రక్షణలో ప్రాణాలు అర్పిస్తున్న జవాన్లు కుటుంబాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలని,విద్యార్థులకు దేశ భక్తి భావాన్ని పెంపొందించాలని చైర్మన్ నాగబాబు కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుమ్మల శ్వేత,కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ తోట నాగలక్ష్మి, ఇంచార్జి కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, బాలిన అరుణ దేవి, శ్రావణి,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## తెలంగాణ అమరవీరుడి విగ్రహావిష్కరణకి శ్రీరాముల యాదవ్, తూళ్ల వీరేందర్ గౌడ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ఆహ్వానం





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 14:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. తెలంగాణ అమరవీరుడు పద్మశాలి ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య విగ్రహావిష్కరణకు బిజెపి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందాల శ్రీరామ్ యాదవ్ తో పాటు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ తో పాటు చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిలకు తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య జన్మదిన సందర్భంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ ఆధ్వర్యంలో.. సిరిపురం యాదయ్య అన్న సిరిపురం మహేష్ తో పాటు.. దాస వెంకటయ్య నేత, చేన్న సంజీవ, చేన్న సంతోష్, బొల్లు మహేందర్ బాబు, సొంత గ్రామంలో యాదయ్య విగ్రహం ఏర్పాటు చేయనున్న సందర్భంగా..బిజెపి నాయకులకు విగ్రహావిష్కరణకి రావాలని.. కోరినట్లు తెలియజేశారు

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్

### రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నరాల వెంకటేష్.



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ) ఫిబ్రవరి 14: శనివారం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నరాల వెంకటేష్ నీ నియమించారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నేషనల్ జాయింట్ సెక్రెటరీ వర్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచూరి విజయేందర్ రెడ్డి . నేషనల్ సీనియర్ సెక్రటరీ,రాష్ట్ర కమిటీ సభ్యులు చైతు, కీర్తి, జనార్ధన్ ,మిస్టర్ ,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నరాల వెంకటేష్ మాట్లాడుతూ మానవుని హక్కుల కోసం న్యాయం చేయడం కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉండి పని చేయడానికి సంసిద్ధంగా ఉంటానని తెలియజేశారు..

## ప్రతిమ హాస్పిటల్ బస్ ను ప్రారంభించిన

### సర్పంచ్ బండారి నరసింగం




మంథని / మలహర్, ఫిబ్రవరి-14 , నేటిశుభోదయ : కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్ బస్ ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ రావ్ మండలం పెద్దతుండ్ల గ్రామ సర్పంచ్ బండారి నరసింగం శనివారం ప్రారంభించారు.ఈ ఉచిత బస్ సేవలు ప్రతి శనివారం ఉంటాయని ప్రజలందరు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఆసుపత్రి కి వచ్చే పేషెంట్ లు వారి వెంట ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు తెచ్చుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం సూచించారు.ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ తాళ్ళ రవీందర్,వార్డు సభ్యులు కేశవ చారీ తో పాటు గ్రామ పెద్దలు బియ్యాని కుమార్,రవీందర్,రాంబాబు, బాలయ్య,స్వామి, శంకర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 17న ఇందిరాపార్క్ వద్ద గీత కార్మికుల నిరాహార దీక్ష




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 (నేటి శు భోదయ)వేలాదిగా తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ పిలుపు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిరాహారదీక్ష చేస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది గీత కార్మికులు తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ పిలుపునిచ్చారు. ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారు అవి కూడా డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదు. కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లోనైనా 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని,ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అదికూడా నెల రోజుల లోపే ఇస్తామని చెప్పారు.ఇది పెంచకపోగా ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా డబ్బులు కూడా రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదు.850 మందికి 14 కోట్లు ఇవ్వాల్సి ఉంది.ఈ విషయమై స్వయంగా ముఖ్యమంత్రి గారికి మరియు అనేకసార్లు అధికారులకు, మంత్రుల దృష్టికి తీసుకుపోయాము. 2025 జూలై 14వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు బాధితులతో నిరాహార దీక్షలు చేశాము.2025 నవంబర్ 28వ తేదీన వేలాది మంది గీత కార్మికులతో సూర్యాపేటలో గీతన్నల రణభేరి నిర్వహించాం అయినా ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి చేసి హక్కులు సాధించేందుకు రాష్ట్ర కార్యవర్గం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షకు పూనుకుందని ఈ కార్యక్రమంలో గీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వెంకటనర్సయ్య ,రాష్ట్ర కమిటీ సభ్యులుయం.కృష్ణస్వామి గౌడ్, సురుగు రాజేష్ గౌడ్లిమరియు సుదగాని రమేష్ గౌడ్ పాల్గొన్నార

# ప్రపంచ ఆదర్శ ప్రేమికులు




### అమర ప్రేమికులు.

### ప్రేమికుల రోజు శుభాకాంక్షలు.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఫిబ్రవరి 14:

ఇవాళ ప్రేమికుల రోజు అంటున్నారు...
కానీ ప్రేమ ఎప్పుడూ ఒక రోజుకే
పరిమితం కాదు అంటాను నేను...
గులాబీ పువ్వు వాడిపోతుంది...
కానీ ఆలోచనలో మొలిచిన ప్రేమ
శతాబ్దాలు దాటుతుంది...
ప్రేమ అంటే కేవలం ఇద్దరి మధ్య
నిశ్శబ్దంగా చెప్పుకున్న మాట కాదు...
అణగారిన వారి అరుపు వినిపించినప్పుడు
వారి వైపు నిలబడే ధైర్యం...
" కార్ల్ మార్క్స్ " హృదయంలో ప్రేమ " జెన్నీ "
కి మాత్రమే కాదు,
జీవితాంతం శ్రమించిన కార్మికుడికి కూడా...
ఆయన ప్రేమ
"సమానత్వం" అనే పదాన్ని
పుస్తకాల్లో కాదు,
ప్రపంచ చరిత్రలో ముద్రించింది...
" ఎంగెల్స్ " ప్రేమ
స్నేహం కూడా విప్లవమవుతుందని
నిరూపించింది...
స్నేహితుడి కలను తన కలగా మోసినప్పుడు
అది వ్యక్తిగత బంధం కాదు,
వర్గపోరాటానికి బలం అని తెలిపింది...
" లెనిన్ " ప్రేమ
రాజ్యాంగ పుస్తకాల్లో కాదు,
రైతు చేతుల్లో భూమిగా మారింది.
అతని ప్రేమ
"శాంతి, భూమి, అన్నం" అనే మూడు మాటల్లో
ప్రజల గుండెల్లో స్థానం సంపాదించింది...
" స్టాలిన్ " ప్రేమ
దేశ నిర్మాణంలో ఉక్కుగా మారింది...
తన పద్ధతులపై వాదనలు ఉన్నా,
దేశాన్ని నిలబెట్టాలనే సంకల్పం
ప్రేమే కాదా...?
" మావో " ప్రేమ
పల్లె రైతు కడుపు నిండాలని కోరుకుంది...
గ్రామాల నుంచి పట్టణాల వరకూ ఒక ఎర్ర
ప్రవాహం సృష్టించింది...
" చే గువేరా " ప్రేమ
ఒక యువతి కళ్లలో కాదు,
లాటిన్ అమెరికా పర్వతాల్లో
స్వేచ్ఛ కోసం కాల్పుల మధ్య నిలిచింది...
"ఎక్కడ అన్యాయం ఉంటే
అక్కడ కోపం కలగాలి" అన్నది
అతని ప్రేమ భాష...
" ఫిడెల్ కాస్ట్రో " ప్రేమ
ఒక చిన్న దీవిని
ప్రపంచానికి తలెత్తి నిలబడేలా చేసింది...
దేశం పట్ల ప్రేమ
సామ్రాజ్యవాదానికి సవాలు విసిరింది...
" హో చి మిన్ " ప్రేమ
వియత్నాం నేలపై
స్వాతంత్ర్య గీతంగా వినిపించింది...
అది సహనం, అది త్యాగం,
అది నిశ్శబ్దంగా మండే అగ్ని అని తెలిపింది...
మన భారత భూమిపై
" పుచ్చలపల్లి సుందరయ్య " ప్రేమ
తెలంగాణ రైతు తిరుగుబాటులో
ఎర్ర జెండాగా ఎగిరింది...
" ఈ.ఎం.ఎస్. నంబూదిరిపాదు " ప్రేమ
ప్రజాస్వామ్యాన్ని పాలనగా మలిచింది...
" ఏ.కే. గోపాలన్ " ప్రేమ
జైలు గోడలకూ సిద్ధాంతం నేర్పింది...
" చారూ మజుందార్ " ప్రేమ
అణగారిన వర్గాల కోపాన్ని
అగ్నిగా వెలిగించింది...
ప్రేమికుల రోజు అంటే
కేవలం చేతులు పట్టుకోవడం కాదు...
అన్యాయాన్ని ప్రశ్నించేలా చేతులు కలపడం...
చాక్లెట్ కరిగిపోతుంది...
కానీ చైతన్యం కరగదు...
గులాబీ వాడిపోతుంది...
కానీ పిడికిలి విడిపోదు...
ప్రేమ అంటే
ఒకరిని చూసి నవ్వడం మాత్రమే కాదు...
ఒక సమాజం నవ్వేలా చేయాలని కలగడం...
ఈ రోజు మనం ప్రతిజ్ఞ చేద్దాం...
మన ప్రేమ వ్యక్తిగత ఆనందంలో
ముగియకూడదు...
సమాజ మార్పులో వికసించాలి...
ప్రేమను విప్లవంగా.
విప్లవాన్ని ప్రేమగా.
ఎర్ర జెండా కింద
మన హృదయాలు ఒక్కటవ్వాలి...
ప్రేమికుల దినోత్సవ శుభాకాంక్షలు...
ప్రేమిద్దాం.
అణగారినవారిని,
న్యాయాన్ని,
సమానత్వాన్ని.

## కాట్రావులపల్లి లో రెండు కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

### జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ



కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 14 నేటి శుభోదయ: జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం లో గ్రామ టీడీపీ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరావు ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న పలు సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవం నిర్వహించారు. జగ్గంపేట



శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మంజూరు చేసిన రెండు కోట్లు రూపాయలునిధులుతో జ్యోతుల నవీన్ కుమార్ గ్రామంలో సిసి రోడ్లుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా జగనన్న కోలని లో అమ్మవారి గుడికి 180000/- వ్యయశీతో స్టీల్ కటకటాలు ఏర్పాటు చేయడం జరిగింది. వెన్నలక్ష్మి కి మూత్రపిండాలు మార్పిడి చేయడం జరిగింది. ఆమెకు సుమారు నెలకి 30 వేల రూపాయలు మందులు అవసరం అవడంతో ఆ విషయాన్ని జ్యోతుల నవీన్ గ్రహించి ఒక రెండు నెలల సరిపడా మందులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జెనిటిక్ ప్రాబ్లం వల్ల కుండల వీరబాబు కుమార్తెకు రెండు సంవత్సరాలు పాపకు డైలీ 900 రూపాయలు టాబ్లెట్ వాడవలసి వస్తుంది. ఆ పాపకు కూడా ఒక 15 రోజులకు సరిపడా మందులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అక్కిరెడ్డి శివ తనయుడు వయసు 8 సంవత్సరాలు మూడో తరగతి చదువుతున్నాడు ఆ అబ్బాయికి రెండు చెవులు కూడా వినిపించవు సర్జరీ చేయడానికి వయస్సు సరిపోవని పరిస్థితి బాబు స్కూల్ కి వెళ్తున్నాడు కానీ అబ్బాయి కి వినపడని లోపం వల్ల ఆ అబ్బాయికి 60 వేల రూపాయలు పెట్టి ట్రస్ట్ ద్వారా వినికిడి యంత్రాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలోఏఎంసీ చైర్మన్ అడపా భరత్ కుమార్,ఎస్వీఎస్ అప్పలరాజు జీను మణి బాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, కోర్పు సాయి తేజ, బుర్రి సత్తిబాబు, దాసరి తమ్మన్న దొర, పాలూరి బోసు బాబు, అనుకూల శ్రీకాంత్, నీలం శ్రీను, చదరశీ చంటి బాబు, సుంకర సీతారామయ్య,కంటే రామారావు పోలినాటి ధర్మానంద కుమారి శాస్త్రి, రాయుడు శీను,రాయుడు శివ పప్పు గణేష్, ద మరుసింగ్ మధు, గుండుపల్లి సుజాత , సూరిమిల్లి సత్తిబాబు, కాకరపల్లి కామేశ్వరరావు, బిక్కిన బాబి, లంక సత్తి రాజు, మింగి చంద్ర రావు,చావ్వాకుల రాంబాబు, పోతుల త్రిమూర్తులు, పంపన లోవరాజు, మొగలవల్లి, రాయపాటి బాబురావు, కంటే వీర వెంకట రావు, గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జనసేన కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

# మంథనిలో శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు



మంథని, ఫిబ్రవరి-14 నేటి శుభోదయ: మంత్రపురిగా, వేద గడ్డగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలో ఎంతో విశిష్టత కలిగిన 5 శివాలయాలు ఉండడం విశేషం. గోదావరి నది తీరంలో గల శ్రీ గౌతమేశ్వరాలయం, తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ ఓంకారేశ్వర, శ్రీ బిక్షేశ్వర ఆలయాలు, రావుల చెరువు కట్ట వీధిలో గల శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర ఆలయాలు ఎంతో ప్రసిద్ధిగాంచాయి. ఈ ఆలయాల్లో ప్రతినిత్యం నిత్యాభిషేకాలు జరుగుతుంటాయి. ఆదివారం శివరాత్రి రోజున ఈ ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొని శివనామస్మరణతో శివరాత్రి రోజున తన్మయులవుతారు. అలాగే శ్రీ సురాబాండేశ్వరాలయం, శ్రీ రామలింగేశ్వర ఆలయం మంథనిలో ఎంతో ప్రాముఖ్యత సంచరించుకున్నాయి. అర్ధరాత్రి 12 గంటలకు ఈ ఆలయాల్లో శివలింగంపై "నిశీధళము" సమర్పించడానికి భక్తులు ఎంతో ఆరాటపడుతుంటారు. దక్షిణ భారతదేశంలో పశ్చిమ ముఖంగా స్వయంభుగా వెలసిన ఏకైక దేవాలయంగా శ్రీ బిక్షేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. బోడగుడిగా పిలవబడే ఈ యొక్క ఆలయం యొక్క శిఖరాన్ని కీర్తిశేషులు మహావాది విస్సన్న కట్టించారు. అలాగే శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర ఆలయాన్ని లోకే పెద్ద రామన్న మనుమలు లోకే మనోహర్, లోకే శరత్ వారి కుటుంబ సభ్యులు ఎంతో ముస్తాబు చేశారు.

### శివరాత్రి యొక్క విశిష్టత:

శివరాత్రి పర్వదినం భక్తులకు ఎంతో ప్రాముఖ్యమైనది. మానవులకే కాకుండా దేవతల కూడా ఎంతో ప్రీతిపాత్రమైన పండుగ శివరాత్రి. ఎందువల్లనంటే అమృతం కోసం దేవదానవులు క్షీరసాగర మథనం చేస్తున్న సమయంలో అమృతం కంటే ముందు హాలాహలం పుట్టింది. హాలాహలం ని అలాగే విడిచిపెడితే అది ముల్లోకాలను దహించి వేసే ప్రమాదం ఉండడంతో దేవదానవులందరూ భయాందోళనకు గురవుతారు. హాలాహలం నుండి లోకాలను రక్షించాలంటూ మహాదేవుడైన శంకరుడిని శరణు వేడుతారు. లోక కళ్యాణార్థం లోక రక్షణ కోసం ఆ గరళాన్ని శివుడు తానే మింగి గొంతులో బంధించి హాలాహలం నుండి ముల్లోకలను రక్షిస్తాడు. అందుకే ఆయన గరళ కంఠుడయ్యాడు. అలాగే హాలాహలం ప్రభావానికి శివుని కంఠం కమిలిపోయి నీలముగా మారడంతో నీలకంఠుడయ్యాడు. హాలాహలం ని గొంతులో బంధించడం మూలంగా శివునికి ఎంతో తాపం కలిగిస్తుంది. ఆ తాపాన్ని తగ్గించుకోవడం కోసం క్షీరసాగర మదనంలో పుట్టిన చంద్రుని తలపై ఉంచుకుంటాడు. అలాగే నిరంతరం తాపోపశమణం కోసం గంగను నెత్తిన పెట్టుకుంటాడు. అందుకొరకే శివునికి నిత్యాభిషేకం జరుగుతుంది. హాలాహలం మింగిన శివుడు మూర్ఛిల్లుతాడు. ఆందోళన చెందిన దేవతలు శివునికి మెలుకువ వచ్చేంతవరకు తెల్లవారుఝ్ఝు ఉపవాస దీక్ష చేపట్టి జాగరణం చేస్తారు. ఇదంతా కూడా బాగా బహుళ చతుర్వేసి నాడు అంటే శివరాత్రి రోజు జరిగినది. అందుకే భక్తులందరూ శివరాత్రి రోజున ఉపవాసంతో పాటు జాగరణ చేస్తే శివుని కృపకు పాత్రులు అవుతారు.

### శివాలయంలో పాటించవలసిన నియమం:

శివాలయములో ప్రవేశించిన తర్వాత నందికి ఏ ప్రక్కనుంచి లోపలకు వెళ్తారో ఆ ప్రక్కనుంచి మాత్రమే వెనక్కి రావాలి. శివలింగం, నందీశ్వరుల మధ్య నుంచి రాకూడదు. ఇలావచ్చినా పుణ్యం రాదు సరి కదా పూర్వ జన్మలోని పుణ్యం కూడా పోతుంది.

### బిల్వ దళం ప్రాముఖ్యత:

బిల్వం లేదా మారేడు దళం అంటే శివుడికి మహా ఇష్టం. బిల్వ దళం మూడు అకుల్ని కలిగి ఉంటుంది. ఇందులో కుడి ఎడమలు విష్ణు, బ్రహ్మలైతే మధ్యలో ఉండేది శివుడు. మారేడుకు "శివప్రియ" అని మరోపేరు ఉంది. బిల్వదళం పొరబాటున కాలికి తగిలితే ఆయుష్షు క్షీణిస్తుందంటారు. ఇది శివుడి అజ్ఞగా చెప్పబడింది. బిల్వం ఇంటి ఆవరణంలోని ఈశాన్యంలో ఉంటే ఐశ్వర్యం సిద్ధిస్తుంది . తూర్పున ఉంటే సౌఖ్యం కలుగుతుంది. పశ్చిమాన ఉంటే సంతానాభివృద్ధి. దక్షిణాన ఆపదల నివారణగా తెలుపబడింది . వసంతం, గ్రీష్మంలో బిల్వంతో శివున్ని పూజిస్తే అనంతకోటి గోదాన ఫలితం కలుగుతుంది.



## ముందస్తు క్యాంపుల తో రాజకీయం రసవత్తరం

### కాంగ్రెసు లో క్యాంప్ రాజకీయాలు

### వైరా మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళనే ?

ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా , వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 13 వార్డులను కైవసం చేసుకుంది. కాంగ్రెస్ వైరా మునిసిపాలిటీ గెలుచుకొంది. తన పార్టీల నుంచి గెలిచిన వారు చేయి జారకుండా కాంగ్రెస్ పార్టీ క్యాంపులకు తెరదీసింది. కౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థులను క్యాంపులకు తరలించింది. కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు గెలిచిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల విషయంలో ఉత్కంఠ ఉన్నందున కాంగ్రెస్ లో ఉన్న పోటీ రాజకీయం తమకు కలిసొస్తుంది అన్న ఆశలు బి ఆర్ఎస్ ఉంది. అలాగే బిఆర్ఎస్ నుంచి గెలిచిన అభ్యర్థులను గాలం వేసేందుకు ఒక వర్గం ప్రయత్నిస్తుందని తెలుస్తోంది. వైరా మున్సిపల్ ఎన్నికల్లో వెన్నుపోటు రాజకీయాలకు కొంతమంది బలి అయిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ క్యాంపుకు గెలిచిన తమ అభ్యర్థులను తరలించింది. ఇది ఇలా ఉండగా మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం ఎంతో ఆశపడ్డ 15 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రాంపుడి రాజ్యలక్ష్మిపై వెన్నుపోట్లు తో ఓడిపోయిందని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో మూడో వార్డు నుంచి గెలిచిన బొర్రా ఉమాదేవి, ఆరవ వార్డు నుండి గెలిచిన డాక్టర్ కాపా చంద్రకళ మధ్య పోటీ తీవ్రంగానే ఉంది. ఎన్నికల్లో పోటీ చేసే విషయంలోనే వెనక్కు తగ్గి పువ్వాళ దుర్గాప్రసాద్ సతీమణి నామినేషన్లను ఆమె ఉపసరించుకున్నారు. ఇక గెలిచిన ఈ ఇద్దరి మధ్య పోటీ తీవ్రంగానే ఉందని తెలుస్తోంది. అయితే గ్రూపు రాజకీయాల్లో భాగంగా అనుకున్న విధంగా ఆ గ్రూపుకు దక్కే అవకాశం లేదని తెలుస్తోంది. వారి ఆశల పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు విశ్వసినియ వర్గాల ద్వారా తెలుస్తుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆరో వార్డు కౌన్సిలర్ అయిన డాక్టర్ కాపా చంద్రకళకు ఈ పీఠం వరించనున్నదని కాంగ్రెస్ వర్గాలలో చర్చ నడుస్తోంది. ఇక ఏం జరుగుతుందో 16వ తారీకు వరకు వేచి చూడాల్సిందే మరి.

## ప్రతిభ చాటిన కవిత కుసుమాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఉపేంద్రయ్య నగర్, గట్టయ్య సెంటర్ లోని కవిత డిగ్రీ కాలేజి నుండి నేడు ప్రకటించిన కాకతీయ విశ్వవిద్యాలయ మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్ మరియు ఐదవ



సెమిస్టర్ ఫలితాలలో కవిత కాలేజి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మా విద్యార్థులు సాధించిన



ఫలితాలు బిఎస్సీ విభాగం నుండి వి దీక్షిత (ఎస్జిపిఎ 9.64), ఎ సాయి శ్రీ (9.64), ఎం అంకిత (9.48), వి అంజలి (9.44), కె నిహారిక (8.44), ఆర్ శైలజ (9.44), బి నందిని (9.44). బి.కాం విభాగం నుండి సిహెచ్ అస్మిత (9.24), జి ఇందు (9.04), పి కిరణ్మయి (9.04), బి భావన (8.88) మరియు బిఎ విభాగం నుండి జి మనీషా (8.80), ఎస్కె సమీరా (8.68), ఎ భావని (8.60), బి నవదీపిక (8.60), జి రమ్య (8.60), వి లక్ష్మిశ్రీజ (8.50). వీరితో పాటుగా సుమారు 800 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో ఓ గ్రేడ్ లు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కవిత డిగ్రీ కాలేజ్ కార్యదర్శి అండ్ కరస్పాండెంట్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రాధాకృష్ణమూర్తి, పి.జి కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రోజారాణి, అధ్యాపకులు అభినందించారు.

## జూలపల్లిలో వైభవంగా శివ స్వాముల జ్యోతి ఇరుముడి

### అన్నదానం నిర్వహించిన సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్







తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో శివ స్వాముల జ్యోతి ఇరుముడి మరియు మహా పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో,ఘనంగా నిర్వహించబడింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ మాల విరమణ: గత 41 రోజులుగా కఠిన దీక్షలో ఉన్న 14 మంది శివ స్వాములు తమ దీక్షను పూర్తి చేసుకుని, శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనం కోసం పవిత్రమైన 'జ్యోతి ఇరుముడి'ని కట్టుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు మరియు గ్రామ ప్రజలకు సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ -దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం (అన్నదానం) ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక వాతావరణం: హనుమాన్ దేవాలయంలో శివ నామ స్మరణతో మారుమోగింది. స్వాముల భజనలు, పడిపూజలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ..శివ స్వాములందరికీ ఆ భోళాశంకరుడి ఆశీస్సులు ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో గురుస్వాములు, గ్రామ పెద్దలు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ స్థాయి గణిత పోటీలకు శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థిని ఎంపిక



యాడికి ఫిబ్రవరి 14 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ శ్రీ వివేకానంద హై స్కూల్ కు చెందిన విద్యార్థిని షాహీన్ అరుదైన గౌరవం దక్కించుకున్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించనున్న వేదిక్ మ్యాథ్స్ కాంపిటీషన్స్‌కు షాహీన్ ఎంపికయింది. ఇటీవల జరిగిన ప్రాంతీయ మరియు రాష్ట్రస్థాయి పోటీలలో అత్యంత వేగంగా గణిత సమస్యలను సాధించి, తన మేధస్సును చాటుకున్న షాహీన్, ఇప్పుడు దేశవ్యాప్త పోటీల్లో పాల్గొనబోతున్నారు. ఈ ప్రతిష్టాత్మక పోటీలు వచ్చే మార్చి నెలలో జరగనున్నాయి. షాహీన్ సాధించిన ఈ విజయం పట్ల శ్రీ వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్, హెడ్ మిస్ట్రెస్ శైలజ, శిక్షకురాలు అపర్ణ మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. వేదిక్ మ్యాథ్స్ వంటి కఠినమైన సబ్జెక్టులో జాతీయ స్థాయికి ఎంపికవ్వడం పాఠశాలకే కాకుండా మన ప్రాంతానికే గర్వకారణమని వారు కొనియాడారు.

## ప్రపంచాన్ని కలిపే శక్తివంతమైన సాధనం ఇంగ్లీష్

### ' విజ్ఞాన్ 'లో ఘనంగా జాతీయ ఇంగ్లీష్ దినోత్సవం

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ఆధునిక సమాజంలో ఆంగ్లభాష ప్రపంచాన్ని కలిపే శక్తివంతమైన సాధనంగా మారిందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందులోని 13 వ నెంబర్ బస్తీ లో గల ' విజ్ఞాన్ ' విద్యాసంస్థలో శుక్రవారం ఆంగ్లభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13 న 'జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం' జరుపుకుంటారని అన్నారు. ఆధునిక సమాజంలో ఆంగ్లభాష ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని, ప్రపంచంతో పోటీ పడటానికి ఇంగ్లీష్ ఎంతో అవసరమని అన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా పత్రాలు, వివిధ కోర్సులు, అత్యాధునిక సమాచారం ఆంగ్లంలోనే ఉన్నాయని, ఏ రంగంలో రాణించాలన్నా ఆంగ్లంలో 'కమ్యూనికేషన్ స్కిల్స్' ఉండటం అనివార్యమని స్పష్టంచేసారు. ఎంతో విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలంటే ఇంగ్లీష్ లో ప్రావీణ్యత అవసరమని అన్నారు. ఆంగ్లభాష మన ఆలోచన దృక్పథాన్ని ప్రపంచ స్థాయికి తీసుకుపోతుందని వివరించారు. ఇంగ్లీషు అంతర్జాతీయ భాష అని ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఈ భాష ఉపయోగపడుతుందని అన్నారు. మాతృభాష మన అస్తిత్వం అయితే ఆంగ్ల భాష మన అవసరమని స్పష్టం చేశారు. వివిధ దేశాల ప్రజలు పరస్పరం మాట్లాడుకోటానికి ఇంగ్లీష్ 'కామన్ లాంగ్వేజ్ 'గా ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సమావేశాన్ని ఉద్దేశించి విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వివిధ శాస్త్రాలను, పరిశోధన అంశాలను, అత్యుత్తమ పుస్తక సంపదను అర్థం చేసుకోవడానికి ఇంగ్లీష్ భాష ఒక సాధనంగా ఉపయోగపడుతుందని పేర్కొంటూ ఆ అవసరాన్ని గుర్తించిన ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఒకటవ తరగతి నుండి ఆంగ్లాన్ని బోధన మాధ్యమంగా అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నాటక రచయిత విలియం షేక్స్పియర్ ఆంగ్ల భాషలో రచించడం వలనే ఆయన రచనలు ప్రపంచ ప్రజలు వాటిని చదివే అవకాశం ఏర్పడిందని అన్నారు. ' విజ్ఞాన్ ' కరెస్పాండెంట్ జి వి. నర్సయ్య మాట్లాడుతూ కెరీర్ లో ఉత్తమశిఖరాలు అధిరోహించుటకు, అత్యాధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు, ఇంటర్నెట్ పారిభాషిక వ్యవహారాలకు, అత్యుత్తమ విద్యనభ్యసించుటకు, విదేశీ వ్యవహారాలు మరియు రాయబార కార్యకలాపాలకు ఆంగ్ల భాష తోడ్పడుతుందని తెలియజేస్తూ విద్యార్థులు ఇంగ్లీష్ భాషను ప్రాథమికస్థాయి నుండే అంకితభావంతో అభ్యసించాలని అభిలషిస్తూ రవీంద్రనాథ్ టాగోర్ కవితా సంపుటి " గీతాంజలి " ఆంగ్లం లో అనువదించబడిన తరువాతే సాహిత్య రంగం లో ప్రపంచ ప్రసిద్ధ " నోబుల్ " బహుమతి అందుకున్న సందర్భాన్ని గుర్తుచేశారు.

## అభివృద్ధి, సంక్షేమాల మేళవింపుగా బడ్జెట్ : ఎంపీ పుట్టా మహేష్ కుమార్

### బడ్జెట్లో అన్ని రంగాలకు, అన్ని వర్గాలకు ప్రాధాన్యం

### బీసీ సంక్షేమానికి కేటాయింపులు భారీగా పెంచినందుకు ధన్యవాదాలు

### పోలవరంతో పాటు నీటిపారుదల ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే విధంగా నిధులు

### ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చే సంకల్పంతో "నేతన్నకు ఉచిత విద్యుత్" పథకం

### వైసీపీ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, నీటిపారుదల ప్రాజెక్టులపై శ్రద్ధ



ఏలూరు, ఢిల్లీ, నేటి శుభోదయ ::: ఏపీ బడ్జెట్ లో విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించటం అభినందనీయం అన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. శనివారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లో 3,32,205 కోట్లతో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2026-27 బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పందించారు. వైసిపి ప్రభుత్వం లో నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అని మాయ కబుర్లు చెబుతూ వారి సంక్షేమ పథకాలన్నీ ఎత్తివేయగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెనుకబడిన వర్గాల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించడం ఆ వర్గాల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోందన్నారు. ముఖ్యంగా బీసీ కాంపోనెంట్ కోసం రికార్డు స్థాయిలో ఏకంగా 51,021 కోట్లు కేటాయించడం అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల సంక్షేమ కేటాయింపులు పెంచటం అన్ని వర్గాల ప్రజలకూ సంతోషకరమైన విషయం అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చుతూ నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం ప్రకటించడం ముఖ్యమంత్రి చంద్రబాబు ధృఢ సంకల్పానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ సొంత ఇంటి కల నిజం చేసే లక్ష్యంతో గృహ నిర్మాణ శాఖకు 6,350 కోట్లు కేటాయించారని, అదే విధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డ రోడ్లు, పోర్టులు, ఎయిర్పోర్టులకు 13,546 కోట్లు కేటాయించడం ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు కల్పనకి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న సంగతి అర్థమవుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమాల మేళవింపుగా బడ్జెట్ కనిపిస్తోందన్నారు. రాజధాని అమరావతికి 6,000 కోట్లు కేటాయించడం ద్వారా పనులు వేగంగా పూర్తి చేయడానికి వీలవుతుందన్నారు. గత ప్రభుత్వ హయంలో పడకేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులకు 18,224 కోట్లు కేటాయించడం, ప్రత్యేకంగా పోలవరానికి 6,105 కోట్లు కేటాయించడంతో అనుకున్న సమయానికి పనులు పూర్తవుతాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విశ్వాసం వెలిబుచ్చారు. విద్యా, వైద్య రంగాలకు సముచిత కేటాయింపులు చేశారని, వ్యవసాయరంగానికి కేటాయింపులు పెంచడంతోపాటు రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు 30 వేల కోట్ల భారీ నిధులు కేటాయించటం వ్యవసాయ రంగానికి, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. రెవిన్యూ లోటు తగ్గటం, విశాఖ ప్రాంతీయ ఆర్థిక జోన్ కి 28,000 కోట్లు కేటాయించడం, "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" కి అనుగుణంగా పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉండే విధంగా బడ్జెట్ లో చర్యలు చేపట్టడం రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## 'జిల్లాలో పదవ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు..'

### పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై దృష్టి..

### కలెక్టర్ కీర్తి చేకూరి





రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని విధాలుగా సమగ్ర ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో -- ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు, పాజిటివ్ పబ్లిక్



పర్సెప్షన్, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్, టీఆర్ ఒ బీ, కోర్టు భవనాల స్థలాల సమస్యలు మరియు నూతన జిల్లాల్లో ఏర్పడిన సైట్ సమస్యలపై సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఇంచార్జి డి.ఆర్.ఓ కె. భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం మొత్తం 18 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 4,834 మంది విద్యార్థులు హాజరు కానుండగా, అందులో బాలురు 2,759 మంది, బాలికలు 2,075 మంది ఉన్నారని తెలిపారు. ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సర పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. అలాగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను మార్చి 16 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 138 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 400 పాఠశాలలకు చెందిన మొత్తం 24,080 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, అందులో బాలురు 12,288 మంది, బాలికలు 11,792 మంది ఉన్నారని వివరించారు. పరీక్షా కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, శుచిత, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్, విద్యాశాఖ, రెవెన్యూ శాఖలతో సమన్వయం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ ఓపెన్ స్కూల్ పరీక్షలకు సంబంధించి 2,587 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు, అందులో 1,471 మంది బాలురు ఉన్నారని తెలిపారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ నేపథ్యంలో ఉపాధ్యాయుల హాజరు, బోధన విధానం, బోధన పద్ధతులు, విద్యార్థుల సంతృప్తి స్థాయి, పాఠశాల భవనాల పరిస్థితి వంటి అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీక్షించినట్లు తెలిపారు. విద్యార్థులలో విశ్వాసం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు.

## విద్యారంగాన్ని విస్మరించిన కూటమి బడ్జెట్ : చంద్రశేఖర్ యాదవ్

### ప్రభుత్వ విద్యారంగంపై కూటమి కన్నెర్ర

### విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తమ శాఖకి బడ్జెట్ సాధించడంలో విఫలం

### విద్యారంగాని నిర్వీర్యం చేసే బడ్జెట్

### ఫీజుల పథకంలో కోత బకాయిల ఎగవేత

### సంక్షోభ కేంద్రాలుగా మారుతున్న సంక్షేమ హాస్టళ్ళు

### అటకెక్కిన నాడు నేడు

### తల్లికి వందనం ఎగనామం లబ్దిదారుల కుదింపు

### దిగజారిన యూనివర్సిటీల ప్రమాణాలు



యాడికి ఫిబ్రవరి 14 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: కూటమి ప్రభుత్వం శాసనసభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించిందని విద్యపై చేసిన కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని విద్యారంగానికి కేవలం 9.5 శాతం మాత్రమే బడ్జెట్లో నిధుల కేటాయింపులు చేసి చేతులు దులుపుకున్నది, ముఖ్యంగా ఫీజుల పథకంలో చేసిన కేటాయింపులు విద్యార్థులకి తీవ్ర అన్యాయం చేసిందని వైస్సార్సీపీ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ కూటమి ప్రభుత్వ తీరుపై పత్రిక ప్రకటనలో మండిపడ్డారు అయన మాట్లాడుతూ గత బకాయిల గురించి ఎలాంటి స్పష్టత ఈ కూటమి ప్రభుత్వం ఇవ్వలేదని గత బకాయిలని ఈ విద్యా సంవత్సరంతో కలుపుకుంటే 8 వేల 900 కోట్ల రూపాయలు ఉన్నాయని కానీ బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం కేవలం 3 వేల 836 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసిందని మూడు రోజుల క్రితం బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ ద్వారా 1200 కోట్లు విడుదల చేస్తున్నట్లు లోకేష్ చేసిన ట్వీట్ కేవలం ఒక ప్రకటనగా మాత్రమే మిగిలిందని, బకాయిలు ఇవ్వకుండా పూర్తి నిధుల కేటాయింపులు విద్యపై చేయకుండా విద్యార్థుల్ని కూటమి సర్కారు తీవ్రంగా వంచించిందని ఉన్నత విద్యపై చేసిన కేటాయింపులు కేవలం రెండువేల 566 కోట్ల రూపాయలు మాత్రమేనని విశ్వ విద్యాలయాలు, డిగ్రీ కళాశాలల అభివృద్ధికి ఇవి ఏమాత్రం సరిపోవని తెలియజేసారు, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక విశ్వ విద్యాలయాల పాలక మండళ్ళ సమావేశాలు ఒక్కసారి కూడా జరుపకుండా యూనివర్సిటీలని నీరుగార్చే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహారిస్తుందని అందులో బడ్జెట్ కేటాయింపుల్లోనూ అన్యాయం చేసిందని. తల్లికి వందనం గత సంవత్సరం ఇవ్వాల్సినవి పూర్తి స్థాయిలో లబ్ది దారులకి ఇంకా నేటికీ అందివ్వలేదని 80 లక్షల మందికి ఇవ్వాల్సి ఉండగా ఇప్పుడు బడ్జెట్ లో కూడా 67 లక్షల మందికే ఇస్తున్నట్లు అవాస్తవ గణాంకాలని కూటమి ప్రభుత్వం పేర్కొన్నదని అందుకు బడ్జెట్ లో కేవలం 9 వేల 668 కోట్ల రూపాయలు కేటాయించి లబ్ది దారుల్ని కుదించివేసిందని సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాలకు చేసిన మూడు వందల కోట్ల రూపాయల కేటాయింపులు విద్యార్థుల సంక్షేమానికి ఏమాత్రం సరిపోవని హాస్టళ్లలో విద్యార్థులు పౌష్టికాహారం అందక భోజనం చేయలేక పోతున్నారంటు తెలియజేసారు, వైద్య సదుపాయాలు, కనీసం వసతులు లేని కారణంగా కలుషితమైన వాతావరణం వల్ల అనారోగ్యానికి గురై ఆసుపతుల పాలవుతున్నా కూడా ప్రభుత్వం స్పందించడం లేకపోగా చేసిన కేటాయింపులు విద్యార్థుల సంక్షేమానికి సరిపోవని సాధారణ విద్యకి చేసిన 34 వేల 825 కోట్ల రూపాయలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దోహదపడవని గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో నాడు, నేడుతో 32 వేల పాఠశాలల అభివృద్ధికి విశేషమైన కృషి జరిగిందని కూటమి సర్కారు బడ్జెట్ దీన్ని పక్కన పెట్టి ఆంగ్ల మాధ్యమం అటకెక్కించ్చి,బాత్ రూమ్, మరుగుదొడ్ల నిర్వహణ, బైజుస్ కంటెంట్ పాఠాలని గాలికొదిలేసిందని అన్నారు...

## ఈనెల 16న ప్రజావాణి రద్దు - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి, ఫిబ్రవరి 14 నేటి శుభోదయ ప్రతినిధి : మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున, ఈ నెల 16వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ఐటీ కారిడార్లో రోడ్ల విస్తరణకు కసరత్తు

### - అధికారుల సంయుక్త పరిశీలన

**ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించి,వాహనాలరాకపోకలను క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు విస్తరణ పనులపై దృష్టి సారించారు.**



శేరిలింగంపల్లి ఫిబ్రవరి 14 నేటి శుభోదయ ప్రతినిధి : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీలక మార్గాల్లో నెలకొన్న బాటిల్‌నెక్‌లను తొలగించి, రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు ఈరోజు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఐఏఎస్., జలమండలి అధికారి అశోక్ రెడ్డి ఐఏఎస్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఐఏఎస్, ట్రాఫిక్-1 డీసీపీ జె. రంజన్ రతన్ కుమార్‌తో పాటు టీజీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం. కవిత వివిధ శాఖల ఉన్నతాధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా మాదాపూర్ లెమన్ ట్రీ హోటల్ నుంచి సైబర్ టవర్స్ వరకు, అక్కడి నుంచి మెడికోవర్ ఆస్పత్రి వరకు ఉన్న రహదారులను అధికారులు పరిశీలించారు. మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువు, నెక్టర్ గార్డెన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సాఫీగా సాగకుండా అడ్డుపడుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రహదారి వెడల్పునకు ఆటంకంగా ఉన్న ఆక్రమణలు, విద్యుత్ స్తంభాలు, నీటి పైప్‌లైన్ల వంటి యుటిలిటీల మార్పుపై ఆయా శాఖల మధ్య సమన్వయం ఉండాలని అధికారులు ఆదేశించారు. పనులు జరిగే సమయంలో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విస్తరణ పనుల ద్వారా ఐటీ కారిడార్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, ప్రయాణికుల భద్రత కూడా పెరుగుతుందని అధికారులు వెల్లడించారు.

## పుల్వామా అమరవీరులకు నివాళి







ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల ప్రముఖ విద్యా సంస్థ త్రివేణి స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, యాజమాన్యం శనివారం పుల్వామా అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.2019 ఫిబ్రవరి 14 జమ్ము కాశ్మీర్లో సైనిక బలగాన్ని తీసుకు వెళు తున్న వాహనాల కాన్వాయ్ పై ఉగ్రవాదులకి సంబంధించిన కారుతో ఆత్మాహుతి దాడి జరిపి 40 మంది అమరవీరుల మృతికి కారణమైన ఈ రోజున భారతదేశంలో బ్లాక్ డే గా పిలుచుకుంటారు. ఈ సందర్భంగా త్రివేణి డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సైనికుల యొక్క గొప్పదనాన్ని వివరించారు, అలాగే వారి మృతికి సంతాప సూచికంగా 2 నిమిషాలు మౌనం పాటించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మన దేశ రక్షణకోసం గడ్డకట్టే చలిలో సైతం, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా,వారి కుటుంబాలను సైతం ఇక్కడే విడిచి పోరాడుతున్న మన సైనికులు నిజమైన హీరోలని, వారి పట్ల మనం ఎప్పుడు గౌరవభావం కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,వైస్ ప్రిన్సిపాల్ స్వప్న , ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## యువత క్రీడాస్ఫూర్తితో ఎదగాలి

### డాక్టర్ దశరథ్‌నాయక్.



ఏన్కూర్, (నేటి శుభోదయ):: గ్రామీణస్థాయి నుంచి యువత క్రీడా స్ఫూర్తితో ఎదగాలని కోదాడ ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ దశరథ్‌నాయక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఏన్కూరు మండల పూర్వ క్రీడాకారుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నాలుగు మండలాల స్తాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. విజేతలకు బహుతులు అందించి, పూర్వ క్రీడాకారులను శాలువాలతో సత్కరించారు. గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించే విధంగా పూర్వ క్రీడాకారులు పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆటలతోనే స్నేహభావం పెరుగుతుందని, శారీరక దారుడ్యం, సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని తెలిపారు. నాలుగేళ్లుగా ట్రోఫీలు అందజేస్తున్న దాత చావా మోహన్‌రావును అభినందించారు. క్రికెట్ పోటీల్లో తల్లాడ ప్రథమ, ఏన్కూరు ద్వితియ స్థానంలో గెలుచుకున్నాయి. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన డాక్టర్ దశరథ్ దంపతులను క్రీడాకారులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గుగులోతు లచ్చిరాంనాయక్, కాంగ్రెస్ నాయకులు చందూలాల్, హరిలాల్‌నాయక్, ఉపాధ్యాయులు నునావత్ శ్రీనివాసరావు, పూర్వ క్రీడాకారులు ఏర్పుల సుధాకర్, రాంబాబు, నాని పాల్గొన్నారు.

# తీర్థాల జాతరకు రూట్ మ్యాప్ సిద్ధం



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: మహా శివరాత్రి సందర్భంగా తీర్థాల జాతర (శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం) కు విచ్చేసే భక్తులు ట్రాఫిక్ , పార్కింగ్ ఏర్పాట్లను తప్పనిసరిగా పాటించగలరని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ విజ్ఞప్తి చేసింది. ఇందుకు సంబంధించిన రూట్ మ్యాప్, పార్కింగ్ ఏరియాల వివరాలను ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ ముష్కరాజ్ శనివారం విడుదల చేశారు. ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ ముష్కరాజ్ శనివారం విడుదల చేశారు. ఖమ్మం పట్టణం వైపు నుండి వచ్చే వాహనాలు దానవాయిగూడెం -- రామన్నపేట -- కామంచికల్ మీదుగా వచ్చి కామంచికల్ మున్నేరు వాగు బ్రిడ్జి సమీపంలో రోడ్డు ఇరువైపుల ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు పార్కింగ్ చేసుకోవాలి. ట్రాక్టర్లు, లారీలు కామంచికల్ -- పాటివారి గూడెం -- జాన్బాద్ తండా మార్గం ద్వారా వెళ్లి కామంచికల్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో పార్కింగ్ చేయాలి. ఖమ్మం నుండి వచ్చే వాహనాలు కామంచికల్ గ్రామ ప్రవేశం వద్ద స్కూల్ దారి నుండి వెంచర్ ప్రక్క మార్గం ద్వారా తీర్థాలకు వెళ్లాలి. .డోర్నకల్, పాపటిపల్లి వైపు నుండి వచ్చే వాహనాలు కామంచికల్ గ్రామానికి ముందు చెరువు వద్ద కుడి వైపు ఉన్న జామాయిల్ తోట దారి ద్వారా కామంచికల్ వైపు వచ్చి నది ఎడమ వైపు ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు నిలపాలి. మద్దివారిగూడెం, మంగళగూడెం వైపు నుండి వచ్చే వాహనాలు తీర్థాల గ్రామ ప్రవేశం వద్ద ఇరువైపుల ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు నిలపాలి. కురవి, ములకలపల్లి వైపు నుండి వచ్చే ఆటోలు, ట్రాక్టర్లు యం.వి.పాలెం -- గుండాల తండా మార్గం ద్వారా వచ్చి తీర్థాల గ్రామ ప్రవేశం వద్ద కుడి వైపు ఉన్న క్వారీ దారి ద్వారా గుడి ఎదురుగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలకు చేరుకోవాలి. ఖమ్మం రూరల్ వైపు నుండి వచ్చే ద్విచక్ర వాహనాలు మరియు కార్లు పల్లెగూడెం -- గోళ్ళపాడు మార్గం ద్వారా వచ్చి మామిడి తోటకు ముందు ఎడమ వైపు తిరిగి ఆకేరు బ్రిడ్జి దాటి గుడి ఎదురుగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు నిలపాలి. ములకలపల్లి క్రాస్ రోడ్ నుండి వచ్చే ట్రాక్టర్లు, ఆటోలు, ట్రాలీలు, లారీలు, డీసీఎంలు పల్లెగూడెం వై జంక్షన్ నుండి ఎ.వి.పాలెం వై జంక్షన్ వరకు గూడూరుపాడు గ్రామం మీదుగా వెళ్లి వారికి కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కింగ్ చేయాలి. ములకలపల్లి జంక్షన్ (మహబూబాబాద్ క్రాస్ రోడ్) నుండి పల్లెగూడెం వై జంక్షన్ -- పోలపల్లి -- గొల్లపాడు మార్గం ద్వారా కేవలం కార్లు మరియు ద్విచక్ర వాహనాలు మాత్రమే అనుమతించబడతాయి. ఈ వాహనాలు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలోనే పార్కింగ్ చేయాలి. భక్తులు పై సూచనలను పాటించి పోలీస్ శాఖకు సహకరించి జాతరను సజావుగా నిర్వహించేందుకు సహకరించగలరని సీఐ పేర్కొన్నారు.

# శంభో శివ శంభో

## శివరాత్రికి ముస్తాబైన స్నానాల లక్ష్మీపురం

### 15న మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయాల్లో ఏర్పాట్లు

### స్వామి కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాటు

వైరా నేటి శుభోదయ: మహాశివరాత్రి పండుగ సందర్భంగా వైరా మండలం స్నానాలక్షీపురం మహాశివరాత్రి జాతరకు ముస్తాబయింది





డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని పురాతనమైన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద 15వ తేదీ నుంచి ఐదు రోజులు పాటు జరగనున్న మహాశివరాత్రి జాతరకు ఏర్పాటు చేశారు ఈ గ్రామంలో అనాదిగా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు భట్టి విక్రమార్క నందిని దంపతులు రామలింగేశ్వర స్వామి భక్తులుగా ఉన్నారు తాను ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ ఆలయ అభివృద్ధికి కోట్ల రూపాయలు కేటాయించి ఇక్కడ జరిగే పనులను తరచూ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు వైరా నది ఒడ్డున ఉన్న ఈ దేవాలయానికి ప్రహరీ భక్తులకు విశ్రాంతి గదులు స్నాన ఘట్టాలు బాత్రూములు కళ్యాణమండపం వంటి తదితర నిర్మాణాలు చేస్తున్నారు ఈ జాతర విశిష్టతను మరింతగా పెంచేందుకు ఈ ఏడాది నూతనంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారు ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ ఉషారాణి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . శివరాత్రి పురస్కరించుకొని నిర్వహించే శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి దంపతులతోపాటు స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ దంపతులు పాల్గొన్నట్లు సర్పంచ్ నూతి వెంకటేశ్వర్లు తెలిపారు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనా లని తెలిపారు ఈ మహాశివరాత్రి సందర్భంగా వైరా పరిసరాల్లోని దాదాపు ఆరేడు మండలాల నుంచి 50 వేల నుంచి లక్ష మంది భక్తులు స్నానాల లక్ష్మీపురానికి తరలి వస్తారని కారులు భావిస్తున్నారు. భక్తులు వేకువజాము నుంచే ఆలయానికి తరలిరానున్నారు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా కార్యనిర్వహక అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. గత ఏడాది కాలంలో అసువులు బాసిన కుటుంబ సభ్యులు బంధుమిత్రులకు పెండ ప్రధాన అంటూ తీర్చుకుని ఆ తర్వాత శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకోనున్నారు రాత్రి నిర్వహించే శివపార్వతుల కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయశీలో చలువ పందిళ్లు క్యూ లైన్ ఏర్పాటు చేసి దర్శనానికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. శనివారం తెల్లవారుజామున ఒంటిగంట నుంచి శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించనున్నారు రాత్రి 12 గంటలకు శివపార్వతుల కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు భక్తులు జాగారంతో స్వామి కళ్యాణంలో పాల్గొంటారు కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ అందించనున్నారు ఆలయం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు వైద్య సేవలు అందుబాటులో ఉంచుతున్నారు

### జాతర జోరు

స్నానాలక్షీపురంలో ఈ ఏడాది భక్తులకు పూజా కార్యక్రమాలతో పాటు వినోదం కోసం నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు ముఖ్యంగా చిన్నారుల కోసం ఆకాశంలో వివరిస్తున్న ప్రత్యేక రైడ్ల ప్రధానాకర్షణంగా నిలవనున్నాయి వీటితో పాటు రాత్రి వేళలో భక్తులను అలరించేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు

### శివయ్య సన్నిధికి మార్గం సుగమం


స్నానాల లక్ష్మీపురం లో ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భక్తులకు భారీగా తరలివచ్చే జాతరలో ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు యంత్రాంగం చర్యలు చేపట్టింది భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వైరా తల్లాడ ప్రధాన రహదారి నుంచి ఆలయానికి అనుసంధానంగా ఉన్న బివి మల్లు నూతన రహదారిని అందుబాటులోకి తెచ్చారు తాటిపూడి నుండి వచ్చేవారు ముసలమడుగు లేదా గండగల పాడు మీదగా రావాలని ఎస్సై రామారావు సూచించారు

### శివరాత్రికి ప్రత్యేక బస్సులు

శివరాత్రి సందర్భంగా వైరా బస్టాండ్ నుండి స్నానాలక్షిపురం జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఆర్ రామయ్య తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 15వ తేదీ ఆదివారం తెల్లవారుజామున ఉదయం 3 గంటల నుండి వైరా బస్టాండ్ నందు ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని అదేవిధంగా ఆరోజు స్వామి వారి కల్యాణం అయిపోయేంత వరకు కూడా స్థానాలక్షిపురం నుంచి వైరాకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని మేనేజర్ తెలిపారు ఈ స దవకాశాన్ని వైరా మరియు పరిసర ప్రాంతాల భక్తులు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు భక్తులకు అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు

## మంథని నియోజకవర్గంలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ బీఆరెస్ కైవసం

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని, ఫిబ్రవరి-14 నేటి శుభోదయ: మంథని నియోజకవర్గం పరిధిలో ఉన్న ఒకేఒక ఏకైక మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ ను బీఆరెస్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ గెలుపుకు కారణమైన బుర్ర ముత్యాలు గౌడ్ ను శనివారం రాజాగృహలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సత్కరించారు. మంథనిలో ఉన్న ఏకైక కార్పొరేటర్ స్థానాన్ని గెలిపించి పార్టీ పటిష్టతకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు, 15వ డివిజన్ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వేంకట్రావుపల్లి గతంలో రామగిరి మండలంలో గ్రామపంచాయతీగా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ వెంకట్రావుపల్లిని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేశారు. కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో మొట్టమొదటిసారి ఓటేసిన వెంకట్రావుపల్లి ప్రజలు బీఆరెస్ కు పట్టం కట్టి బుర్ర శశికళ ముత్యాలుగౌడ్ నాయకత్వాన్ని బలపర్చడంతో పాటు కార్పొరేషన్ లో విలీనం చేసిన దుద్దిల్ల శ్రీధర్ పై సైతం తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మంథని 3వ వార్డు కౌన్సిలర్ మాచీడి రాజుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, నాయకులు కాపురవేన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యుల గూడు కోసం రూ.10 లక్షల విరాళం

### నాదర్ గుల్ గ్రామంలో సమస్యలపై పర్యటన



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 14:): అభాగ్యుల గూడు కోసం పేదల పెన్నిధి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మానవత్వం చాటుకున్నారు. జిహెచ్ఎంసి పరిధి నాదర్ గుల్ డివిజన్ పరిధిలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. నాదర్ గుల్ లోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమాన్ని ఈ సందర్భంగా సందర్శించారు. మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న వారిని, అభాగ్యులను చేరదీస్తున్న ఆశ్రమ నిర్వాహకులు గట్టు గిరిని అభినందించారు. నూతన భవన నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. కె ఎల్ ఆర్ ట్రస్ట్ నుంచి రూ. 10లక్షల భవన నిర్మాణానికి మెటీరియల్ ఇస్తామని ఛైర్మన్ లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు చెప్పటంతో నాదర్ గుల్ కాంగ్రెస్ నేతలు, అనాధాశ్రమ నిర్వాహకులు, స్థానిక ప్రజలు హర్షద్వానాలు వ్యక్తం చేశారు. పేదలకు పండ్లు పంపిణీ చేసిన కేఎల్ఆర్ తన జీవితాంతం బడుగు, బలహీన వర్గాలు, పేదలు, అభాగ్యులకు సేవ చేసేందుకే కేఎల్ఆర్ ట్రస్ట్ స్థాపించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదర్ గుల్ డివిజన్ నాయకులు, ఆశ్రమ నిర్వాహకులు, అభాగ్యులు, స్థానికులు పాల్గొని లక్ష్మారెడ్డికి ఘన స్వాగతం పలికారు.



# ముందస్తు క్యాంపుల తో రాజకీయం రసవత్తం

## కాంగ్రెసు లో క్యాంప్ రాజకీయాలు.

## వైరా మున్సిపల్ చైర్మన్ కాప చంద్రకళనే ?

వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 13 మునిసిపాలిటీ గెలుచుకొంది. తన పార్టీల నుంచి గెలిచిన వారు చేయి జారకుండా కాంగ్రెస్ పార్టీ క్యాంపులకు తెరదీసింది కౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థులను క్యాంపు తరలించింది కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు గెలిచిన చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల విషయంలో ఉత్కంఠ ఉన్నందున కాంగ్రెస్ లో ఉన్న పోటీ రాజకీయం తమకు కలిసొస్తుంది అన్న ఆశలు బి ఆర్ఎస్ ఉంది అలాగే బిఆర్ఎస్ నుంచి గెలిచిన అభ్యర్థులను గాలం వేసేందుకు ఒక వర్గం ప్రయత్నిస్తుందని తెలుస్తోంది. వైరా మున్సిపల్ ఎన్నికల్లో వెన్నుపోటు రాజకీయాలకు కొంతమంది బలి అయిన విషయం తెలిసిందే.కాంగ్రెస్ పార్టీ క్యాంపుకు గెలిచిన తమ అభ్యర్థులను తరలించింది ఇది ఇలా ఉండగా మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం ఎంతో ఆశపడ్డ 15 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రాంపుడి రాజ్యలక్ష్మిపై వెన్నుపోట్లు తో ఓడిపోయిందని ప్రచారం జరుగుతోంది ఈ క్రమంలో మూడో వార్డు నుంచి గెలిచిన బొర్రా ఉమాదేవి ఆరవ వార్డు నుండి గెలిచిన డాక్టర్ కాపా చంద్రకళ మధ్య పోటీ తీవ్రంగానే ఉంది. ఎన్నికల్లో పోటీ చేసే విషయంలోనే వెనక్కు తగ్గి పువ్వాళ దుర్గాప్రసాద్ సతీమణి నామినేషన్ను ఆమె ఉపసరించుకున్నారు. ఇక గెలిచిన ఈ ఇద్దరి మధ్య పోటీ తీవ్రంగానే ఉందని తెలుస్తోంది అయితే గ్రూపు రాజకీయాల్లో భాగంగా అనుకున్న విధంగా ఆ గ్రూపుకు దక్కే అవకాశం లేదని తెలుస్తోంది. వారి ఆశల పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు విశ్వసినియ వర్గాల ద్వారా తెలుస్తుంది దీంతో కాంగ్రెస్ పార్టీ ఆరో వార్డు కౌన్సిలర్ అయిన డాక్టర్ కాపా చంద్రకళకు ఈ పీఠం వరించనున్నదని కాంగ్రెస్ వర్గాలలో చర్చ నడుస్తోంది. ఇక ఏం జరుగుతుందో 16వ తారీకు వరకు వేచి చూడాల్సిందే

# వైరా మున్సిపాలిటీలు విజేతలు




వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీలో విజేతలు 1 వార్డు మోర్ శ్రీకాంత్ 2 వార్డ్ తిరుపతి శివకుమారి 3 వార్డు బొర్ర ఉమాదేవి 4 వార్డ్ వేముల శ్రావణి 5 వార్డు కట్టా స్వరూప రాణి 6 వార్డు కాపా చంద్రకళ 7 వార్డు పణి తి సైదులు 8 వార్డు చిలక చిన్న కోటయ్య 9 వార్డు కట్ల సంతోష్ 10 వార్డు కిన్నెర కృష్ణ 11వ వార్డు దొంతుబొ యిన వెంకటేశ్వర్లు 12 వ వార్డు మాదినేని సునీత 13వ వార్డు ముళ్ళపాటి విజయలక్ష్మి 14 వార్డు ధీరావత్ వెంకటేశ్వర్లు 15 వార్డు నల్లమోతు శైలజ 16వ వార్డు రాచబండి బలరామయ్య 17వ వార్డు బత్తుల సుమతి 18 వ వార్డు గోరంట్ల శ్రీదేవి 19 వ వార్డు చింత నిప్పు సులోచన 20వ వార్డు ఉండు వరలక్ష్మి

# వైరా ఇందిరమ్మ కాలనీ వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయండి

## - ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ 9వ వార్డు వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ కట్ల సంతోష్ విజ్ఞప్తి మేరకు స్పందించిన రాందాస్ నాయక్ అధికారులను ఆదేశించారు, కట్ల సంతోష్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఇందిరమ్మ కాలనీ ప్రజలు వైరా మధిర రోడ్ లోని మార్కెట్ యార్డ్ సమీపంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద ఆర్టీసీ బస్టాప్ లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే అధికారులు ఆదేశించారు

# మండలంలో బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

## మహాశివరాత్రి వేళ యాడికి సిఐ ఆర్ శ్రీనివాసులు హెచ్చరిక



యాడికి ఫిబ్రవరి 14 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : శివరాత్రి పండుగ సందర్భంగా బాల్య వివాహాలపై యాడికి సిఐ ఆర్ శ్రీనివాసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అటువంటి ఘటనలు జరిగితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాలు బాధ్యతగా వ్యవహరించి బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాల్య వివాహాలు పిల్లల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని, సమాజం మొత్తం కలిసి ఈ సామాజిక సమస్యను నివారించాల్సిన అవసరం ఉందని సిఐ ఆర్ శ్రీనివాసులు తెలిపారు.

# చిన్న అనంతగిరి శివాలయంలో మహాశివరాత్రి మహోత్సవలు..



రాజేంద్రనగర్,ఫిబ్రవరి14(నేటి శుభోదయ):చిన్న అనంతగిరి శివాలయంలో శ్రీ ప్రణవ భక్త సమాజము ఆధ్వర్యంలో 14-02-2026 నుండి 16-02-2026 వరకు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగబోయే మహాశివరాత్రి మహోత్సవలో ఉదయం 4:00 గంటలకు సుప్రభాత సేవ,గణపతి, ఆంజనేయస్వామి,పరమ శివునికి అభిషేకము,ఉమామహేశ్వరి అమ్మ వారికి అభిషేకము, కుంకుమార్చన, గణపతి హోమము,నవగ్రహ విశేష పూజలు శ్రీప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మోంగ్ర నర్సింహా అధ్యక్షతన ప్రారంభం చేయడం జరిగినది.గణపతి హోమము తర్వాత పూర్ణాహుతి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో జరిగినవి.తరువాత గీతా పారాయణం భజన కార్యక్రమములు జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్,కోశాధికారి స్తోత్ర భాష్యం హరినాథ్,కార్యదర్శులు కొండమీది హరినాథ్,రావుల గండయ్య,ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి,కొలన్ సుభాష్ రెడ్డి,మ్యాడం రామేశ్వర్ రావు,మోంగ్ర కొమురయ్య,మ్యాడం మధుసూదన్,ఎస్.జయానంద్ రెడ్డి,హోమంలో పాల్గొన్న దంపతులు ప్రచార కార్యదర్శులు సాబాద స్వప్న విజయ్ కుమార్,సింగాపురం శృతి మహేశ్వర్ రెడ్డి,మోంగ్ర అయిలయ్య,పెంటల సుధాకర్ రెడ్డి,మ్యాడం రాము,కే.కిరణ్ చారి,కాకులారం కృష్ణ,చెట్టిగారి చిన్న నరేందర్,సులిగే వెంకటేష్,కాడెం నర్సింగ్ రావు,కొంగళ్ల ప్రసాద్,ఎస్.బజరంగ్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,సహదేవ రెడ్డి,సులిగే రమేష్,తుల్జగారి లలిత శ్రీరాములు,లంబాడి.వెంకటేష్,కైల రవీందర్ రెడ్డి,గౌరిగి రాజు,బంగి శ్రీనివాస్,పాత్లావత్ రమేష్ నాయక్,మోంగ్ర రాజు,యం. బాలసుబ్రమణ్యం,యూ.శ్రీకాంత్,సోమవారం సురేందర్,తాటి రాజు,పవన్ భారతి చంద్రశేఖర్ దంపతులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన

## మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ



యాడికి ఫిబ్రవరి 14 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల ప్రజలకు మహాశివరాత్రి సందర్భంగా తెలుగుదేశం మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి అంటే హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండగ. ఇది శివ, పార్వతుల వివాహం జరిగిన రోజు. ఈ రోజు రాత్రి శివుడు తాండవం చేసే రోజు హిందువుల క్యాలెండరులో ప్రతి నెలలో వచ్చే శివరాత్రిని మాస శివరాత్రి అంటారు. కానీ శీతాకాలం చివర్లో వేసవి కాలం ముందు వచ్చే మాఘ మాసంలో (ఫిబ్రవరి లేదా మార్చి) వచ్చే 13 లేదా 14 వ రోజుని మహాశివరాత్రి అంటారు అని తెలిపారు. మరోసారి కూటమి నాయకులకు, కార్యకర్తలకు, మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియ చెబుతూ ఈ శివరాత్రిని అందరూ మహదానందంగా జరుపుకోవాలని కోరుకున్నారు. అలాగే ఆదివారం సోమవారము మండలంలోని పలు శివాలయాలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు తెలియజేశారు...

# బీజేపీలో చేరిన మరో ఇద్దరు ఇండిపెండెంట్ కార్పొరేటర్లు

## కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

మంథని / కరీంనగర్, ఫిబ్రవరి-14, నేటిశుభోదయ : కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన ఇద్దరు కార్పొరేటర్లు కొద్దిసేపటి క్రితం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. 17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేశ్ శనివారం హైదరాబాద్ కు విచ్చేసి బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వారిద్దరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. శుక్రవారం రాత్రి ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఒక ఇండిపెండెంట్, మరో ఏఐఎఫ్ బీ కార్పొరేటర్ కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి విచ్చేసి బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ఇద్దరి చేరికతో బీజేపీ బలం 34కు చేరింది. ఎక్స్ అఫిషియో హోదాలో స్థానిక ఎంపీ బండి సంజయ్ కు కూడా ఒక ఓటు ఉంటున్నందున మొత్తం బీజేపీ బలం 35కు చేరింది. మరో ఆరుగురు కార్పొరేటర్లు బీజేపీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీకి మేయర్ పదవి దక్కడం ఖాయమైంది. దీనిని దృష్టిలో ఉంచుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ కు చెందిన కార్పొరేటర్లు, ఇండిపెండెంట్ కార్పొరేటర్లు బీజేపీలో చేరే అంశంపై తర్జన భర్జన పడుతున్నారు. కరీంనగర్ లో అభివృద్ధి పనుల కోసం కేంద్రం నుండి అధిక నిధులు వస్తుండటం, బీజేపీలో చేరితేనే తమ తమ డివిజన్ లో ఎక్కువ అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మరింత దగ్గర కావొచ్చనే భావనతో బీజేపీ ముఖ్య నేతలతో మంతనాలు జరుపుతున్నారు. కాంగ్రెస్ గత రెండేళ్ల పాలనలో కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడం...వంటి అంశాలను దృష్టిలో ఉంచుకున్న ఆయా కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరితే పెద్దగా ఏమి ఉండదనే అభిప్రాయానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీలో చేరే కార్పొరేటర్ల సంఖ్య అనూహ్యంగా పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.



# పురపోరులో 'పొంగులేటి' మ్యాజిక్

## 10 రోజుల్లో 249 వార్డుల్లో ప్రచారం

## 70 శాతం సక్సెస్ రేటుతో 174 వార్డుల్లో గెలుపు

## శీనన్న వ్యూహంతో ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ పురపాలికల్లో హస్తం ప్రభంజనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల కురుక్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) ఒక అజేయ శక్తిగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంతన్న అప్పగించిన బాధ్యతను సవాలుగా తీసుకున్న ఆయన, తన వ్యూహ చతురతతో ఫలితాలను తలకిందులు చేశారు. కేవలం అంకెలే కాదు. ఆ అంకెల వెనుక ఉన్న ఆయన కష్టం, ప్రచారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం 10 రోజుల్లోనే అసాధ్యమనుకున్న సమీకరణాలను సుసాధ్యం చేసి చూపారు.

### ఉమ్మడి ఖమ్మం జిల్లా శీనన్న అడ్డాలో తిరుగులేని హవా

తన సొంత గడ్డపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గాలివాటం కాదు. సునామీ సృష్టించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఆయన అడుగుపెట్టిన ప్రతిచోటా కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. ఏదులాపురం మున్సిపాలిటీ లో 32 వార్డుల్లో ఏకంగా 24 చోట్ల జయకేతనం ఎగురవేసి సత్తా చాటారు. కొత్తగూడెం కార్పొరేషన్ లో సింగరేణి హృదయంలో 22 స్థానాలను కైవసం చేసుకున్నారు. కల్లూరు, సత్తుపల్లి లో కల్లూరులో 12, సత్తుపల్లిలో 17 వార్డులను హస్తం ఖాతాలో వేశారు. ఇల్లందు, అశ్వారావుపేట లో ఇక్కడ కూడా ఇల్లందులో 19, అశ్వారావుపేటలో 17 స్థానాల్లో గెలిచి తన పట్టును నిరూపించుకున్నారు.

### ఓరుగల్లు కోటపై హస్తం జైత్రయాత్ర

రేవంతన్న ఆశీస్సులతో ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యతలను స్వీకరించిన శీనన్న, అక్కడ కూడా ప్రత్యర్థుల కోటలను బద్దలు కొట్టారు. భూపాలపల్లి : అత్యంత కీలకమైన ఈ మున్సిపాలిటీలో 16 వార్డులను గెలుచుకుని పట్టు సాధించారు. పరకాల , స్టేషన్ ఘన్‌పూర్ : పరకాలలో 13, స్టేషన్ ఘన్‌పూర్‌లో 13 స్థానాలను గెలిపించి జిల్లాలో కాంగ్రెస్ ప్రాభవాన్ని చాటారు.

### గణాంకాలే సాక్ష్యం 249 వార్డుల ప్రచారం 174 స్థానాల్లో విజయం

మొత్తంగా మంత్రి పొంగులేటి ప్రచారం నిర్వహించిన 249 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 174 స్థానాలను గెలుచుకుంది. అంటే సుమారు 70 శాతం గెలుపు రేటుతో ఆయన 'మోస్ట్ సక్సెస్‌ఫుల్' లీడర్‌గా నిలిచారు. పగలు రేయి ఏకంచేసి ఆయన సాగించిన సుడిగాలి పర్యటనలు, రేవంతన్న సంక్షేమ పథకాలపై ప్రజలకు కల్పించిన భరోసా ఓట్ల వర్షంగా కురిసింది. మాట ఇస్తే తప్పని నైజంతో, అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో శీనన్న ప్రజాప్రభుత్వంలో తన మార్క్ రాజకీయాలను మరోసారి చాటిచెప్పారు.

# మహాశివరాత్రి సందర్భంగా మూడవ వార్షికోత్సవకీ ముస్తాబవుతున్న గూడూర్ శివాలయం

## గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త ఆధ్వర్యంలో ఏర్పాట్లు




,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 14: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తూరు మండలం గూడూర్ గ్రామంలోని శివాలయం మూడవ వార్షికోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా ముస్తాబవుతోంది ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం విద్యుద్దీపాలతో పూలతోరణాలతో రంగురంగుల అలంకరణలతో భక్తులను ఆకర్షిస్తోంది శివరాత్రి రోజున తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేకాలు రుద్రాభిషేకం మహానైవేద్యం లింగార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నారు సాయంత్రం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు భక్తి గీతాలాపన హరినామ సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం భక్తిరసమయంగా మారనుంది గ్రామ ప్రజలు యువత పెద్దఎత్తున ఏర్పాట్లలో పాల్గొంటున్నారు,భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి పరమేశ్వరుని ఆశీస్సులు పొందాలని కోరారు భక్తుల సౌకర్యార్థం తాగునీరు పార్కింగ్ భద్రతా ఏర్పాట్లు కూడా చేయబడినట్లు తెలిపారు మహాశివరాత్రి సందర్భంగా జరగనున్న ఈ మూడవ వార్షికోత్సవ వేడుకలకు సమీప గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.





# గ్రూప్-1విజేతలు రేపటి సమాజానికి దిక్సూచీలు

## - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.







రాజేంద్రనగర్,ఫిబ్రవరి 14(నేటిశుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్‌లోని కృష్ణ పరదీప్స్ 21వ సెంచరీ ఐఏఎస్ క్యాంపస్‌లో శనివారం గ్రూప్-1విజేతల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కర్నూలు ఎంపీ నాగరాజుతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి,గ్రూప్-1(ఏపీపీఎస్ సి,టీజీ పిఎస్సి)పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలు పొందిన విజేతలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..కఠిన శ్రమ,పట్టుదలతో గ్రూప్-1వంటి అత్యున్నత స్థాయి ఉద్యోగాలను సాధించిన అభ్యర్థులు యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ప్రభుత్వ సర్వీసులో చేరబోతున్న వీరంతా నిరుపేదలకు, సామాన్య ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులను భావి భారత అధికారులుగా తీర్చిదిద్దుతున్న కృష్ణ ప్రదీప్ వారి బృందాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రసాద్,అకాడమీ యాజమాన్యం అధ్యాపకులు విజేతలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# బ్లడ్ మాన్ శ్రీనివాసరావుకు అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డు




విజయవాడ:ఫిబ్రవరి 14;**(నేటి శుభోదయ):** సామాజిక సేవలో విశిష్ట పాత్ర పోషిస్తూ ఎన్నోసార్లు రక్తదానం చేసి ఎందరో ప్రాణాలను కాపాడిన సామాజిక సేవకులు గోపరాజు శ్రీనివాసరావు సేవలను గుర్తించి మదర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మమైన స్వతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డును ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని విజయవాడలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాదరావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు ప్రముఖ సినిమా హీరోయిన్ ఉప్పలపాటి సంధ్య, సినిమా హీరో చంటి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్, నిర్మతలు డాక్టర్ మునా ఆలీ ఖాన్,డాక్టర్ జలీల్, స్వచ్ఛంద సేవకులు బుల్లిబాబు డాక్టర్ బి.దాసు చేతుల మీదుగా అందుకున్నారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో సమాజ సేవలో ముందుండి పనిచేస్తున్న సేవాభావం కలిగిన వ్యక్తులకు ఈ అవార్డును అందజేస్తున్నామని ఆయన తెలిపారు. గోపరాజు శ్రీనివాసరావు స్వచ్ఛంద రక్తదానంతో పాటు సమాజంలో సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ అనేకమందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సమాజంలో మానవతా విలువలను పెంపొందించడంలో ఇలాంటి సేవకులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో "బ్లడ్ మ్యాన్" గా ప్రసిద్ధి చెందారు. రక్తదానంపై ఆయన చేసిన విశేష సామాజిక సేవకు గుర్తింపుగా ఆయనను ఈ పేరుతో పిలుస్తారు మరియు పలువురు అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేశారు.గోపరాజు శ్రీనివాసరావు 303 సార్లకు పైగా (174 సార్లు మొత్తం రక్తం మరియు 129 సార్లు ప్లేట్‌లెట్స్) రక్తదానం చేసి ఒక అరుదైన మైలురాయిని సాధించారు. ఆయన నిరంతర రక్తదానం, రక్తదానం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేస్తూ, ఇతరులు కూడా ఈ గొప్ప కార్యంలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవకులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిచరణ్ రెడ్డి నీ సన్మానించిన నవాబుపేట బిజెపి నాయకులు



నేటి శుభోదయ వికారాబాద్ 14 ఫిబ్రవరి : వికారాబాద్ మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి రుచిత సాయిచరణ్ రెడ్డిని నవాబ్‌పేట్ మండలం బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆమె ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమం నవాబ్‌పేట్ మండల బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మండల అధ్యక్షుడు చంద్రకాంత్, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, విహెచ్పి నాయకుడు ప్రశాంత్, కార్యదర్శి మహేందర్, మాజీ కార్యదర్శి అశోక్, నాయకులు నందకిషోర్, సాయి, వెంకట్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సంఘ పెద్దలు, స్థానిక నాయకులు తమ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ప్రజా సేవలో ఆమె విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వార్డు అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమం స్నేహభావ వాతావరణంలో జరిగింది. స్థానిక నాయకత్వం ఐక్యంగా పనిచేస్తే వార్డు అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అభిప్రాయపడ్డారు.

# అందే మోహన్ కు చైర్మన్ పదవి ఇవ్వాలి

## కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 14 : షాద్ నగర్ చైర్మన్ పదవి యువకుడు అందే మోహన్ కి ఇవ్వాలని కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వన్నాడ శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ..షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్లో యువ నాయకుడు అందే మోహన్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఎమ్మెల్యే శంకర్ వెంబడి అనునిత్యం ఉంటూ ఏ కార్యక్రమాలు జరిగినా యువకులను భారీ మొత్తంలో చేర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నాడు. మున్సిపల్ చైర్మన్ పదవి యువకులకు ఇవ్వాలని భారీ ఎత్తున యువకులు, పట్టణ నాయకులు ముగ్గ కోరుకుంటున్నారని ఆయన అన్నారు.

## అందే మోహన్ కి మున్సిపల్ చైర్మన్ పదవికి అవకాశం కల్పించాలి

### షాద్ నగర్ యూత్ ప్రెసిడెంట్ పులిమామిడి రాజేష్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 14 : షాద్ నగర్ చైర్మన్ పదవికి యువ నాయకుడు అందే మోహన్ కే ఇవ్వాలని షాద్ నగర్ పట్టణ యూత్ అధ్యక్షుడు పులిమామిడి రాజేష్ గౌడ్ కోరారు.షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక సీట్లను గెలుచుకొని కాంగ్రెస్ మునిసిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు చైర్మన్ ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ లో యువ నాయకుడు అందేమోహన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎమ్మెల్యే శంకర్ వెంబడి అనునిత్యం ఉంటూ ఏ కార్యక్రమాలు జరిగినా యువకులను భారీ మొత్తంలో చేర్పడంలో ముఖ్య భూమిక పాత్ర పోషిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నాడు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో 15 మంది గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థుల్లో నుండి అత్యధిక మెజార్టీతో యువ నాయకుడు అందేమోహన్ సంచలనం సృష్టిస్తూ విజయం సాధించారు. మున్సిపల్ చైర్మన్ పదవి యువకులకే ఇవ్వాలని భారీ ఎత్తున యువకులు, పట్టణ నాయకులు మొగ్గు చెబుతున్నారు. మరి పార్టీ అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుంది అనేది తేలాల్సి ఉంది..

## పుల్వామా ఉగ్రదాడిలో అమరవీరులకు విజేత హై స్కూల్‌లో ఘన నివాళులు




నారాయణఖేడ్ ఫిబ్రవరి 14 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్‌లో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి వేషధారణలతో పాల్గొని సైనికుల త్యాగాన్ని స్మరించుకున్నారు. పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాల మౌనప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ..దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. వారి స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తి, కర్తవ్య నిష్ఠను అలవరుచుకోవాలి అని పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, జవాన్ల ధైర్యసాహసాలను ప్రతిబింబించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి భావనలను మరింతగా పెంపొందించేందుకు పాఠశాల కృషి చేసిందన్నారు.

## శ్రీ ఉమా శంభులింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



గజ్వేల్ నియోజకవర్గం 14 జనవరి 2026 : నేటి శుభోదయ : సిద్దిపేట జిల్లా : కుకునూరు పల్లి మండలం మేధిని పూర్ గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర శంభులింగేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, ఆలయ చరిత్ర చెబుతూ ఈ ఆలయంలోని శివలింగం అత్యంత పురాతనమైన కాకతీయ కాలానికి చెందినదని, శతాబ్దాల పాటు భూగర్భంలో నిక్షిప్తమై ఉన్న ఈ శివలింగం, క్రీ.శ. 1805వ సంవత్సరంలో బయల్పడిందని, మేధిని పూర్ గ్రామానికి చెందిన విరూపాక పర్వత రెడ్డి, వరదా రెడ్డి అనే అన్నదమ్ములు తమ పొలాన్ని నాగలితో దున్నుతుండగా, నాగలి కొన శివలింగానికి తగిలిందని, ఆ తృటిలో వారు స్పృహ తప్పి పడిపోవడం, అనంతరం అక్కడ మట్టిలో వెలసిన స్వయంభూ లింగాన్ని గ్రామస్తులు గుర్తించడం జరిగింది. ఈ ఆవిర్భావం మేదినీపూర్ చరిత్రలో ఒక అద్భుత ఘట్టమని తెలిపారు. గ్రామంలో శ్రీ శంభు లింగేశ్వర స్వామి కళ్యాణం 1993 నుండి కళ్యాణోత్సవం, దీపోత్సవం, శత రుద్రోత్సవం వంటి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, ప్రస్తుతం విరూపాక వంశీయుల సహకారంతో ఆలయ ప్రాంగణంలో నవగ్రహాలు, దత్తాత్రేయ స్వామి, శివ పంచాయతనం ప్రతిష్టించబడ్డాయని. నేడు ఈ క్షేత్రం మేదినీపూర్ గ్రామానికే కాకుండా చుట్టుపక్కల గ్రామాల, ప్రజలు కూడా ఒక పవిత్ర పుణ్యక్షేత్రంగా కొలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దత్తు శర్మ, సర్పంచ్ భూర్గు మధు మోహన్, ఉప సర్పంచ్ చింతల నాగరాజు, విరుపాక రమేష్ రెడ్డి, విరుపాక శ్రీనివాస్ రెడ్డి, అన్న ప్రసాద దాత విరుపాక ప్రభాకర్ రెడ్డి, సాగర్, వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మేధిని పూర్ గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు



పులిచెర్ల, ఫిబ్రవరి 14,(నేటి శుభోదయ) :మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పులిచెర్ల మండల ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి శనివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి, మండలంలోని అందరూ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, వైసీపీ పార్టీ నేతలకు, మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. మండలం సుభిక్షంగా ఉండాలని,మండల ప్రజలకు సుఖ సంతోషాలను శాంతిని ప్రసాదించాలని ఆ పరమేశ్వరుడిని ఎంపీపీ ప్రార్థించారు. శివరాత్రి ఉపవాస పూజలను భక్తి ప్రవత్తులతో నిర్వహిస్తున్న భక్తులందరికీ ఆ మహాదేవుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

## శిక్షణ పొందిన లబ్ధిదారులకు సర్టిఫికెట్స్ అందించిన

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగేందర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జన్ శిక్షణ సంస్థాన్ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో టైలరింగ్, బ్యూటిషన్ ట్రైనింగ్ శిక్షణను పూర్తి చేసిన లబ్ధిదారులకు సర్టిఫికెట్స్ ఖమ్మం నగరంలోని 19 వ, 22వ డివిజన్, శ్రీనివాసనగర్ గ్రంథాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, యువ నేత డాక్టర్ తుమ్మల యుగేందర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. జె యస్ యస్ అందిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణలను నిర్వహిస్తున్న డైరెక్టర్ రాధాకృష్ణ అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులందరికి కుట్టు మిషన్స్ అందిస్తానని మహిళలు వాటి ద్వారా జీవనోపాధి పొందాలన్నారు. టైలరింగ్, బ్యూటిషన్ కోర్సులు నేర్చుకోవడం అనేది చాల ఖర్చుతో కూడుకున్నది, ఎంతో డిమాండ్ ఉన్నది కానీ జన్ శిక్షన్ సంస్థాన్ ఉచితంగా ఈ ట్రైనింగ్స్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉద్దన్నారు. వీటిని మంచిగా నేర్చుకుని ఆర్థికంగా ఎదగలన్నారు. దేనిలోనైనా పట్టుదలతో చేస్తే ఏ దైన సాధించగలరని జె యస్ యస్ డైరెక్టర్ రాధాకృష్ణ అన్నారు. యువత, మహిళలు నైపుణ్యల పై దృష్టి నిలిపి అభివృద్ధి చెందాలన్నారు. ఉచిత టైలరింగ్ బ్యూటీషియన్ శిక్షణ ను సద్వినియోగపర్చుకొని కుటుంబానికి ఆసరావ్వాలి అంతే కాకుండా జన్ శిక్షన్ సంస్థన్ అందిస్తున్న వివిధ వృత్తివిద్య కోర్స్ లను సద్వినియోగం చేసుకోగలరని చెప్పారు. డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకన్న, 24 వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, పాలకుర్తి నాగేశ్వరావు, జాన్సీ, డివిజన్ కాంగ్రెస్ నాయకురాలు, వెంకటేశ్వర్లు, ఆర్ కె, తుపాకుల శ్రీను, అనిల్, నరసింహారావు, మాధవరావు, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జె యస్ యస్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై రాధాకృష్ణ, రిసోర్స్ పర్సన్ శాంతి, ప్రవంతి లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## చదువులతో పాటు క్రీడలలో రాణించాలి

### ముదినేపల్లి మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి

### బాల్యాన్ని గుర్తుచేసుకొన్న చల్లగుళ్ల



ముదినేపల్లి, ఫిబ్రవరి 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) చదువులతో పాటు క్రీడలలో కూడా రాణించాలని ముదినేపల్లి మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి అన్నారు. శనివారం పెదపాలపర్రు ఈదర శోభనాద్రి చౌదరి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. వశిష్ఠ చార్టీబుల్ ట్రస్ట్ సహాయం తో ట్రస్టు చైర్మన్ పీతా నాగేంద్ర విద్యార్థిని,విద్యార్థులుకి పాఠశాల ఆవరణలో క్రీడలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులకు 30జతల బట్టలను అందచేయడం అభినందించదగ్గ విషయమన్నారు. పాఠశాల డ్రిల్ మాస్టారు వి.భాస్కరరావు ప్రత్యేక శ్రద్ధతొ పిల్లలకు ఆటలపై ప్రత్యేక దృష్టి కల్పిస్తూ ముందుకు నడిపించడం అభినందనీయమని అన్నారు.ఆరోగ్యానికి,మానసిక వికాసానికి, శారీరకముగా పిల్లలు ఎదుగుదలకు ఆటలు దోహధపడతాయన్నారు. ఆటల పోటీలలో కూడా పాల్గొని మంచి గుర్తిపు తెచ్చుకుంటే ప్రభుత్వ సంస్థలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని,ఆటలలో కూడా పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని అలాగే పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు.అనంతరం విద్యార్థిని,విద్యార్థులతొ కలసి ఆటలలో పాల్గొని ఆడి తన బాల్యాన్ని గుర్తుచేసుకొని,కుళ్ళు,కల్మషం,కుట్రలు,కుతంత్రాలు లేని ఎకైక శాశ్వత బంధం స్నేహమని,భవిష్యత్తు లో కూడా ఒకరికి ఒకరిగా అందరూ కలసి స్నేహంతొ కలసి,మెలసి వుడాలని చెప్పారు.పాఠశాల చైర్మన్ బొప్పన నరసింహామూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థి పాఠశాల అభివృద్ధి కమిటీ మెంబర్, రిటైర్డ్ ఉద్యోగి డైట్ ప్రిన్సిపాల్,డివో ఈవో, గన్నమనేని వెంకటేశ్వరరావు, స్కూల్ అధ్యాపాకులు, విద్యార్థిని,విద్యార్థులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## మహేశ్వరంలో ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహం వివాదం

### - తిరిగి ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 14:): మహేశ్వరంలో మహారాజుల స్ఫూర్తి -- విగ్రహ వివాదంపై చర్చ అవసరం.చివరి రక్తబొట్టు వరకు భారతమాత సేవలో నిలిచి "భారతమాతకు జై -- జై భవాని" నినాదాలతో ధైర్యం,దేశభక్తి,త్యాగానికి ప్రతీకగా నిలిచిన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మహారాజు విగ్రహం ఏర్పాటు చేయగా,కొన్ని వర్గాల అభ్యంతరాలతో విగ్రహాన్ని 24 గంటలు కూడా పూర్తికాకముందే తొలగించడం స్థానికంగా చర్చనీయాంశమైంది.మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు పరస్పర సహకారంతో అదే స్థలంలో తిరిగి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఛత్రపతి శివాజీ మహారాజును ఒక కులానికి,మతానికి లేదా వర్గానికి పరిమితం చేయడం తగదు.ఆయన దేశ సంపదగా నిలిచిన మహానేత.విదేశీ ఆక్రమణల సమయంలో హిందూ దేవాలయాలు ధ్వంసమవుతున్న వేళ,వాటిని రక్షించి పునర్నిర్మించిన చరిత్ర ఆయనది.రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ఉన్న పురాతన,ప్రసిద్ధి గాంచిన శివగంగ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చారిత్రక ప్రాధాన్యత కలిగిన క్షేత్రంగా గుర్తింపు పొందింది.సుమారు 400 ఏళ్ల క్రితం ఈ ఆలయాన్ని అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది.ఈ ఆలయంలో శివుడు రాజరాజేశ్వరుడిగా,అమ్మవారు రాజరాజేశ్వరిగా భక్తులకు దర్శనమిస్తున్నారు.ఈ దేవస్థానాన్ని ఛత్రపతి శివాజీ మహారాజు దర్శించినట్లు స్థానిక విశ్వాసం.రాజులలో దేవత స్వరూపంగా నిలిచిన మహానుభావుల్లో శ్రీకృష్ణదేవరాయలు మరియు ఛత్రపతి శివాజీ మహారాజు ప్రధానులు.దేశం కోసం వందల యుద్ధాలు చేసి అపారమైన ధైర్యాన్ని ప్రదర్శించారు.అదే స్ఫూర్తితో ఆయన కుమారుడు శంభాజీ మహారాజు కూడా చిన్న వయసులోనే అనేక యుద్ధాల్లో విజయాలు సాధించి చరిత్రలో నిలిచారు.ఇలాంటి మహావీరుల త్యాగాలను స్మరించుకునేందుకు వారి విగ్రహాలను ఏర్పాటు చేసి,వారి స్ఫూర్తిని యువతలో నింపుకోవడం సమాజానికి అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## వైరా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కౌన్సిలర్లను సన్మానించిన మాజీ మంత్రి పువ్వాడ



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీకీ జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్,సిపిఎం,సిపిఐనూతన కౌన్సిల్లర్లకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం తన క్యాంప్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి,తిరుపతి శివ కుమారి,చిలక చిన్న కోటయ్య, కిన్నెర కృష్ణ,దొంతెబోయిన వెంకటేశ్వర్లు,మాదినేని సునీత,నల్లమోతు శైలజ లను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ మిత్రపక్షాలు కలిసి పొత్తులతో అధికార పార్టీకీ ఎదురొడ్డి పోరాడి విజయం సాధించామని ప్రజలు ఒకసారి పాలించే పాత్ర ఒకసారి ప్రతిపక్ష పాత్రను ఇస్తారని ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రతో కౌన్సిల్ లో ప్రజలు తరపున పోరాడాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ కి ఎదురులేదు అన్న వాళ్ళకి మనము గట్టిగా దీటుగా పోటీ ఇచ్చామని నేను బాధ్యత తీసుకున్న అని తెలిసి అధికార పార్టీ ఎన్ని ఎత్తులు వేసిన మన బీఆర్ఎస్అభ్యర్థులువెనకాడకుండా ఎదురు పోరాడన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల హంగ్ ఏర్పడిందని బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక స్థానాలు సాధించామని కొత్తగూడెం కార్పొరేషన్ కూడా హంగ్ రావడం వలన సింగరేణి బొగ్గు కుంబకోణానికి వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీమద్దతుతెలిపామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి,జిల్లా నాయకులు మంజుల మదనలాల్,లకావత్ గిరిబాబు,మాజీ ఎంపిపి కట్టాకృష్ణార్జునరావు,సీనియర్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు,వైరా మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర రావు టౌన్ అధ్యక్షుడుఅపం సురేష్,సిపిఎం కార్యదర్శి భూక్యా వీరభద్రం,సిపిఐ కార్యదర్శి ఎర్రా బాబు,నాయకులునాగభూషణం,కొత్త వెంకటేశ్వరావు సుధీర్,కిరణ్, ప్రసాద్,దొండపాటి రమేష్,బోసు, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జైలు నందు ఖమ్మం బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజును కలిసి పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ




ఖమ్మం, నేటి శుభోదయ ::: శనివారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం జిల్లా జైలు నందు నగర అధ్యక్షులు పగడాల నాగరాజును కలిసి దైర్యం చెప్పారు. ఇటీవల జరిగిన నిరసన ధర్నా కార్యక్రమంలో అరెస్ట్ చేయడం జరిగింది.14 రోజులుగా రిమాండ్ లో ఉండగా త్వరలో బెయిల్ వస్తుందని ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు. వారితో పాటు నాయకులు కూరాకుల నాఘభూషణం, ఆర్ జె సి కృష్ణ,మక్బుల్, భీరెడ్డి నాగచంద్రారెడ్డి,బచ్చు విజయ్ కుమార్, బిక్కసాని జస్వంత్,బత్తుల మురళి,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీర్ఖాన్ పేట వేద క్రషర్ లో ట్రాక్టర్ డ్రైవర్ మృతి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 14:): ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధి మీర్ఖాన్పేట్ లోని వేద క్రషర్ లో ప్రమాదం జరిగింది.గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన రావుల శ్రీశైలం ట్రాక్టర్ తిరగబడడంతో అక్కడికక్కడే మరణించాడు. సరైన రోడ్డు సదుపాయం లేకపోవడంతో ట్రాక్టర్ అదుపుతప్పి లోయలో పడిపోయింది. తీవ్ర గాయాల పాలైన శ్రీశైలం తలభాగం చిద్రమైపోయింది. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ గ్రామస్తులు క్రషర్ వద్ద ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి



నేటి శుభోదయ 14: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105వ జయంతి కార్యక్రమాన్ని శనివారం మాచర్ల పట్టణంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బీసీ నవ చైతన్య వేదిక సంఘ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. మొదటిగా దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్



మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ ఈ దేశంలో తొలి దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య చిరస్మరణీయుడని ఆయన అందించిన సేవలు మరువలేనివని, రాష్ట్రంలో కేంద్రంలో అనేకమైన మంత్రి పదవులు చేపట్టి ఆ పదవులకు వన్నెతెచ్చిన మహానుభావుడు దామోదర సంజీవయ్య అని ఆయన అన్నారు. దళిత బహుజన బీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపొగు జార్జి మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో 14 ఫిబ్రవరి1921న ఒక దళిత కుటుంబంలో జన్మించి ఉన్నత స్థాయికి ఎదిగి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించినటువంటి మహోన్నత వ్యక్తి దామోదర సంజీవయ్య అని అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ దామోదర సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన అందించిన సేవలను కొనియాడారు. న్యాయవాది జీజేరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య కష్టపడి చదువుకొని రాజకీయంగా అనేకమైన పదవులు పట్టడం జరిగిందని యువత సంజీవయ్యను స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. బిసి నవ చైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ పేదవాడు ముఖ్యమంత్రి పదవి చేపట్టడం దామోదర సంజీవయ్య ఒక నిదర్శనమని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద కులాలంతా కలిసి ఐక్యంగా ఉండి రానున్న ఎన్నికల్లో మాచర్ల నియోజకవర్గంలో బీసీ అభ్యర్థిని ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకుడు పరిమళ్ళ రాజారావు పాల్గొన్నారు.



## ముదిరాజ్ ఓటు బ్యాంక్‌కు న్యాయం చేయాలి

### తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి.. జి విజయ్ కుమార్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 14: షాద్‌నగర్ నియోజకవర్గంలో ముదిరాజులకు సముచిత ప్రతినిధిత్వం కల్పించాలి భారీ మెజార్టీతో గెలిచిన అందేమోహన్‌కు చైర్మన్ పదవి కట్టబెట్టాలి షాద్‌నగర్ మున్సిపాలిటీలో ముదిరాజ్ సామాజిక వర్గానికి న్యాయం కల్పించాలని విజయ్ కుమార్ అన్నారు. షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి అందేమోహన్‌కు చైర్మన్ పీఠం కట్టబెట్టాలని స్థానిక నాయకులు, ప్రజలు, సామాజిక వర్గాలు స్పష్టం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ ..పట్టణ కేంద్రంలో అత్యధిక ఓటు అత్యధిక మెజార్టీతో 767 గెలుపొందిన అందేమోహన్ ముదిరాజ్ కు మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం న్యాయమని పేర్కొన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలో పదివేలకుపైగా ఓటు బ్యాంకు కలిగిన ముదిరాజ్ సమాజానికి తగిన గౌరవం దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు విశ్వాసంతో గెలిపించిన అభ్యర్థికి బాధ్యతలు అప్పగించకపోతే అది సామాజిక న్యాయానికి విరుద్ధమవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తక్షణం జోక్యం చేసుకుని ముదిరాజ్ వర్గానికి పదవి ఇవ్వాలి

## నారాయణరెడ్డి చిత్రపటానికి నివాళి

### 28వ డివిజన్ కౌన్సిలర్ గా ఎన్నికైన దండి రంగారావుకు ఘన సన్మానం





ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీ 28వ డివిజన్లోని షాబాదు నగర్ కు చెందిన సిపిఐ దివంగత నేత షాబాద్ నారాయణరెడ్డి నాలుగో వర్థంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. దీనికి కౌన్సిలర్ దండి రంగారావు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును ఆయన కట్ చేశారు. కాగా నూతన కౌన్సిలర్ గా ఎన్నికైన రంగారావును షాబాద్ కుటుంబ సభ్యులు సాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత టపాసులు పేల్చి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, డివిజన్ సిపిఐ సెక్రటరీ లగిశెట్టి రమేష్ , సిపిఐ డివిజన్ నాయకులు షాబాదు చిన్న సైదిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రజబెల్లి, నారా పొంగు కోటయ్య , శ్రీను, రమేష్, బూరెల రాము, నిమ్మనబోయిన పాండురంగ, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పీ బొడ్డు హేమంత్



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): మహాశివరాత్రి సందర్భంగా చింతూరు మండలం చట్టి గ్రామంలోని గాదె రామలింగేశ్వర స్వామి ఆలయం లో జరుగుతున్న ఏర్పాట్లను చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ కుమార్ శుక్రవారం సాయంత్రం పరిశీలన చేశారు. మహారాశివరాత్రి సందర్భంగా ఇటు ఆంధ్ర, ఆటో చతిస్గడ్ రాష్ట్రం నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏ విధమైన ఏర్పాట్లు చేస్తున్నారనే విషయమై ఆలయ కమిటీని అడిగి తెలుసుకున్నారు. అలాగే చింతూరు ఎస్సై రమేష్ ను జాతీయ రహదారి 30 పై ట్రాఫిక్ నియంత్రణ ఎలా నిర్వహించాల్సింది సూచనలు ఇచ్చారు. ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా చూడాలని తెలిపారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## జడ్జి మురళీ గంగాధరరావు





చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రంపచోడవరం జిల్లా జడ్జి యం. మురళీ గంగాధర్ రావు పేర్కొన్నారు. చింతూరులోని గిరిజన బాలిక ఉన్నత పాఠశాలలో వారం సాయంత్రం వివిధ చట్టాలపై అవగాహన కల్పించడానికి మండల న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన న్యాయ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మురళీగంగాధర్ రావు పాల్గొని ప్రసంగించారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, ఫోక్సో చట్టం, అక్షరాస్యత, బాల కార్మిక వ్యవస్థ, గృహహింస తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చింతూరు ఎస్సై రమేష్, మండల న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాదులు ఇల్లా చిన్నారెడ్డి, మడివి రవితేజ, ధర్మల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలపై దృష్టి... పాపిరెడ్డి గూడలో అభివృద్ధి జోరు



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని నూతన సర్పంచ్ శశిరేఖ యాదయ్య తెలిపారు. శనివారం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడలో గ్రామపంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన నూతన బోరు మోటార్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, విద్య--ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా పనిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవకుడిగా బాధ్యత నిర్వర్తిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి, మాజీ ఉపసర్పంచ్ సుందరయ్య, వార్డు సభ్యులు శివానంద్, కుమ్మరి శేఖర్ వర్కాల బిక్షపతి ,యాదయ్య, కొర్ర రవి, సత్యం గౌడ్ కుమ్మరి శ్రీను విక్రమ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# రామేశ్వరం జాతరకు పటిష్ఠ బందోబస్తు..

**షాద్ నగర్ డీసీపీ శిరీష రాఘవేందర్..**

**100 పోలీసు సిబ్బంది తో నిరంతరం పర్యవేక్షణ..**

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశాలు..**

**ఎసిపి లక్ష్మీనారాయణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 14: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్: తెలంగాణ లో అతి పవిత్రమైన శ్రీ రామ లింగేశ్వర స్వామి రామేశ్వరం దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు షాద్ నగర్ జోన్ డీసీపీ శిరీష తెలిపారు..మహా శివరాత్రి సందర్భంగా శనివారం షాద్ నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ నలుమూలల నుండి రామేశ్వరం శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి వేల సంఖ్యలో భక్తులు వస్తారని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన భాగ్యం కల్పించాలని కోరారు...ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలెర్ట్ గా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు... ఈ కార్యక్రమంలో ఎసిపి లక్ష్మీనారాయణ సిఐ విజయ కుమార్, ఎస్ఐలు ప్రణయ్ శివారెడ్డి ఏసైలు తదితర సిబ్బంది పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ పార్టీ ఎనిమిది మంది కార్పొరేటర్లు ఎవరికి అమ్ముడుపోరు

**కెసిఆర్ కేటీఆర్ ల నిర్ణయమే మాకు శిరోధార్యం**

**కొత్తగూడెం బిఆర్ఎస్ కార్పొరేటర్లు**



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: ఇటీవల కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు సమావేశ విషయమై సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీకి అమ్ముడు పోయారని గ్లోబల్ ప్రచారం చేస్తున్న విషయాన్ని ఖండించారు. ఈ సందర్భంగా ఎనిమిది మంది కార్పొరేటర్లు మాట్లాడుతూ కేటీఆర్ నిర్ణయం మేరకు సిపిఐ పార్టీతో పొత్తు ఉంటుందని అదేవిధంగా ఈ విషయంలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి మా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులందరూ ఏకధాటిమీద ఉంటామని ప్రమాణం చేశారు.

# నూతన కౌన్సిలర్ల ను సన్మానించిన బిఆర్ ఎస్ నేతలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: వైరా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కౌన్సిలర్లను ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు ఘనంగా సన్మానించిన శాసనమండలి సభ్యులు, ఖమ్మం జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. వైరా మున్సిపాలిటీకీ జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ పార్టీ కౌన్సిల్లర్లకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు పార్టీ నాయకులతో కలిసి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి, తిరుపతి శివ కుమారి, చిలక చిన్న కోటయ్య, కిన్నెర కృష్ణ, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మాదినేని సునీత, నల్లమోతు శైలజ లను వారు సన్మానించి పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ మిత్రపక్షాలు కలిసి పొత్తులతో అధికార పార్టీకీ ఎదురోడ్డి పోరాడి విజయం సాధించామని ప్రజలు ఒకసారి పాలించే పాత్ర.. మరోసారి ప్రతిపక్ష పాత్రను ఇస్తారని ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రతో కౌన్సిల్ లో ప్రజలు తరపున పోరాడాలని బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకులు కట్టా కృష్ణార్జున రావు, పోట్ల శ్రీనివాస్ రావు, లకావత్ గిరిబాబు నాయక్, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు విశ్వేశ్వరరావు, సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి నాయకులు భూక్యా వీరభద్రం, వైరా సిపిఐ డివిజన్ కార్యదర్శి నాయకులు ఎర్ర బాబు, మాచర్ల నాగభూషణం, నాయకులు కామినేని శ్రీనివాసరావు, కొత్త వెంకటేశ్వర రావు, మాదినేని ప్రసాద్, నూకల ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాల బిడ్డ.. పెంజర్ల గ్రామ సర్పంచిగా నిలిచే..

**నాడు ఉద్యమకారుడు.. నేడు ప్రజా పాలకుడు..**

**ప్రజా సమస్య లపై అలుపెరుగని పోరాటం..**

**మందకృష్ణ మాదిగ సారధ్యంలో రాజకీయ ఓనమాలు..**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 14: ఉద్యమాల బిడ్డ సర్పంచ్ గా నిలిచాడు. ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం అతని నైజం. ఎమ్మార్పీఎస్ లో రాజకీయ ఓనమాలు నేర్చుకొని మందకృష్ణ మాదిగ సారాధ్యంలో రాజకీయ జ్ఞానం సంపాదించాడు. ప్రజా సమస్యలపై ఎమ్మార్పీఎస్ లో ఎన్నో పోరాటాలు చేసి రాజకీయంగా తగిన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఎస్సీ వర్గీకరణకు పలుమార్లు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన దీక్ష కార్యక్రమంలో సైతం పాల్గొని తన గళం వినిపించారు. ఎమ్మార్పీఎస్ లో పనిచేస్తున్న క్రమంలో అతనిపై పలు పోలీస్ కేసులు నమోదైన కూడా ఎక్కడ బెదర లేదు తన మడమ తిప్పలేదు. ఆపై బిఎస్పి పార్టీలో చేరి బహుజనుల పక్షాన నియోజకవర్గ స్థాయిలో అనేక ఉద్యమాలు చేపట్టారు. ప్రజలకు మరింత సేవ చేయాలని దృక్పథంతో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి మొదటి ప్రయత్నంలోని పెంజర్ల గ్రామ సర్పంచిగా నిలిచాడు...

**ఎమ్మార్పీఎస్ లో రాజకీయ ఓనమాలు..**

**ఎస్సీ వర్గీకరణ తన ధ్యేయంగా**

ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా మందకృష్ణ నాయకత్వంలో ఆయనతో కలిసి నడిచారు.

ఎస్సీ వర్గీకరణ కోసం అహర్నిశలు కృషి చేశారు. 2010లో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ గ్రామ గ్రామాన కమిటీలు వేస్తూ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి తోడ్పడ్డారు. అదే సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులుగా పనిచేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ అతని పోరాటాలను గుర్తించి మందకృష్ణ మాదిగ అతనిని షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించారు. ఆపై జిల్లా ప్రధాన కార్యదర్శిగా సైతం ఎమ్మార్పీఎస్ లో తన సేవలను అందించాడు. 2013లో మొట్టమొదటిసారిగా పెంజర్ల గ్రామపంచాయతీ వార్డు సభ్యుడుగా ఎన్నికయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రస్తుత షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన అడుగుజాడల్లో నడిచి నమ్మినబట్టుగా పేరు తెచ్చుకున్నాడు. పంచాయతీ ఎన్నికల్లో తన స్వగ్రామం పెంజర్ల గ్రామం ఎస్సీ రిజర్వుడు కావడంతో ప్రజల ఆశీర్వాదంతో సర్పంచిగా పోటీ చేసి గెలుపొందాడు. కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి సహకారంతో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా సైతం నియమితులయ్యారు.

# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు

**ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్**


**17న"ఛలో సమాచార భవన్"కు పిలుపు**



హైదరాబాద్, ఫిబ్రవరి 14:**(నేటి శుభోదయ):** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్‌మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వహకులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రెడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మౌంట్ ఫోర్ట్ పాఠశాల కు పూర్వ విద్యార్థుల వితరణ

## కార్యక్రమానికి అతిథి గా హాజరై న పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గుండాల కృష్ణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని గుట్టల బజార్ ప్రాంతంలో గల మౌంట్ ఫోర్ట్ పాఠశాల కు ఆపాఠశాల లో విద్యనభ్యసించిన 1982 బ్యాచ్ విద్యార్థులు 50 కుర్చీలను వితరణ గావించారు.దీనితో పాటు ప్రస్తుత విద్యా సంవత్సరం లో పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, స్కేళు ్ళ,పెన్నులు, పెన్సిల్లతో పాటు పరీక్ష సామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు,ఎస్.బి.ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ హాజరై పాఠశాల ప్రధానోపాధ్యాయులు



బ్రదర్ జాన్ పాల్ కు,పరీక్ష సామాగ్రి ని విద్యార్థుల కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం పాఠశాల అభివృద్ధి కి కట్టుబడి ఉందని తెలిపారు.దీనిలో భాగంగానే ఇప్పటికే సంఘం ఆద్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.భవిష్యత్ లోనూ దీనిని కొనసాగిస్తామని వెల్లడించారు.కుర్చీల వితరణకు,పరీక్ష సామాగ్రి అందజేతకు అన్నివిధాల సహకరించిన వారికి ఆయన ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్ లోనూ ఇదే తరహాలో సహాయ,సహకారాలు అందించాలని కోరారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ పాల్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పాటుపడటం,విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేయటం అభినందనీయమన్నారు.పూర్వ విద్యార్థుల సంఘం కు,పూర్వ విద్యార్థులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు థామస్,రవి,పూర్వ విద్యార్థులు బాల శౌరీ,బీవీ.రామారావు,గుడ్ల శ్రీనివాస్, పీవిజి. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నేత మాటేటి కిరణ్ కుమార్ కు హైకోర్టు ముందస్తు బెయిలు మంజూరు



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత రాష్ట్ర సమితి యువజన విభాగం ఖమ్మం పట్టణ ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్ కు హైకోర్టు శుక్రవారం ముందస్తుబేలు మంజూరు చేసింది . ఈనెల 1వ తేదీన బి ఆర్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును సిట్ పోలీసులు ఫోన్ టాపింగ్ కేసులో విచారించగా పోలీసుల చర్యను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలో ఆ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు . ఆ నిరసన ర్యాలీ సందర్భంగా ఖమ్మం నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్డులో పోలీసులకు బి ఆర్ ఎస్ కార్యకర్తలకు మధ్య జరిగిన తోపులాటలో సీఐ చేయి విరగడంతో ఖమ్మం పోలీసులు ఆరుగురు బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసు నమోదు చేశారు . వీరిలో బి ఆర్ ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు బిఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్ , నాయకులు పాలపు వెంకట్ , పాలెపుంగు ఉపేందరు భూక్య అశోక్ నామారపు ఈశ్వరులపై పలు సెక్షన్ల కింద నాన్బెయిలబుల్ కేసులు పెట్టారు . అదేరోజు పగడాల నాగరాజు తో పాటు పాలెపొంగు వెంకట మరియు ఉపేందర్లను పోలీసులు కస్టడీలోకి తీసుకొని ఖమ్మం జైలుకు తరలించారు . అయితే మాటేటి కిరణ్ , భూక్య అశోక్ , నామారపు ఈశ్వర్లు తమపై అక్రమంగా కేసు నమోదు చేశారని బి ఆర్ ఎస్ నాయకుడు మాటేటి కిరణ్ హైకోర్టును ఆశ్రయించగా శుక్రవారం హైకోర్టు ముందస్తుబేలు మంజూరు చేసింది .

# దక్షిణ భారత కన్వీనర్‌గా యర్రం శ్రీరాంరెడ్డి నియామకం



ఫిబ్రవరి 14 శేరి లింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి : భారతదేశంలో ప్రముఖ ప్రజాస్వామ్య రైతు సంస్థగా పేరొందిన భారతీయ కిసాన్ సంగతన్ (బీకేఎస్) దక్షిణ భారత కన్వీనర్‌గా యర్రం శ్రీరాం రెడ్డి ని నియమించింది. రైతుల సమగ్ర అభివృద్ధి, స్వావలంబన, ప్రభుత్వ పథకాల అమలు బలోపేతం దిశగా ఈ నియామకం కీలకంగా భావిస్తున్నారు. దక్షిణ భారత రాష్ట్రాలలో వ్యవసాయ నూతన సాంకేతికత, రైతు సంక్షేమం, ప్రభుత్వ పథకాల లబ్ధి రైతులకు చేరేలా సమన్వయం చేయడం తన ప్రధాన లక్ష్యమని శ్రీరాం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పంట బీమా పథకాలు సమర్థంగా అమలు చేయడం, అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు (ఏంఎస్ పి) హామీ ఇవ్వడం, సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయడం, అప్పుల బారిన పడిన రైతులకు ఉపశమనం కల్పించడం వంటి అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు దేశానికి వెన్నెముక మాత్రమే కాక జీవనాడి అని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచిన బీకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్ జాతీయ కన్వీనర్ యర్రం వెంకటరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పీఎం కిసాన్ సమాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల చివరి రైతు వరకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు.

## ఉత్సాహ భరితంగా ఆలిండియా మహిళా సదస్సు విజయవంతం







ఖమ్మం, నేటి శుభోదయ ::: ఫిబ్రవరి 7,8 తేదీలలో కేరళ రాష్ట్రం లో కోజికోడ్ పట్టణం లో జరిగిన ఆల్ ఇండియా (బిఈఎఫ్ఐ) అయిదవ వ మహిళా సదస్సు విజయవంతం అయ్యింది. ఈ సదస్సు కు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం డిసిసిబి ఎంప్లాయీస్ అసోసియేషన్ బిఈఎఫ్ఐ సభ్యులైన ఎన్ దుర్గా దేవి మేనేజర్ హెడ్ క్వార్టర్స్, సి హెచ్ రీటా మేనేజర్ చింతకాని బ్రాంచ్ పాల్గొన్నారు. ఈ సదస్సు చివరి రోజు 8న ఆల్ ఇండియా మహిళా కమిటీ (29) మంది సభ్యులతో ఎంపిక చేశారు. ఈ కమిటీ కి తెలంగాణ రాష్ట్రం నుండి ఖమ్మం డిసిసిబి బిఈఎఫ్ఐ నాయకురాలైన ఎన్ దుర్గా దేవి, మేనేజర్ హెడ్ క్వార్టర్స్ ఎంపిక కాబడింది. ఈ సందర్భంగా దుర్గా దేవి ని అసోసియేషన్ బిఈఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జే అనిల్ కుమార్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పి మంగయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి రవి, రవీందర్, రవి,ఇతర నాయకులు ఎం స్రవంతి, కే శ్రీవాణి, కవిత, సి హెచ్ రీటా, మంజూష,సంతోషి, రూపావతి, భార్గవి, దివ్య, ప్రియాంక, జి. సింధు, పి అశోక్, పర్వతాలు, లెనిన్, లక్ష్మణ్, రాంబాబు, రమేశ్, డి. సతీష్, బి. రవి, భాస్కర్, రామసుందర్, జానిమియా, రాష్ట్ర, జిల్లా నాయకులు వెంకట్రామయ్య , బిఈఎఫ్ఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జి క్రాంతి, ప్రకాష్ పాండే, ఎన్ సుందర రావు, ఎం డి అఫ్జల్, డి ఆనంద రావు, ఎం పి చౌదరీ, జి షణ్ముఖా చారి, బి మోహన్ రావు, ఎం కృష్ణ,చ్. గురుమూర్తి, వై. మంగపతి రావు, కే ప్రభాకర్, కే ఉమామహేశ్వర రావు,బి హంజా, ఇంకా బ్యాంకు అధికారులు, తోటి ఉద్యోగులు తదితరులు అందరూ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.



# గో రక్షణే హిందువుల కర్తవ్యం

### గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్




హైదరాబాద్, ఫిబ్రవరి 14: **(నేటి శుభోదయ):** ముక్కోటి దేవతల ప్రతి రూపమైన గోవులను రక్షించడమే హిందువుల ప్రధాన కర్తవ్యమని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్, తెలంగాణ గోశాల ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శ్రీరామచంద్ర డోంగ్రేజీ మహారాజ్ గోశాలలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వాలు, అధికారులు పూర్తిగా విఫమవుతున్నారని అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం గోమాతను రక్షించుకోవాల్సిన అవసరం అందరిపైన ఉందని అన్నారు. గోరక్షా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పశువులకు ఉచితంగా మందులు, పశుదాణాను అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ డాక్టర్ గుణీంద్ర బోరా, డాక్టర్ రాజు గౌరు, పారావెట జంగిలి ప్రశాంత్, శ్రీకాంత్, లయన్స ఇంటర్నేషనల్ యానిమల్ వెల్ఫేర్ జిల్లా చైర్మన్ ప్రేమ్ చంద్ మునోత్, జస్మత్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు తెలంగాణ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహాశివరాత్రి పరమ శివుడికి ఇష్టమైన రోజు అని,ఈ పండుగ నాడు భక్తజనకోటి చేసే పూజలు,భజనలు,శివనామ స్మరణలతో శివాలయాలు మార్మోగుతాయని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భక్తులు లింగాభిషేకం, శివపంచాక్షరీ, అభిషేకాలు జరిపిస్తుంటారని, ఉపవాసాలు ఉంటూ జాగరణ చేస్తారన్నారు.శివ పార్వతుల కల్యాణం జరిగే పరమ పవిత్రమైన రోజు అని చెప్పారు.చీకట్లు తొలగించి వెలుగులు నింపే పర్వదినంగా శివయ్య అనుగ్రహం పొందేందుకు భక్తులు ఈ పండుగను జరుపుకుంటారని ఎంపీ రవిచంద్ర వివరించారు. హరహర మహాదేవ,హరహర శంభోశంకర,ఓం నమః శివాయ అని జపిస్తూ ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు పొందుదామన్నారు.తెలంగాణ రాష్ట్రం, ప్రజలు పాడి పంటలు,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించాల్సిందిగా భోళాశంకరుడిని ఎంపీ వద్దిరాజు ప్రార్థించారు.

## పోలీసుల నిర్బంధంలో 9 మంది జర్నలిస్టులు

### రాత్రి 12 గంటలకు విడుదల



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఇటీవల మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఎన్కౌంటర్లో మృతి చెందిన మడివి హిడ్మా అతని భార్య రాజే సంస్మరణ సభ శుక్రవారం చత్తీస్గడ్ రాష్ట్రం పువర్తి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ సంస్కరణ సభను కవరేజ్ చేద్దామని హైదరాబాదు నుండి సుమారు 9 మంది జర్నలిస్టులు పువర్తి గ్రామం శుక్రవారం చేరుకున్నారు. ఇంతలో భద్రత దళాలు జర్నలిస్టుల వద్దకు చేరి కవరేజ్ ని అడ్డుకున్నారు. అలాగే వారి వద్దనున్న మొబైల్స్ స్వాధీనం చేసుకొని వాటిలో ఉన్న విలువైన ఫోటోలను, డాటలను డిలీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రం మినిస్టర్ సీతక్కములుగు పోలీస్ సూపర్నెంట్ లచే ఫోన్లు చేయించినా విడిచిపెట్టలేదు. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని సుమారు 90 మంది గిరిజన బంధువులను పోలీసులు విడిచి పెట్టకుండా, పువర్తి నుండి సుకుమా పోలీస్ కమిషనర్ కార్యాలయానికి తీసుకువెళ్లి అన్ని వివరాలు సేకరించుకొని ఏ విదమైన ఇబ్బందులు చేయకుండా రాత్రి సుమారు 12 గంటలకు కి విడిచిపెట్టారు. ఆచటి నుండి రాత్రికి రాత్రే భద్రాచలం చేరుకొని తెల్లవారిన తర్వాత హైదరాబాద్ చేరుకున్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనైతిక రాజకీయాలపై ప్రజలు పోరాడాలి..

### ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ : ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తాంద్ర కుమార్ 4వ వర్ధంతి సందర్భంగా "రాజకీయాలు ప్రజల- కర్తవ్యం" అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు మియాపూర్ లో నిర్వహించిన కార్యక్రమాలలో ముందుగా మియాపూర్ క్రాస్ రోడ్డు వద్ద తాంద్ర కుమార్ భారీ స్తూపం వద్ద నివాళులర్పించి ర్యాలీగా వచ్చి ముజాఫర్ అహ్మద్ నగర్ గల ఆఫీస్ వద్ద సభ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ తాంద్ర కుమార్ చిత్రపటానికి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలక పార్టీల అనైతిక రాజకీయాల పై ప్రజలు పోరాడాలని,ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.




మూడోసారి అధికారంలో ఉన్న బిజెపి పార్టీ తమ తప్పుడు విధానాలను కప్పించుకోవడానికి సామ్రాజ్యవాది ట్రంపు ఆంక్షలకు తలోగ్గి మన దేశాన్ని పాలిస్తున్నారని ఆరోపించారు. తన మనువాద పాలనలో స్త్రీలను,గిరిజనులను, దళితులను అలాగే మైనార్టీ మతాలను ఆనిచివేసే దుర్మార్గపు పాలన కొనసాగిస్తుందని అన్నారు. అలాగే బిజెపి యొక్క ఆనైతిక రాజకియాలకు స్వతంత్ర సంస్థలైన ఎలక్షన్ కమిషన్, సిబిఐ ఈడి చివరికి న్యాయవ్యవస్థ కూడా వారి పాలనకు తలోగ్గి ఉండే విధంగా బిజెపి వ్యవహరిస్తుందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో భారతదేశ ప్రజల ఆర్థిక స్థితిగతులు రాజకీయ వ్యవస్థ విచ్ఛిన్నమవుతున్న బిజెపి యొక్క అనైతిక రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని అన్నారు. అలాంటి నైతిక రాజకీయాలకు వ్యతిరేకంగా అమరజీవి కామ్రేడ్ తాంద్ర కుమార్ పాలక దోపిడి వర్గ పార్టీలతో పోరాటాలు నిర్వహించారని అలాగే కూడు గూడు విద్య వైద్యం ప్రజలకు అందాలని చివరి వరకు తాంద్ర కుమార్ ప్రజా చైతన్య పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. కామ్రేడ్ తాంద్ర కుమార్ ఆశయాలకు అనుకూలంగా ఈ దేశంలో రాష్ట్రంలో కమ్యూనిస్టుల ఐక్యత సామాజిక న్యాయ చైతన్యాన్ని ప్రజల్లో తీసుకెళుతున్నామని ఆ దిశగా కామ్రేడ్ తాంద్ర కుమార్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలు కలిసి వచ్చి పాలకవర్గాల ప్రజావ్యతిరేక విధానంపై పోరాడాలని పిలుపునిచ్చారు. తాంద్ర కుమార్ స్ఫూర్తితో రాజకీయ విలువలకై ప్రజల కర్తవ్యం పెరగాలి

### ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ..

తాంద్ర కుమార్ పోరాట స్ఫూర్తితో రాజకీయ విలువలకై ప్రజల కర్తవ్యం పెరగాలని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్ల ఉపేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఆయా దోపిడి వర్గ అవకాశవాద రాజకీయ పార్టీ లు ప్రజలకు అనేక వాగ్దానాలు చెప్పి స్వచ్ఛమైన రాజకీయ విలువలను కలుషితం చేస్తున్నారని దానివలన ప్రజలు అనేక ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలను ఇప్పటికే ఎదుర్కొంటున్నారని చివరికి ఈ తరంలో రాజకీయాలు అంటేనే విలువ లేని పరిస్థితికి దిగజార్చారని అన్నారు. ఓ పక్క వారు ఎన్నికల్లో ఇస్తున్న వాగ్దానాలకు గెలిచినంక ప్రజలకు చేస్తున్న సేవ అభివృద్ధి కార్యక్రమాలలో పొంతలేని విధంగా ఉన్నారని ఆరోపించారు. కేంద్రంలో రాష్ట్రంలో పాలించే పాలక దోపిడి వర్గగా పార్టీలు కార్పొరేట్ పెట్టుబడిదారులకు దేశాన్ని రాష్ట్రాన్ని ప్రజల ఆర్థిక రాజకీయ విలువలను అంటగట్టారని అన్నారు. అమరజీవి కామ్రేడ్ తాంద్ర కుమార్ గారు జరిపిన భూ పోరాటం ఆర్థిక సామాజిక పోరాటాల వలన ఎంతోమందికి నిలువ నీడ దక్కిందని ప్రభుత్వ భూములు రక్షించబడ్డాయని వాటికి చట్టబద్ధత చేయబడాలని అనేక పోరాటాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. కామ్రేడ్ తాంద్ర కుమార్ చేపట్టిన అలుపెరగని పోరాటాలకు రాజకీయ విలువలను కొంచమైన కాపాడబడ్డాయని ఆ కర్తవ్యం ఇప్పుడు ప్రజల మీద ఉందని విలువలు లేని రాజకీయాల శుద్ధి చేయవలసిన తక్షణ కర్తవ్యం ప్రజల మీద ఉందని ఆ ప్రజాచైతన్యమే కామ్రేడ్ తాంద్ర కుమార్ కి నివాళులర్పించడమే నని అన్నారు. ఎంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన యం సి పి ఐ (యు)కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, వి తుకారం నాయక్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, తాంద్ర కళావతి, పుష్ప, కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి, యల్ రాజు,సభ్యులు యం యాదగిరి,కన్నా శ్రీనివాస్, మధుసూదన్, లక్ష్మణ్ రంగా స్వామి,శ్యామ్ సుందర్, విమల,శేరిలింగంపల్లి వామపక్ష నాయకులు, సిపిఎం, కె క్రిష్ణ, సిపిఐ చందు యాదవ్,మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు శివాని, జి లలిత, ఎం డి సుల్తానా బేగం, దొడ్డిరేణుక గూడ లావణ్య, బి అరుణ, డి నర్సింహా,వి అనిత, నాగభూషణం, యం రాణి, శ్రీనివాస్ భూసాని రవి .యం వై కుమార్ .. తదితరులు పాల్గొని ప్రసంగించి ఘనంగా నివాళులర్పించారు.

# సింగరేణి డాకర్ల నిర్లక్ష్యం ఖరీదు

### యువకుడు నవీన్ ప్రాణం బలి
### అంబులెన్స్ లో ఎస్కార్ట్ లేకుండా
### హైదరాబాద్ కు రిఫర్
### ఊపిరాడక మార్గమధ్యంలోనే ప్రాణంవదిలిన వైనం
### సింగరేణి వైద్యం గొప్పలు ప్రచారానికే పరిమితం



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం సింగరేణి ప్రదార ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా సింగరేణి ఉద్యోగి కుమారుడి ప్రాణం బలి అయింది. సింగరేణి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నామని ఎమర్జెన్సీ కేసులను సైతం హైదరాబాదులోని పెద్ద ఆసుపత్రుల్లో ఆధునిక చికిత్సలు అందిస్తున్నట్లు యాజమాన్యం ప్రచారం చేయడం తప్ప కార్య రూపంలో శూన్యంగా కనిపిస్తుంది.



కొత్తగూడెం 5 షాఫ్ట్ లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగి బాల నాగేశ్వరరావు కుమారుడు నవీన్ (29) స్థానిక వైద్యుల నిర్లక్ష్యం కారణంగా శనివారం మరణించాడని ఆరోపణలు వస్తున్నాయి. మూడేళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నవీన్ ను తల్లిదండ్రులు కంటికి రెప్పలా చూసుకుంటూ తనయుణ్ణి కాపాడుకునేందుకు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. సింగరేణి అందిస్తున్న వైద్యంపై భరోసాతో డాక్టర్ల ప్రతి సూచనలు పాటిస్తూ వస్తున్న ఆ కుటుంబానికి వైద్యుల నిలువెత్తు నిర్లక్ష్యం శరాఘాతంగా మారింది. నవీన్ ప్రాణాలు కోల్పోవడంతో తీవ్ర కడుపుకోతకు గురైన ఆ కుటుంబంతో పాటు ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సింగరేణి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. నవీన్ ఆరోగ్యం చేనుంచటంతో ఇక్కడి ప్రధాని ఆసుపత్రి నుంచి హైదరాబాద్ లో చికిత్స కోసం రిఫర్ చేశారు. ఆస్పత్రికి చెందిన అంబులెన్స్ లో తరలిస్తున్న క్రమంలో ఖమ్మం సమీపంలోని పల్లిపాడు వద్ద ఊపిరి ఆడక అంబులెన్స్ లోనే నవీన్ చాలా విషాదంగా మృతి చెందాడు. అత్యవసర పరిస్థితి ఉందని వైద్యులకు తెలిసినప్పటికీ ఆక్సిజన్ ఆపరేటర్స్ ఏర్పాటు చేయలేకపోయారు. దానికి తోడు అంబులెన్స్ లో ఏసీ కూడా పని చేయడం లేదని విమర్శలు. అసలే తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న నవీన్ వెంట కనీసం ఒక వైద్య చికిత్సలో తర్ఫీదు ఉన్న ఎస్కార్ట్ ను పంపించాల్సి ఉంది. బీటెక్ చదువుకున్న నవీన్ కు ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నట్లు తెలుస్తోంది. దానికి తోడు బోన్ క్యాన్సర్ కూడా సంక్రమించినట్లు తెలిసింది. ఇతనికి కీమో చికిత్సలు కూడా పూర్తిస్థాయిలో అందాయి. ఎంతో కొంత కోరుకుంటున్నా దశలో హైదరాబాద్ వైద్యుల సూచన మేరకు హ్యూమానిటీ ఇంజక్షన్లు ఇవ్వాల్సిందిగా సింగరేణి వైద్యులకు సూచనలు చేసారని అయినప్పటికీ నిర్లక్ష్యం చేశారని సచేమీరా ఆ ఇంజక్షన్లు చేయమని వైద్యులు తిరస్కరించినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొడుకును ఎంతో గారాబంగా చూసుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలలుగన్న తల్లిదండ్రుల ఆశలను సింగరేణి వైద్యులు తమ నిర్లక్ష్యంతో కడుపుకోతను మిగుల్చారని విమర్శలు వస్తున్నాయి. మూడేళ్లుగా చికిత్స తీసుకుంటున్న నవీన్ ఎంతో కొంత కోరుకుంటున్నారని తల్లిదండ్రులు చెప్తున్నారు. ఇలాంటి క్రిటికల్ కేసుల విషయంలో అంబులెన్స్ ఏర్పటు శాస్త్రీయంగా ఏర్పాటు చేయాల్సి ఉండగా చాలా నిర్లక్ష్యం చేశారని దీంతో యువకుడి ప్రాణాలు కోల్పోయాడని గుర్తింపు సంఘం నాయకులు వంగ వెంకట్ హుమాయున్ ఆరోపిస్తున్నారు. యువకుడి శవంతో సింగరేణి ఆసుపత్రి వద్ద నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో వీరు మద్దతుగా నిలబడ్డారు. ఎమర్జెన్సీ కేసు విషయంలో అంబులెన్స్ లో సి ఆర్ పి తో పాటు ఆక్సిజన్ ఆన్ చేసి ఉంచాలని ఒక తర్ఫీదు పొందిన సిబ్బంది ఎస్కార్ట్ గా పంపించాల్సి ఉంటుందని నాయకులు వెల్లడిస్తున్నారు. స్థానిక వైద్యులు ఇవేమీ పట్టించుకోకుండా ఘోరమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని అందుకే యువకుడు నవీన్ ప్రాణాలు కోల్పోయాడని ఆరోపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో లో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్,బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,కేంద్ర కౌన్సిల్ సభ్యులు హుమాయూన్,రాము,రాజేశ్వరరావు,నరేష్,మురళి,రవీందర్, శ్యామ్,పల్నాటి ప్రశాంత్, నాగయ్య,నితిన్,క్రిస్టఫర్,ఎర్రగాని కృష్ణ,ఓం,వాసు,మడిపల్లి శ్రీనివాస్ తాతిదారులు పాల్గొన్నారు.


## జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి తుమ్మల

### సీఎం రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలియజేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. గెలుపే లక్ష్యంగా ఎన్నికలలో శ్రమించిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు తుమ్మల తన అభినందనలు తెలిపారు. ప్రజా పాలనకు ప్రజలు త సంపూర్ణ మద్దతును ప్రకటించారని, ప్రభుత్వంపై నమ్మకం, విశ్వాసం ఉంచి ప్రజలు కాంగ్రెస్కు బ్రహ్మరథం పట్టారని మంత్రి తుమ్మల తెలిపారు . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మెజారిటీ మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల అభినందనలు తెలియజేశారు.

## కమ్మ మహాజన సంఘం కో-ఆప్షన్ సభ్యుడిగా బత్తినేని ప్రకాష్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సేవా కార్యక్రమాలను విస్తరించాలనే లక్ష్యంతో కమ్మ మహాజన సంఘం కమిటీ బత్తినేని ప్రకాష్ను కో-ఆప్షన్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయన అనుభవం సంఘానికి తోడ్పడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. స్వర్ణభారతి కళ్యాణ మండపంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ బత్తినేని ప్రకాష్తో ప్రమాణ స్వీకారం చేయించారు. బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రకాష్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి చావా రాము, ఉపాధ్యక్షులు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, బండి రవికుమార్, తాళ్లూరి మురళీకృష్ణ పాల్గొని అభినందనలు తెలిపారు. సంఘం ఐక్యతతో ముందుకు సాగి సమాజానికి మరింత సేవలు అందించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## పుల్వామ అమరవీరులకు కొవత్తుల ర్యాలీ



గజ్వేల్ నియోజకవర్గం 14 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో 2019 న జమ్మూ కాశ్మీర్లోని పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలర్పించిన వీర జవాన్లను స్మరించుకుంటూ అక్కారం గ్రామ సర్పంచ్ గౌలికారి శ్రీవాణి హనుమంతు, గ్రామ పెద్ద బుడిగే కనకయ్య ఆధ్వర్యంలో కాగడాలు, కోవత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో మన దేశం కోసం ప్రాణాలర్పించిన 40 మంది సీఆర్పీఎఫ్ వీర జవాన్ల త్యాగాన్ని స్మరించుకోవడానికి ఈరోజు అక్కారం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహిస్తున్నామని, ఆ వీరుల రక్తతర్పణం వృథా పోలేదని, అది మన దేశ రక్షణ సంకల్పాన్ని మరింత బలపరిచిందని పేర్కొన్నారు. మనమంతా ప్రశాంతంగా ఉన్నామంటే దానికి కారణం సరిహద్దుల్లో కాపలా కాసే మన జవాన్లేనని, ఈ కాగడాల వెలుగులో ఆ అమరవీరులకు మన ఘన నివాళులు అర్పించడానికి గర్వంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కారం గ్రామ సర్పంచ్ గౌలికారి శ్రీవాణి హనుమంతు, బుడిగే యాదగిరి, రాజు యాదవ్, వెంకటేష్ యాదవ్, బుడిగే స్వామి, బుడిగే కనకయ్య, లక్ష్మణ్, రాకేష్, అక్కారం యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎక్స్‌లో ఐ అండ్ పిఆర్ ఖాతాకు 70 వేల ఫాలోవర్స్

### రెగ్యులర్ అప్డేట్స్‌తో సోషల్ మీడియాలో విశేష ఆదరణ




హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్ర సమాచార, ప్రజాసంబంధాల శాఖ (ఐ అండ్ పిఆర్) సోషల్ మీడియా ఖాతాలకు ప్రజల ఆదరణ రోజురోజుకీ పెరుగుతోంది. ఎక్స్ ( ట్విట్టర్) వేదికలో ఐ అండ్ పిఆర్ అధికారిక ఖాతా 70 వేల ఫాలోవర్స్ మైలురాయిని అధిగమించింది. ఇటీవలే ఐ అండ్ పిఆర్ డిజిటల్ మీడియా బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించింది.







సోషల్ మీడియా వేదికలలో సమయానుకూలంగా సమాచారాన్ని అందిస్తున్నారు. ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వేదికల ద్వారా ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు, కీలక నిర్ణయాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో నిరంతరం పోస్టు చేస్తున్నారు. ఈ క్రమంలో వేల సంఖ్యలో కొత్త ఫాలోవర్స్ ఖాతాలకు చేరడంతో సోషల్ మీడియాలో ఐ అండ్ పిఆర్ ఖాతాల ప్రాచుర్యం మరింతగా పెరిగింది. ఐ అండ్ పిఆర్ సోషల్ మీడియాలో క్రియాశీలకంగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని సోషల్ మీడియాలో అప్డేట్ చేయడం పట్ల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## జాతరకు బస్సులను ఏర్పాటు చేసిన అధికారులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ప్రసిద్ధి చెందిన కూడలి తీర్థాల జాతర శోభాయమానంగా ప్రారంభమైంది. ఈ జాతరను ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, సీఐ గౌతమి, ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు రామారావు శనివారం ఘనంగా ప్రారంభించారు. జాతర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, గ్రామ పెద్దలు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి జాతర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీఐ గౌతమి మాట్లాడుతూ జాతర సందర్భంగా భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేశామని, ప్రజలు సహకరించాలని కోరారు. ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు రామారావు జాతర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జాతర సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.




## మెతుకుఆనంద్ అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారు

### అర్ధ సుధాకర్ రెడ్డి




నేటి శుభోదయ వికారాబాద్ 14 ఫిబ్రవరి : వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్ నాయకుడు అర్ధ సుధాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్‌పై అర్థంలేని ఆరోపణలు చేస్తే సహించబోమని ఆయన స్పష్టం చేశారు. గతంలో తెరాస (ప్రస్తుత బీఆర్ఎస్) ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ నాయకులపై రాజకీయ కక్షసాధింపు చర్యలతో కేసులు మోపారని, ఆ కేసులను ఇప్పటికీ ఎదుర్కొంటున్నామని తెలిపారు. తనపై మరియు కిసాన్ నాయక్‌పై కూడా కేసులు నమోదు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఎవరిపై రాజకీయ ప్రతీకారంతో కేసులు పెట్టలేదని, తమ ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు దూరంగా ఉందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కోసం తాను హంగర్ స్ట్రైక్ కూడా చేశానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే వ్యక్తినని తెలిపారు. హైదరాబాద్ రోడ్‌ను నాలుగు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేసే పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. తెరాస పాలనలో వికారాబాద్ జిల్లాకు గణనీయమైన అభివృద్ధి జరగలేదని ప్రశ్నిస్తూ, వారు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు వివరించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఫౌండేషన్‌లు వేసినట్టు తెలిపారు. సుమారు 270 కోట్ల రూపాయల నిధులు సిద్ధంగా ఉన్నాయని, వాటిని భారీ స్థాయిలో అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తామని వెల్లడించారు. ఈ ప్రెస్ మీట్‌లో మహిపాల్ రెడ్డి, కిషన్ నాయక్, చిగుళ్ళపల్లి రమేష్ హీరేకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన బిజెపి పార్టీకి కృతజ్ఞతలు

### రుచిత సాయిచరణ్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 14 ఫిబ్రవరి: వికారాబాద్ మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ రుచిత సాయిచరణ్ రెడ్డి తన విజయంపై స్పందిస్తూ, ఈ గెలుపు తన వ్యక్తిగత విజయం కాదని, వార్డు ప్రజల విజయం అని స్పష్టం చేశారు. తనపై విశ్వాసం ఉంచి ఆశీర్వదించిన ప్రతి ఓటరికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనకు ఇచ్చిన ఈ బాధ్యతను గౌరవంగా భావిస్తూ, వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. భారతీయ జనతా పార్టీ తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించినందుకు పార్టీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సమయంలో తనకు అండగా నిలబడి, ప్రచారంలో పాల్గొని సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 24వ వార్డులో ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను దగ్గరుండి తెలుసుకుని, వెంటనే పరిష్కారం చూపేందుకు కట్టుబడి ఉంటానని ఆమె పేర్కొన్నారు. తాను ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, వార్డులో ఏ సమస్య ఉన్నా నిస్సంకోచంగా తెలియజేయాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శకంగా పనిచేసి, 24వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె స్పష్టం చేశారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలా పై శ్రీశైల మల్లన్న ఆశీస్సుల కోసమే శ్రీశైలం పాదయాత్ర

### - నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి



నంద్యాల జిల్లా శ్రీశైలం :నేటి శుభోదయ నంద్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 2026 న్యూస్ : కేంద్ర ప్రభుత్వంలోని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై నంద్యాల జిల్లా ప్రజలపై శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల దీవెనలు ఆశీస్సుల కోసం దట్టమైన పులుల ఆవాసమైన అభయారణంలో కాలినడకన 42 కిలోమీటర్ల దూరంలోని శ్రీశైలం పాదయాత్ర చేస్తున్నానని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు.. శనివారం నంద్యాల జిల్లా శ్రీశైల నియోజకవర్గం ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామం నుంచి మల్లేశ్వర స్వామికి పూజలు చేసి నల్లమల అభయారణం గుండా కాలినడక మొదలుపెట్టారు ఈ సందర్భంగా. గోశాయి కట్ట అంజనేయ స్వామి ని దర్శించుకొని. పాదయాత్ర మొదలు పెట్టారు. ఫిబ్రవరి 11 వ తేదీన శ్రీశైలం లో జరిగిన ఘటన గురించి తెలుసు కొని ఎటువంటి అవంచానియ మైన ఘటనలు జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

# విలేకరులకు 'చైతన్య జ్యోతి' ఆర్థిక భరోసా..

### గోళ్ళ రాజేష్ ఆర్థిక సహకారంతో పంపిణీ.. 60 మంది విలేఖరులకు ఒక్కొక్కరికి 3వేల చొప్పున పంపిణీ.. ఏపీయుడబ్ల్యూజె అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ బాషా, కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య..



నంద్యాల జిల్లా ప్రతినిధి ఫిబవరి 14 నంద్యాల : నంద్యాల నియోజకవర్గ విలేకరుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని 'చైతన్య



జ్యోతి' పేరుతో ప్రత్యేక ఆర్థిక సహాయ పథకాన్ని నంద్యాల వాసి, ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్ ఆర్థిక సహకారంతో శనివారం పలువురు విలేకరులకు చెక్కులను పంపిణీ చేశారు. నంద్యాల పట్టణం శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ భాషా, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గోళ్ళ రాజేష్ కార్యక్రమాల సమన్వయకర్త, నంద్యాల పట్టణ ఏపీయుడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు నూర్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ గోళ్ళ రాజేష్ గత కొన్ని నెలలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని కొనియాడారు.నంద్యాల వాసిగా నంద్యాల పట్టణ ప్రజల మీద ప్రేమతో ఆయన స్థానికంగా లేకున్నా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. తమ కళాశాలలోనే బీకాం చదివిన గోళ్ళ రాజేష్ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం తమ కళాశాలకే గర్వకారణమన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ విలేకరులను గుర్తించిన గోళ్ల రాజేష్ కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. రాజకీయ నాయకులు కేవలం విలేకరులను వాడుకొని వదిలేస్తున్నారని, అటువంటిది వారి యొక్క సేవలను గుర్తించి వారికి తన వంతుగా ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చొప్పున మొదటి విడతగా 50 మందికి అందజేయడం శుభపరిణామమని, అందుకు విలేకరుల తరఫున, యూనియన్ తరపున గోళ్ల రాజేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి ఉస్మాన్ బాషా మాట్లాడుతూ నంద్యాలలో గత కొన్ని నెలలుగా పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ కౌలు రైతులకు అయితేనేమి, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 2000 రూపాయలు చొప్పున అయితేనేమి, అలాగే నిరుద్యోగ భృతి కింద నిరుద్యోగ యువతకు ఒక్కొక్కరికి 2000 చొప్పున కొన్ని లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసిన గోళ్ళ రాజేష్ కు నంద్యాల ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రస్తుత సమాజంలో విలేకరులను గుర్తించి వారికి ఎటువంటి ఆదాయ వనరులు ఉండవనే సత్ సంకల్పంతో విలేకరులను ఆదుకోవడం ఆయన మంచి మనసుకు నిదర్శనమని కొనియాడారు. జర్నలిస్టు సోదరులను ఆదుకున్న వ్యక్తిగా జర్నలిస్టులందరూ ఆయనకు మద్దతివ్వాలని పేర్కొన్నారు. గోళ్ళ రాజేష్ కార్యక్రమాల సమన్వయకర్త, నంద్యాల పట్టణ ఏపీయుడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు నూర్ బాషా మాట్లాడుతూ గోళ్ళ రాజేష్ స్థానికంగా లేకున్నా తన ద్వారా ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు చేయడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ప్రతిరోజు కొన్ని వందల మందికి రూపాయికే రెండు పుల్కాలు, కర్రీ, వెజిటబుల్ పలావ్, కర్రి, రొట్టె, పప్పును అందజేస్తున్నామని, గత రెండు నెలలుగా ఇది నిరంతరాయం కొనసాగుతుందని, పేదల ఆకలి తీర్చే ఆపద్బాంధవునిగా గోళ్ళ రాజేష్ ను కొనియాడారు. పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు, జర్నలిస్ట్ రఫీ మాట్లాడుతూ కొందరు విలేకరులు సోషల్ మీడియాలో సేవా కార్యక్రమాలపై తప్పుడు రాతలు రాసారని, అటువంటి వారు వారి ఆత్మసాక్షిని ప్రశ్నించుకోవాలని హితవు పలికారు. ఇక్కడ సేవా కార్యక్రమాలన్నీ పారదర్శకంగా జరుగుతున్నాయని, చెక్కుల రూపంలో అందజేస్తున్నారని, అటువంటిది ఎలా విమర్శిస్తారని ప్రశ్నించారు. తప్పుడు వార్తలు రాస్తే వారికి భవిష్యత్తు ఉండదని ఆయన హెచ్చరించారు. మరో జర్నలిస్ట్ నాగేంద్ర మాట్లాడుతూ పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేస్తున్న గోళ్ళ రాజేష్ జర్నలిస్టులను కూడా గుర్తించడం అభినందనీయమని, వీలైతే ఆయనకు సహకారం అందించాలి గాని తప్పుడు వార్తలతో, తప్పుడు కథనాలతో ప్రజల్లో గందరగోళం సృష్టించడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. విలేకరులను గుర్తించి తన వంతుగా మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వడం గొప్ప విషయమని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులను గుర్తించడం, అలాగే వారికి ప్రతినెలా తన వంతు సహాయంగా మూడు వేల రూపాయలు అందించడం ఆయన దాతృత్వానికి నిదర్శనమని కొనియాడారు. అనంతరం విలేఖరులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# భారత జవాన్లకు సలాం

### సందేశ్ ఆతే హై సందేశపు లేఖలతో ఆత్మీయతను పంచుదాం

### తెలుగు రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో ఆర్మీ వైద్యశాలలు, పాఠశాలలు నెలకొల్పాలి

### విద్యార్థులతో మాజీ మిసెస్ ఇండియా రన్నరప్ డాక్టర్ మహమ్మద్ ఫర్హా





ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి భారత సరిహద్దుల్లో శత్రు దేశాలతో వీరోచిత పోరాటాలు చేస్తూ మనమంతా హాయిగా నిద్రించేలా




కృషిచేస్తున్న భారత జవాన్లకు సందేశం ఆతే హై అనే నినాదంతో భారతదేశ వ్యాప్తంగా గల పాఠశాలల విద్యార్థులు తమ చేతి రాతలతో లేఖలను రాసి వారిలో ఆత్మీయతను పంచుతూ.. భారత జవాన్లకు అభివందనం చేద్దామని మాజీ మిస్సెస్ ఇండియా రన్నరప్ హైకోర్టు న్యాయవాది, డాక్టర్ మహమ్మద్ ఫర్హా అన్నారు.. ఖమ్మంలో పలు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో భారత సైనికుల వీరోచిత పోరాటాలు, వారి త్యాగాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అవేర్నెస్ చేస్తూ లేఖలను స్వయంగా రాసి భారత జవాన్లకు తమ సలాం అంటూ... ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు.. సందేశ్ ఆతే హై.. అనే సందేశపు లేఖలతో వారిలో ఆత్మీయత, మానసిక స్థైర్యాన్ని నిపుదాం అని ఆమె పిలుపు నిచ్చారు. మన భారత జవానులు సరిహద్దులో మన దేశ రక్షణకోసం తమ శక్తిని వొడ్డి మానసిక సంఘర్షణ, అనేక ఒత్తిడిలతో నిరంతర అనేక సవాళ్లను ఎదుర్కొంటూ.. మన భారత సైనికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మన దేశాన్ని కాపాడు తున్నారని ఆమె అన్నారు. సరిహద్దు భద్రత అంశంలో జమ్మూ కాశ్మీర్ నుండి ఈశాన్య రాష్ట్రాల వరకు దేశ సరిహద్దులను శత్రువుల చొరబాట్ల నుండి కాపాడుతూ.. , తీవ్రవాద వ్యతిరేక చర్యలపై కూడా ఉక్కుపాదం మోపుతూ.. ఉగ్రవాద కార్యకలాపాలను అణచి వేయడంలో మన భారత సైనికుల పాత్ర అనిర్వచనీయమని ఆమె అన్నారు. విపత్తు నిర్వహణ వరదలు, భూకంపాలు, కొండచరియలు విరిగిపడటం వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా ప్రజలను రక్షించడం.శాంతి పరిరక్షణ, దేశ సరిహద్దుల్లో శాంతి భద్రతనునెలకొల్పడం. సహాయక చర్యలు: మారుమూల ప్రాంతాల్లో వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం. సైనికుల పాత్ర అభినందనీయం అని అన్నారు. సియాచిన్ వంటి అత్యంత శీతల ప్రాంతాలు, రాజస్థాన్ ఎడారిలో తీవ్ర ఉష్ణంలో విధులు నిర్వహించడం హర్షణీయమన్నారు. సుదీర్ఘకాలం తమ కుటుంబానికి దూరంగా ఉంటూ..మనదేశాన్ని కాపాడుతున్న రియల్ హీరోలు వీరే అని ఆమె కితాబునిచ్చారు. మన భారత సైనికులు ఎదుర్కొనే సవాళ్లకు మన మంతా సెల్యూట్ సలాం పేరుతో సందేశ్ పంపుదామని ఆమె అన్నారు. సైనికులు పర్యావరణ అనుకూలత, ఒంటరితనం, బెదిరింపులు వంటి వివిధ సవాళ్లను ఎదుర్కొంటారని, వారి విధుల్లో దృష్టి కేంద్రీకరించి, స్థితిస్థాపకంగా ప్రభావవంత... సైనికుడిగా ఉండటం అంటే ఏమిటి? తరచుగా స్టేషన్ మార్పులు,






సుదీర్ఘకాలం కుటుంబాలకు, పర్వదినోత్సవాలకు దూరంగా ఉంటూ.. మన దేశ రక్షణకోసం, మన భవిష్యత్ తమ నిద్రహారాలు మానుకుని మనమశీతా మన నివాసాలలో గల ఫ్యాన్లు, కూలర్లు, ఏసిలలో హాయిగా శయనంను పొందుతున్నామని ఆమె అన్నారు. భారత జవాన్లకు తాత్కాలిక మానసిక ఉపశమనమును కలిగించేందుకు సందేశ్ ఆతే హై అనే నిర్వచనంతో భారత సరిహద్దులో మన దేశ రక్షణకోసం పహరా కాస్తున్న భారత జవాన్లకు మన లేఖలు వారిలో ఆత్మీయ స్థైర్యాన్ని నింపేవిధంగా దోహదపడతాయని ఆమె అన్నారు.. మన భారత సైనికులు పర్యావరణాన్ని బట్టి అనేక ఇబ్బందులను ఎదుర్కోశీటూ మనకోసం, మన భావితరాల కోసం వారి త్యాగాలు, వారి అకుంఠిత దీక్ష, పట్టుదల , విధి నిర్వహణలో విరామమెరుగని భారత యోధుల ధైర్య సాహసాలను నేటి విద్యార్థులు సామాజిక మాధ్యమాలు, పాఠ్యాంశాల ద్వారా గైకొని వాటిలో స్ఫూర్తిని నింపాలని ఆమె కోరారు.. వారు అనేక అసాధారణ సవాళ్లు, శారీరక ప్రమాదాలను ఎదుర్కొంటూ...తరచుగా యుద్ధశీలో భారత దేశ రక్షణ కోసమే విధులు నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి జీత భత్యాలు 25% పెంచాలని ఆమె కేంద్రప్రభుత్వాన్ని కోరారు. అన్ని జిల్లాలో పూర్తిస్థాయిలలో ఆర్మీ వైద్య శాఖలు, ఆర్మీ ప్రభుత్వ పాఠశాలలను ప్రత్యేకంగా నెలకొల్పి ఆర్మీ ప్రత్యేక దినోత్సవాలలో భారత దేశ వ్యాప్తంగా వర్చువల్ గా ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని అనే విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మం నగరంలో ఘనంగా వికాస్ పాఠశాల వార్షికోత్సవం






ఖమ్మం, నేటి శుభోదయ ::: ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు, ఖమ్మం జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ గారు, మువ్వ శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ముఖ్యమైనవని, ఇటువంటి వేడుకలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.






వార్షిక సంవత్సరం పూర్తిచేసుకున్న విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థ యాజమాన్యం విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల వారు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వారిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవలకు సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో

# పలు ఆలయాలు ముస్తాబు



నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ) ఫిబ్రవరి 14.: భీమ్ గల్, శివరాత్రి ఉత్సవలకు పట్టణకేంద్రంలోని పలు శైవ క్షేత్రాలు ముస్తాబు చేయడం జరిగింది. ఉత్సవలను వైభవంగా నిర్వహించేందుకు సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పట్లు చేస్తున్నరు. అగ్ని గుండం కొరకు భూమి పూజ చేయడం జరిగింది. శివుడు తన దివ్య తాండవం చేసిన రాత్రిగా శివరాత్రిని భక్తులు జరుపుకుంటరు. ఉపవాసాలు, జాగరణ, శివలింగ అభిషేకలు, శివ, పార్వతుల కళ్యాణం భక్తులకు కనువిందు చేస్తాయి. చీకటిపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం విజయనికి ప్రతీకగా శివుని ఆరాధన సాగుతుంది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పతాని క్రిష్ణ, ఉపాధ్యక్షుడు రఘు,కోశాధికరి భుమేష్, రైటర్ రాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కంపెనీకి తాళం వేసి కార్మికుల నిరసన




నిజామాబాద్ జిల్లా భీమ్ గల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ) ఫిబ్రవరి 14.: భీమ్ గల్ మండలం బాబానగర్ గ్రామంలోని బీడీ కంపనీకి తాళం వేసి కార్మికులు నిరసన తెలిపారు. యాజమాన్యం చేస్తున్న అన్యాయం, శ్రమ దోపిడీని తట్టుకోలేక కార్మికులు, టేకేదారులు సంస్థను వీడి వేరే సంస్థలోకి వెళ్ళిపోతునట్లు చెప్పారు. కార్మికులకు డబ్బులు చెల్లించాలని కంపనీ ఎదుట ధర్నా చేపట్టారు.

## మహా శివరాత్రి శుభాకాంక్షలు -శివనీల లక్ష్మణ్



నేటి శుభోదయ వికారాబాద్ 14 వికారాబాద్ : వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం యావాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శివనీల లక్ష్మణ్ గ్రామ ప్రజలకు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహా శివరాత్రి అనేది భక్తి, ఆధ్యాత్మికత మరియు ఆత్మపరిశీలనకు ప్రతీక అని అన్నారు. పరమేశ్వరుడి కృపతో గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. గ్రామ ప్రజలందరూ ఐక్యంగా పండుగను జరుపుకొని, సంప్రదాయాలను కాపాడుతూ భక్తిశ్రద్ధలతో శివారాధన చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా యావాపూర్ గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పుణ్యదినం ప్రతి ఇంటిలో ఆనందం నింపాలని సర్పంచ్ శివనీల లక్ష్మణ్ ఆకాంక్షించారు. ఓం నమః శివాయ!

## మహాశివరాత్రికి అంగరంగ వైభవంగా ముస్తాబైన మహాక్షేత్రం




నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 14.: మహాశివరాత్రి పర్వదినన్ని పురస్కరించుకొని సిరికొండ మండలంలోని దట్టమైన అడవుల్లో వెలిసిన దైవక్షేత్రం అయినటువంటి శ్రీ పర్వత వర్ధిని సహిత లొంక రామ లింగేశ్వర స్వామి మహాక్షేత్రం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ముడు రోజులు పాటు ఉత్సవలు జరుగును అని ఆలయ కమిటీ తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది అని అన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మొదటి రోజున నిర్వహించే స్వామి వారి కల్యాణ మహోత్సవం, అభిషేకలు, నిషిపూజ కార్యక్రమాలు జరుగుతాయి అని తెలిపారు. రెండవ మరియు మూడవ రోజున అభిషేకలు, అన్నపూజ జరుగును. అని తెలిపారు. జాతరకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సిరికొండ నుండి లొంక క్షేత్రం వరకు ప్రత్యేక బస్సులు నడుపుతూన్నట్లు తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమాల మేళవింపుగా బడ్జెట్..

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు/ఢిల్లీ, ఫిబ్రవరి 14: ఏపీ బడ్జెట్ లో విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించటం అభినందనీయం అన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. శనివారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లో 3,32,205 కోట్లతో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2026-27 బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పందించారు. వైసిపి ప్రభుత్వం లో నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అని మాయ కబుర్లు చెబుతూ వారి సంక్షేమ పథకాలన్నీ ఎత్తివేయగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెనుకబడిన వర్గాల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించడం ఆ వర్గాల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోందన్నారు. ముఖ్యంగా బీసీ కాంపోనెంట్ కోసం రికార్డు స్థాయిలో ఏకంగా 51,021 కోట్లు కేటాయించడం అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల సంక్షేమ కేటాయింపులు పెంచటం అన్ని వర్గాల ప్రజలకూ సంతోషకరమైన విషయం అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చుతూ నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం ప్రకటించడం ముఖ్యమంత్రి చంద్రబాబు ధృఢ సంకల్పానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ సొంత ఇంటి కల నిజం చేసే లక్ష్యంతో గృహ నిర్మాణ శాఖకు 6,350 కోట్లు కేటాయించారని, అదే విధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డ రోడ్లు, పోర్టులు, ఎయిర్పోర్టులకు 13,546 కోట్లు కేటాయించడం ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు కల్పనకి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న సంగతి అర్ధమవుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమాల మేళవింపుగా బడ్జెట్ కనిపిస్తోందన్నారు. రాజధాని అమరావతికి 6,000 కోట్లు కేటాయించడం ద్వారా పనులు వేగంగా పూర్తి చేయడానికి వీలవుతుందన్నారు. గత ప్రభుత్వ హయంలో పడకేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులకు 18,224 కోట్లు కేటాయించడం, ప్రత్యేకంగా పోలవరానికి 6,105 కోట్లు కేటాయించడంతో అనుకున్న సమయానికి పనులు పూర్తవుతాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విశ్వాసం వెలిబుచ్చారు. విద్యా, వైద్య రంగాలకు సముచిత కేటాయింపులు చేశారని, వ్యవసాయరంగానికి కేటాయింపులు పెంచడంతోపాటు రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు 30 వేల కోట్ల భారీ నిధులు కేటాయించటం వ్యవసాయ రంగానికి, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. రెవిన్యూ లోటు తగ్గటం, విశాఖ ప్రాంతీయ ఆర్థిక జోన్ కి 28,000 కోట్లు కేటాయించడం, "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" కి అనుగుణంగా పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉండే విధంగా బడ్జెట్ లో చర్యలు చేపట్టడం రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ డ్రైవర్ వీఆర్ మూర్తి గుండెపోటుతో మృతి

కడప/రాజంపేట :పిబ్రవరి 14: రాజంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్ వీఆర్ మూర్తి శనివారం గుండెపోటుతో మృతి చెందారు. డ్యూటీకి వచ్చిన సమయంలో బస్సును అవుట్ చేస్తున్న ఆయనకు గుండె నొప్పి వచ్చింది. తోటి సిబ్బంది వెంటనే ఆయనను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు ఆయన మృతి చెందారని ధృవీకరించారు. సిబ్బంది మరియు తోటి వాహన సిబ్బంది ఈ సంఘటనను గమనించారు. రాష్ట్ర రవాణా అధికారులు ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

# దేశం గర్వించదగ్గ నేత... దామోదరం సంజీవయ్య

### జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు ఘనంగా దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105 జయంతి మహోత్సవం

కడప,ఫిబ్రవరి 14 : దళిత కుటుంబంలో జన్మించి.. ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన దామోదరం సంజీవయ్య యావత్ భారత దేశానికే ఆదర్శం అని జిల్లా రెవెన్యూ అధికారి



విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105 జయంతి వేడుకలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా.. జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు తోపాటు.. ఎస్డీసి వెంకటపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతీ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన నిష్కళంక, నిస్వార్థ, నిరడంబరా నేత దామోదరం సంజీవయ్య అని ప్రశంశించారు. దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఒక దళిత కుటుంబంలో జన్మించి అత్యున్నత పదవులను అధిరోహించడం భారత దేశం మొత్తం గర్వించదగ్గ విషయం అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి మన రాయలసీమ



ప్రాంతంలోని కర్నూలు జిల్లా కేంద్రానికి సమీపంలోని పెద్దపాడు గ్రామంలో 1921 జనవరి 14న జన్మించారన్నారు. అతి చిన్న వయసులో (38 ఏళ్లలో) దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా 1960 జనవరి 11న భాద్యతలు స్వీకరించారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భారత ప్రజాస్వామ్య చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. లక్ష్య సాధనతోనే.. ఉన్నత స్థానాన్ని అధిరోహించగలరని, కులం, మతం, వర్గం ఇవేవీ... ప్రతిభకు ప్రమాణికాలు కావని తెలిపారు. దేశంలోనే వృద్ధులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా కూడా ఆయన ప్రసిద్ధికెక్కారన్నారు. రాష్ట్ర మంత్రిగా ఆయన సుపరిపాలనానుభవాన్ని గుర్తించిన ప్రభుత్వం వివిధ శాఖలకు ఆయనకు మంత్రిగా బాధ్యతలను రెట్టింపు చేసిందన్నారు. ఇలా అంచెలంచెలుగా ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన నాయకుడుగా దామోదరం సంజీవయ్య దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఎస్డీసి వెంకటపతి మాట్లాడుతూ.. మానవ విలువలకు పెద్దపీట వేసిన దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని, ఆయన దళిత.ప్రజల మేల్కొలుపుకు ఆదర్శ మూర్తి అన్నారు. కార్యక్రమంలో ముందుగా.. వేదికను అలంకరించిన




ప్రముఖులు, ప్రత్యేక అతిధులు దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు.



తదనంతరం..జ్యోతి ప్రజ్వలన, ప్రార్ధనా గీతంతో... సభ కొనసాగింది. కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ ఉద్యోగులు, కలెక్టరేట్ సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది, దళిత నాయకులు, పలువురు విద్యార్థులు తదితరులు హాజరైయ్యారు.

## అత్తిరాలలో శ్రీ త్రేతేశ్వర స్వామి ఆలయములో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



రాజంపేట పిబ్రవరి 14: శైవ క్షేత్రాలకు రాజంపేట ప్రసిద్ధి చెందింది. పురాతన చరిత్ర కలిగిన ఎన్నో చారిత్రాత్మక విశేషాలతో కూడిన స్థలాలకు నెలవుగా కూడా విరాజిల్లుతుంది. ఆదివారం మహాశివరాత్రి పురస్కరించుకుని రాజంపేట ప్రాంతంలోని అన్ని శివాలయాలు రుద్రాభిషేకాలకు, ప్రత్యేక పూజలకు సిద్ధమయ్యాయి. శైవ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన రాజంపేట మండలంలోని పరుశురామ క్షేత్రమైన అత్తిరాలలో శ్రీ త్రేతేశ్వర స్వామి ఆలయములో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 11వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనున్నాయి. 11వ తేదీ అంకురార్పణతో మొదలైన ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో 12వ తేదీ తీర్థ ఉత్సవం, 13వ తేదీ పిగిలికూట ఉత్సవాలు జరిగాయి. జిల్లా వ్యాపితంగా లక్ష మందికి పైగా హాజరయ్యే ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 19వ తేదీ వరకు జరగనున్నాయి. అత్తిరాల బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని ఆర్టీసీ రాజంపేట, రైల్వే కోడూరు ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నది. బ్రహ్మోత్సవాల్లో మహాశివరాత్రి, శివపార్వతుల కల్యాణోత్సవం, రథోత్సవ ఉత్సవాలు ముఖ్యమైనవి. కాగా శనివారం ఆలయంలో సూర్యప్రభ సేవోత్సవం జరిగింది. శివాలయాలకు ప్రసిద్ధి చెందిన రాజంపేట నియోజకవర్గంలోని చెయ్యేరునది పొడవునా పురాతన చరిత్రకు సాక్ష్యంగా 10కి పైగా శివాలయాలు వెలసి ఉన్నాయి. ఐదేళ్ల క్రితం భారీ వర్షంతో పులపుత్తూరులో పురాతన శివాలయం కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. కాగా రాజంపేట మండలం తాళ్లపాకలో 11వ శతాబ్దము నాటి శ్రీ సిద్దేశ్వర ఆలయం పది శతాబ్దాలుగా భక్తుల కొంగుబంగారమై శ్రీ వేంకటేశ్వరుని ప్రియ భక్తుడైన అన్నమాచార్యుని వంశం తో సహా భక్తులతో పూజలందుకుంటూ వస్తుంది. శ్రీ వేంకటేశ్వరునిపై 32వేల సంకీర్తన అర్చన చేసిన అన్నమాచార్య ఆరాధించిన సిద్దేశ్వరాలయం ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో నడుపపడుతుంది. తాళ్ళపాకకు సమీపంలోని మదన గోపాలపురంలో పంచముఖేశ్వరాలయం ఉంది. చేయ్యేరు నది ఒడ్డున గుండ్లూరు వద్ద శ్రీ అగస్టేశ్వర స్వామి ఆలయం భక్తుల పూజలతో




ఆధ్యాత్మికంగా వెలిగిపోతున్నది. ఈ ఆలయంలో కార్తీకమాసములో ఏదో ఒక సోమవారం ఆలయం గర్భగుడిలో నీటి బుగ్గ వస్తుండడం విశేషం. తన కళ్లను మహదేవుని కోసం పెకిలించిన భక్తకన్నప్ప జన్మస్థలంగా గుర్తించబడిన రాజంపేట పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఊట్కూరులో పురాతన చరిత్రకు సాక్ష్యంగా శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయం ఉంది. ఈ ఆలయంలో కార్తీకమాసంతో పాటు మహాశివరాత్రి, ప్రతి సోమవారము ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. రాజంపేట పట్టణ ప్రధాన రహదారిలో పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తుల కొంగుమంగారముగా ఉంది. మహాశివరాత్రి పురస్కరించుకొని ఆయా శివాలయాల కమిటీలు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నాయి. రుద్రాభిషేకాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. తెల్లవారుజాము నుండి శివాలయాలకు భక్తులు పోటెత్తానున్నారు. చారిత్రాత్మక విశేషాలతో కూడిన శైవ క్షేత్రం అత్తిరాలలో ప్రభుత్వ అధికారులు భక్తులు లక్షక పైగా వస్తారని ఊహించి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో పర్యవేక్షణ చేస్తున్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా ఆరోగ్య, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, అగ్నిమాపక, పోలీస్ ప్రభుత్వ శాఖ అధికారులు రెండు రోజుల నుండి పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్ని ప్రభుత్వ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాలు జరిగాయి. కాగా అత్తిరాలలో శ్రీ త్రేతేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి రోజున ఆదివారము ఉదయం కపాలేశ్వర ఉత్సవం, రాత్రి శిఖర దీపారాధన, హంస వాహన సేవ, లింగార్చన, లింగోద్భవం, నంది ఉత్సవ సేవలు నిర్వహించనునట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్టు వివరించారు. కాగా సోమవారము బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్తిరాలలో స్వామివారి కల్యాణోత్సవం, పెళ్లికొడుకుగుర్రపువాహనం,గజవాహన సేవలు జరుగుతు న్నాయన్నారు. మంగళవారం రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రాత్రి సాంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అత్తిరాలకు విచ్చేసిన భక్తులకు వివిధ సేవా సంస్థలు ఆదివారం నుండి మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి పురస్కరించుకొని పండ్లు, పూల ధరలు ఆకాశానంటాయి.

# ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

### అధికారులు అప్రమత్తం గా ఉండండి... భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదు.. టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్ గారి ఆదేశాలు.

వై ఎస్ ఆర్ కడప, ఫిబ్రవరి 14: జిల్లా లో మహా శివరాత్రి ని పురస్కరించుకొని శైవ క్షేత్రాలలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలను నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ డా నిధి మీనా పేర్కొన్నారు.. శనివారం రాత్రి జిల్లా జాయింట్ కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ..ఈ నెల 15న మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని 16 ప్రముఖ శైవక్షేత్రాల్లో మహా శివరాత్రి ఉత్సవాల నేపథ్యం లో శైవ క్షేత్రాలలో చేసిన ఏర్పాట్ల నిర్వహణపై దేవాదాయ శాఖ, రెవెన్యూ, సంబంధిత అధికారులతో సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 15 న మహా శివరాత్రి సందర్భంగా జిల్లా లోని ప్రధానమైన శైవ క్షేత్రాలలో ఘనంగా ఉత్సవాల నిర్వహణతోపాటు భక్తులకు అసౌకర్యం కలిగించకుండా అవసరమైన ఎన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేయడం జరిగిందని తెలిపారు. పక్కాగా క్యూలైన్ల నిర్వహణ ఉండాలని, ప్రతి క్షేత్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.భక్తుల రద్దీ ఎక్కువ గా ఉంటున్నందున శైవ క్షేత్రాలలో పక్కాగా పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బంది కేటాయింపు, త్రాగునీటి సౌకర్యం, ఆర్టీసీ బస్సు సౌకర్యం,మెడికల్ క్యాంప్ నిర్వహణ,మరుగు దొడ్డ నిర్వహణ,నిరంతరంగా విద్యుత్ సరఫరా,కంట్రోల్ రూము నిర్వహణ సంబంధిత అంశాలపై సంబంధిత అధికారులు చేసిన ఏర్పాట్లను జెసికి వివరించారు. జిల్లాలో ప్రధానంగా పెండ్లిమర్రి




మండలంలోని పొలతల శ్రీ మల్లీశ్వర స్వామి దేవస్థానం, సిద్దవటం మండలం వొంతాటిపల్లిలోని శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం, బ్రహ్మంగారిమఠం మండలంలోని కందిమల్లయ్య పల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం, శ్రీ ఈశ్వరి దేవి మఠం, ప్రొద్దుటూరు మండలంలోని శ్రీ అగస్తేశ్వర స్వామి దేవాలయం,గోపవరం మండలంలోని ఓబులం గ్రామపరిధిలో శ్రీ మల్లెం కొండేశ్వరస్వామి దేవాలయం, చాపాడు మండలం అల్లాడు పల్లిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, బద్వేలు మండలం లంకమల్ల గ్రామంలోని శ్రీ లంకమల్లేశ్వర స్వామి దేవాలయంల్లోని శ్రీ గుండాల ఈశ్వర స్వామి దేవాలయం,మైలవరం మండలంలోని అగస్తికోన లోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, జమ్మలమడుగు మండలంలోని కన్యతీర్థం నందు గల శ్రీ ఈశ్వర స్వామి దేవాలయం, వేముల మండలం నల్లచెరువుపల్లె లోని భైరవేశ్వరస్వామి ఆలయం,పులివెందుల మండలం మిట్టమల్లేశ్వర స్వామి దేవాలయం,వల్లూరు మండలం పుష్పగిరి లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం,వీఎన్ పల్లె మండలంలోని అనిమేల సంఘమేశ్వర స్వామి దేవస్థానం,ఖాజీపేట మండలంలోని పుల్లూరు గ్రామంలోని శ్రీ నాథగేశ్వర స్వామి దేవాలయం, రాజంపేట మండలంలోని హత్యరాల కామాక్షి త్రితేశ్వర స్వామి దేవాలయం.. మొదలయిన 16 శైవక్షేత్రాల్లో లక్షలాది సంఖ్యలో భక్తులు హాజరవుతారని, వారందరికీ పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

### జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ (నెం : 08562 - 246344) ఏర్పాటు

శైవ క్షేత్రాలకు వచ్చే భక్తులకు సమాచార, సహాయం నిమిత్తం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని 21 మంది సిబ్బంది తో 3 షిఫ్టుల్లో 24/7 విధులను కేటాయించడం జరిగిందని ఈ నెల 15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 14-02-2026 తేదీ నుండి 16-02-2026 తేదీ వరకు.. 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## క్యూబాకు బ్రెజిల్ సంఘీభావం : ఏడాది పొడవునా ప్రచారం




బ్రసిలియా : అమెరికా ఆంక్షలతో ఎన్నో ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటున్న క్యూబాకు బ్రెజిల్ సంఘీభావం తెలిపింది. బ్రెజిల్‌లో భూమిలేని గ్రామీణ కార్మికుల ఉద్యమం (ఎంఎస్‌టి), ఇతర ప్రముఖ సంస్థలు క్యూబాకు మందుల్ని పంపడానికి సంఘీభావ ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా ఎంఎస్‌టి వ్యవస్థాపకుడు, జాతీయ నాయకుడు జీవోపెడ్రో స్టెడిల్ తాజాగా సోషల్‌మీడియా ద్వారా ఓ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో క్యూబాపై ఆరు దశాబ్దాలకుపైగా అమలులో ఉన్న అమెరికా దిగ్బంధన ప్రభావాలను ఆయన తీవ్రంగా ఖండించాడు. విదేశీ కరెన్సీ పొందడంలోనూ, అంతర్జాతీయ రవాణా విధాన సమస్యల కారణంగా క్యూబాకు మందుల కొరత ఏర్పడింది. క్యూబా మందులు పొందే సామర్థ్యం అమెరికా ఆంక్షలు చాలా పరిమితం చేశాయి. దీంతో క్యూబాలో అనారోగ్యపాలవుతన్న ప్రజల ఆరోగ్యం కోసం మందులను సరఫరా చేయడానికి బ్రెజిల్ పలు సంస్థలు ముందుకొచ్చాయి. క్యూబాకు విమానం ద్వారా సరుకుల్ని పంపడానికి డాలర్లలో ఖర్చవుతుంది. క్యూబాకు ఎయిర్ షిప్‌మెంట్‌లను నిర్వహించడానికి ప్రతి ఆర్డర్ కనీసం 39 వేల డాలర్లకు చేరుకోవాలి. కాబట్టి ఫస్ట్ షిప్‌మెంట్‌ను పూర్తి చేయడానికి ఏడాది పొడవునా ప్రచారాన్ని చురుకుగా ఉంచడానికి వెయ్యి మంది కార్యకర్తలు చేరాలని జీవోపెడ్రో స్టెడిల్ పిలుపునిచ్చారు. క్యూబాకు సంఘీభావంగా నిలుస్తామని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, బ్రెజిలియన్ అధికారులు, ప్రముఖ వ్యక్తులు సంతకం చేసిన సంయుక్త ప్రకటనను ఎంఎస్‌టి విడుదల చేసింది.


## ముంబైలో కూలిన మెట్రో పిల్లర్

### ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు



ముంబయి : మహారాష్ట్ర రాజధాని ముంబై నగరంలో శనివారం దారుణం జరిగింది. నిర్మాణంలో ఉన్న ఒక మెట్రో పిల్లర్ కూలి ఒకరు మృతి చెందారు. ముగ్గురు గాయాలపాలయ్యారు. ఈ ఘటన ఈశాన్య ముంబయిలోని ములుండ్ ప్రాంతంలోని, ఎల్బీఎస్ రోడ్, జాన్సన్ అండ్ జాన్సన్ ఫ్యాక్టరీ వద్ద నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్ శనివారం మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో కూలిపోయింది. కూలిన మెట్రో పిల్లర్ రోడ్డుపై వెళ్తున్న ఒక ఆటో రిక్షా, ఒక కారుపై పడింది. దీంతో ఈ వాహనాల్లోని ఒకరు మరణించగా, మరో నలుగురు గాయపడ్డారు. మృతుడిని రాందాన్ యాదవ్‌గా పోలీసులు గుర్తించారు. గాయాలపాలైన వారు రాజ్‌కుమార్ ఇంద్రజీత్ యాదవ్, మహేంద్ర ప్రతాప్ యాదవ్, దీపా రుహియాలుగా పోలీసులు గుర్తించారు. కాగా, మెట్రో పిల్లర్ కూలడంతో వాహనాలు ధ్వంసమయ్యాయి. ఘటనపై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఘటనా స్థలానికి ముంబై మెట్రోపాలిటన్ రీజన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంఎంఆర్డీయే) అధికారులు, బీఎంసీ అధికారులు, మెట్రో అధికారులు చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గాయపడ్డవారికి పూర్తిస్థాయి వైద్య సహాయం అందిస్తామని అధికారులు ప్రకటించారు. ఈ ప్రమాదం నేపథ్యంలో ములుండ్ ప్రాంతంలో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. దీంతో ట్రాఫిక్ అధికారులు రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లియర్ చేశారు. వాహనదారులు వేరే మార్గాల్లో వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి సమాచారం రావాల్సి ఉంది.

## పత్తి రైతులు, వస్త్ర రంగంపై ప్రతికూల ప్రభావం పడుతుంది : రాహుల్‌గాంధీ




న్యూఢిల్లీ : భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంలోని సుంకాల నిబంధనలపై ప్రధాని నరేంద్రమోడీ, ఆయన ప్రభుత్వం దేశాన్ని తప్పుదారి పట్టించారని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం భారతదేశ పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారులపై ప్రతికూల ప్రభావం చూపుతందని ఆయన అన్నారు. అమెరికాతో బంగ్లాదేశ్, భారత్ రెండు దేశాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మరి బంగ్లాదేశ్‌కు సున్నాశాతం సుంకాలు, భారత్‌కి 18 శాతం సుంకాలేంటని రాహుల్ ఎక్స్ పోస్టులో మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాగా, రాహుల్ శనివారం ఎక్స్ పోస్టులో '18 శాతం టారిఫ్ వర్సెస్ జీరో (సున్నా) శాతం.. పన్నుల విషయంలో అబద్ధాలు చెప్పడంలో నిపుణుడైన ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గం ఈ అంశంపై ఎలా గందరగోళాన్ని వ్యాప్తి చేస్తున్నారో నేను వివరిస్తాను. భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందం ద్వారా భారతదేశ పత్తి రైతులను, వస్త్ర ఎగుమతిదారులను ఎలా మోసం చేస్తున్నారో చెబుతాను. అమెరికాకు చేసే వస్త్ర ఎగుమతులపై బంగ్లాదేశ్‌కు సున్నా శాతం సుంకాలే విధించడం జరుగుతుంది. బంగ్లాదేశ్ అమెరికాకు కుదిరిన వాణిజ్య ఒప్పందం వల్ల ఈ సుంకాల విషయంలో బంగ్లాకు ప్రయోజనం కలిగింది. కానీ ఈ ఒప్పందంలో ఒక్కటే నిబంధన ఏమిటంటే.. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలి. భారతీయ వస్త్రాలపై 18 శాతం సుంకం ప్రకటించిన తర్వాత బంగ్లాదేశ్‌కు ఇస్తున్న ప్రత్యేక రాయితీ గురించి నేను పార్లమెంటులో ప్రశ్న లేవనెత్తినప్పుడు.. మోడీ ప్రభుత్వంలోని ఒక మంత్రి సమాధానం ఈవిధంగా ఇచ్చారు. 'మనం కూడా అదే ప్రయోజనం కోరుకుంటే.. మనం అమెరికా నుండి పత్తిని దిగుమతి చేసుకోవాలి' అని అన్నారు. మరి ఈ విషయాన్ని ఇప్పటివరకు దేశం ముందు ఎందుకు దాచారు? అని రాహుల్ ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం చేసుకున్న ఈ ఒప్పందం వల్ల లక్షలాది మందిని నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులవైపు నెట్టేస్తుందని రాహుల్ అన్నారు. ఈ ఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికాతో కేంద్రం జరిపిన చర్చలపైనా రాహుల్ విమర్శించారు. ఇది ఎలాంటి విధానం? ఇది ఏరకమైన ఎంపిక. ముందు గొయ్యి.. వెనుక నుయ్యి మాదిరిగా రూపొందించిన ఉచ్చునా? అమెరికా పత్తిని దిగుమతి చేసుకుంటే..? మన దేశ రైతులు నాశనం అవుతారు. మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకూడదు. దిగుమతి చేసుకుంటే మన వస్త్ర పరిశ్రమ వెనుకబడి నాశనం అవుతుంది. అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం వల్ల భారత్ నుంచి పత్తిని దిగుమతి చేసుకోవడం ఆపివేసే సంకేతాల్ని బంగ్లాదేశ్ ఇస్తుంది అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారతదేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి వ్యవసాయం జీవనోపాధికి వెన్నెమక. ఈ రంగాలపై ఆధారపడడం వల్లే కోట్లాది మంది ప్రజల ఆకలి తీరుతుంది. ఈ రంగాలపై దాడి చేయడమంటే.. లక్షలాది కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభంలోకి నెట్టడమే అని ఆయన తీవ్రంగా విమర్శించారు. అలాగే జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని.. ఆలోచించే దార్శనిక ప్రభుత్వమైతే.. పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారులు శ్రేయస్సును రక్షించి ఒప్పందాన్ని కుదుర్చుకునేది. కానీ మోడీ ప్రభుత్వం అలా లేదు. జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉంది. నరేంద్రమోడీ అమెరికాకు లొంగిపోయాడు. మోడీ, అతని మంత్రులు పత్తి, వస్త్ర రంగాలకు తీవ్ర నష్టం కలిగించే ఒప్పందం కుదుర్చుకున్నారు అని రాహుల్ ఎక్స్ పోస్టులో తీవ్రస్థాయిలో ఆరోపించారు.

# 'కృత్రిమ' ధోరణులపై కొరడా




డిజిటల్ ప్రపంచంలో కొత్త సాంకేతికత వచ్చినప్పుడల్లా వేషం మార్చుకుని మోసగిస్తున్న మాయగాళ్ల పనిపట్టడానికి కేంద్రం నడుం బిగించింది. 2021లో తెచ్చిన సమాచార సాంకేతికత(ఐటీ) నిబంధనల్ని సవరిస్తూ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఒకప్పుడు వదంతులుగా, లేదా తప్పుడు ప్రచారంగా చలామణీ అయిన ప్రతిదీ ఇప్పుడు అసలుగా భ్రమింపజేసే వీడియోలు, ఆడియోలుగా మారిపోతోంది. ఏది నిజమో, ఏది కాదో తెలుసుకునేలోగానే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. ఎన్నికల్లో సామాన్య జనాన్ని ఏమార్చటానికి ప్రయత్నించటం దగ్గర నుంచి... మనుషుల్లో క్రౌర్యాన్నీ, హైన్యాన్నీ, నీచప్రవృత్తినీ ప్రేరేపించే, భావోద్వేగాలను రెచ్చగొట్టే ధోరణి గలవన్నీ డిజిటల్ ప్రపంచంలో స్వైరవిహారం చేస్తున్నాయి. వాటి ప్రభావంతో మనుషులు స్వీయనియంత్రణను కోల్పోయి, మానసిక దుర్బలులవుతున్నారు. కొందరు వ్యామోహాలకు లోనై నిలువుదోపిడీ ఇచ్చుకుంటున్నారు. ఆనక లబోదిబోమంటున్నారు. నిత్యజీవిత ఆచరణ ద్వారా, అధ్యయనం ద్వారా, అనుభవాల ద్వారా ఒక క్రమపద్ధతిలో రావలసిన జ్ఞానాన్ని కృత్రిమ మేధ అడ్డుకుని, వారిలోని విచక్షణను ఆవిరి చేస్తోంది. లింగవివక్ష అధికంగా ఉన్న సమాజాల్లో సహజంగానే మహిళలు ఈ సాంకేతికతల వల్ల బాధితులవుతున్నారు. ప్రపంచమంతటా ఇప్పుడు డిజిటల్ యుగం నడుస్తోంది. బుడి బుడి నడకల్లో ఉన్న బుడతల దగ్గర్నుంచి, వృద్ధుల వరకూ అందరికందరూ దీని ప్రభావం నుంచి తప్పించుకోలేకపోతున్నారు. ఇందులో పొంచివున్న ప్రమాదాన్ని అందరి కన్నా ముందు పసిగట్టింది యూరోపియన్ యూనియన్(ఈయూ). అది రెండు మూడేళ్లపాటు శ్రమించి 2024లో తెచ్చిన ఈయూ కృత్రిమ మేధ(నియంత్రణ) చట్టం ఉన్నంతలో సమగ్రమైనది. అయితే ఆ చట్టం వచ్చేనాటికి డీప్ లెర్నింగ్ సాంకేతికత బీజప్రాయంలో ఉంది. దాంతో తయారయ్యే నకిలీ(ఫేక్)ని చెప్పడానికి 'డీప్‌ఫేక్' పదం ఇటీవల వాడుకలోకొచ్చింది. సామాజిక మాధ్యమాల్లోని కంటెంట్ వల్ల ఏర్పడగల ప్రమాదతీవ్రత ఆధారంగా ఆ చట్టం వాటిని నాలుగు రకాలుగా -- అంగీకారయోగ్యం కానివి, అధిక ప్రమాదంతో కూడుకున్నవి, పరిమితంగా ప్రమాదకరమైనవి, కనిష్ఠ ప్రమాదం ఉన్నవిగా వర్గీకరించింది. మన ప్రభుత్వం ఇప్పుడు రూపొందించిన నిబంధనలు వినియోగదారుడి రక్షణ, దేశభద్రతనూ ప్రధానంగా దృష్టిలో పెట్టుకున్నాయి. ఈ నెల 20 నుంచి అమల్లోకొచ్చే ఆ నిబంధనలు ఇకపై ఏఐ ఆధారంగా రూపొందే ఎలాంటి కంటెంట్‌కైనా ఆ విషయాన్ని స్పష్టంగా సూచించటం తప్పనిసరి చేశాయి. అలాగే అసభ్యకరంగా, అభ్యంతరకరంగా, తప్పుడుగా ఉన్నాయని ప్రభుత్వాలు, లేదా న్యాయస్థానాలు నిర్ధారించి తొలగించమని ఆదేశిస్తే... మూడు గంటల్లో శిరసావహించాలి. పాక్షిక లేదా పూర్తి నగ్నంగా చిత్రించే ఫొటోలు, వీడియోలు, శృంగార సంబంధిత కంటెంట్‌పై అభ్యంతరాలు వ్యక్తమైన రెండు గంటల్లోనే తొలగించాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 36 గంటల గడువును వాటి తీవ్రతను బట్టి తగ్గించారు. హానికరమైన, చట్టవిరుద్ధమైన కంటెంట్ ఉన్నపక్షంలో అది తయారు చేసిందెవరో, అప్‌లోడ్ చేసిందెవరో కూపీలాగే ఉపకరణాలను సామాజిక మాధ్యమాలు రూపొందించుకోవటం తప్పనిసరి చేశారు. అయితే మన ప్రభుత్వం రూపొందించిన విధానం ప్రతిస్పందన ప్రాతిపదికగా ఉంది. రూపొందే కంటెంట్ ఏ పరిమితుల్లో ఉండాలన్నది ఈయూ చట్టం ముందస్తుగా నిర్దేశిస్తోంది. ఏ సామాజిక మాధ్యమమైనా ఉల్లంఘించిన పక్షంలో మన నిబంధనలు క్రిమినల్ కేసులకు మొగ్గుచూపుతుండగా, ఈయూ చట్టం నిర్లక్ష్యం వహించిన సామాజిక మాధ్యమానికి దాని ప్రపంచవ్యాప్త టర్నోవర్‌లో 7 శాతం వరకూ జరిమానా విధిస్తోంది. మారుతున్న సాంకేతికతల్ని ఆసరాగా చేసుకుని ప్రతిరోజూ, ప్రతి నిమిషమూ వచ్చి పడుతున్న కంటెంట్‌ను అరికట్టడానికి నిబంధనలు ఏర్పర్చటం, చట్టాలు రూపొందించటం ఏ దేశంలో పాలకులకైనా పెను సవాలు. అంతకన్నా ముఖ్యం... అవి దుర్వినియోగం కాకుండా చూడటం! కుల, మత, రాజకీయ వివక్షతో సద్విమర్శలను నేరపూరితం చేసే ధోరణులు భావప్రకటనా స్వేచ్ఛను దెబ్బతీస్తాయి. సద్భావంతో చేసే సృజనాత్మ కతకు శాపంగా పరిణమిస్తాయి. బహుపరాక్!

# భవిష్యత్ భారతానికి నిర్ధేశం..



బడ్జెట్ అనేది ప్రభుత్వ ఖాతాల పట్టిక మాత్రమే కాదు.. అది దేశ ఆలోచనా ధోరణికి ప్రతిబింబం. ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఎటు నడవాలనుకుంటుందో, ఎలాంటి ప్రాధాన్యాలను నిర్ణయించుకుంటుందో తెలిపే అధికారిక ప్రకటన. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన తాజా కేంద్ర బడ్జెట్ కూడా అదే విధంగా సంఖ్యల పరిమితిలో నిలిచిపోకుండా, ఒక దృక్కోణాన్ని స్పష్టంగా ప్రతిపాదిస్తుంది. ఇది ఒక్క వర్గాన్ని ఉద్దేశించి రూపొందించిన పత్రం కాదు. ఈ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను సమగ్రంగా ముందుకు నడిపించాలన్న ఉద్దేశంతో రూపొందిన ప్రణాళికగా కనిపిస్తుంది. ప్రజా జీవితానికి వెంటనే మార్పులు తీసుకురావడం కన్నా, రాబోయే సంవత్సరాలకు అవసరమైన పునాదులను బలోపేతం చేయడంపైనే దీని దృష్టి కేంద్రీకృతమై ఉంది. మొత్తం బడ్జెట్ పరిమాణాన్ని రూ.53.5 లక్షల కోట్లుగా నిర్ణయించడం వెనుక ఉన్న ఆలోచన గమనించదగినది. ఇది కేవలం ఖర్చుల విస్తరణ కాదు. ఆర్థిక వ్యవస్థపై ఉన్న విశ్వాసానికి సంకేతం. తయారీ రంగం, వ్యవసాయం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి రంగాలకు ఇచ్చిన ప్రాధాన్యం దేశ వృద్ధి బహుముఖంగా సాగాలన్న భావనను ప్రతిబింబిస్తుంది.

### రక్షణ రంగానికి పెద్ద పీట..

ఈ బడ్జెట్‌లో రక్షణ రంగానికి చేసిన కేటాయింపులు ప్రత్యేకంగా చర్చకు వస్తున్నాయి. ఇవి కేవలం భద్రతా అవసరాలకే పరిమితం కావు. ఆధునిక సాంకేతికత, స్వదేశీ తయారీ సామర్థ్యం, పరిశోధనాభివృద్ధి వంటి అంశాలపై పెట్టుబడిగా వీటిని చూడవచ్చు. కొత్త ఆయుధాలు, విమానాలు, నౌకలు మాత్రమే కాకుండా, దేశీయంగా తయారీ సామర్థ్యాన్ని పెంచే దిశగా తీసుకున్న నిర్ణయాలు దీర్ఘకాల ప్రయోజనాలను అందించే అవకాశముంది. ఇది భవిష్యత్తు సవాళ్లను ముందుగానే అంచనా వేసిన చర్యగా భావించవచ్చు. ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఈ బడ్జెట్ ఇచ్చిన ప్రాధాన్యం మరో ముఖ్యాంశం. ఎంఎస్‌ఎంఈలను వృద్ధి కేంద్రాలుగా మార్చాలన్న ఉద్దేశంతో ప్రత్యేక నిధుల ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాల పెంపు, స్థానిక ఉత్పత్తికి ఊతం, స్వయం ఆధారిత ఆర్థిక వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. ఈ రంగం బలోపేతం అయితే దాని ప్రభావం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు విస్తరించే అవకాశముంది.

### దీర్ఘకాల దృష్టికి సంకేతం..

వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ బడ్జెట్ రూపుదిద్దుకున్నట్టుగా అనిపిస్తుంది. తయారీ రంగానికి ప్రోత్సాహకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, నైపుణ్యాల పెంపు వంటి అంశాలు ఒకే దిశలో కదులుతున్న అడుగుల్లా కనిపిస్తాయి. ఇవి వెంటనే ఫలితాలు ఇవ్వకపోయినా, కాలక్రమంలో దేశ ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేసే అవకాశం కలిగిస్తాయి. దీర్ఘకాల లక్ష్యాలను ముందుంచుకుని రూపొందించిన విధానం ఈ బడ్జెట్‌కు ఒక ప్రత్యేక స్వరూపాన్ని ఇస్తుంది. అయితే సామాన్య జీవితాన్ని తాకే అంశాల్లో ఈ బడ్జెట్ ఒక మిశ్రమ భావనను కలిగిస్తుంది. రోజువారీ ఖర్చులు, జీవన వ్యయాలు, కుటుంబ అవసరాల మధ్య జీవించే ప్రజలకు ఇది తక్షణ ఉపశమనం కన్నా క్రమంగా వచ్చే మార్పులను సూచిస్తుంది. అందువల్ల ఇది ఆశలతో పాటు ఓపికను కూడా కోరుకునే ఆర్థిక పత్రంగా భావించవచ్చు. మొత్తంగా చూస్తే, ఈ బడ్జెట్ ఒక ఏడాది కోసం మాత్రమే రూపొందినది కాదు. ఇది రాబోయే కాలానికి దిశా నిర్దేశం చేసే ఆర్థిక పటం. ప్రతి కేటాయింపూ ఒక పెద్ద లక్ష్యానికి అనుసంధానమై ఉన్నట్టు అనిపిస్తుంది. కాలం గడిచేకొద్దీ ఈ నిర్ణయాల ప్రభావం స్పష్టమయ్యే అవకాశం ఉంది. ఈ బడ్జెట్ విలువను తక్షణ ఫలితాలతో కాదు, భవిష్యత్‌లో ఏర్పడే స్థిరత్వం, అవకాశాల విస్తరణతోనే అంచనా వేయాల్సి ఉంటుంది.

# ఈ అగ్ని ప్రమాదం యాదృచ్ఛికమేనా?




తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలో ఇటీవల చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం సాధారణ ఘటనగా పరి గణించడానికి వీలులేని విషయం. నేర విచారణల్లో కీలకమైన ఆధారాలు, విలువైన రికార్డులు, డిజిటల్ డేటా భద్ర పరచబడే అత్యంత సున్నితమైన సంస్థలో ఈ తరహా ఘటన జరగడం రాష్ట్ర భద్రతా వ్యవస్థలపై, పాలనా నైతికతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఫోరెన్సిక్ ల్యాబ్ అనేది నేరస్తులను గుర్తించేందుకు, బాధితులకు న్యాయం చేకూర్చేందుకు ఆధారమైన వ్యవస్థ. అలాంటి వ్యవస్థే అగ్నికి ఆహుతి కావడం అంటే న్యాయ ప్రక్రియకు తూట్లు పొడిచినట్లే. ఇది కేవలం ప్రమాదమా? లేక ఒక పథకం ప్రకారం ఆధారాలను నాశనం చేసే ప్రయత్నమా? అనే సందేహాలు ప్రజల మనసుల్లో సహజంగానే తలెత్తుతున్నాయి..

### ప్రమాదంలో మన భద్రత..

హైదరాబాద్ నగరం దేశంలోనే భద్రత, వాతావరణం, భౌగోళిక స్థిరత్వం పరంగా విశ్వసనీయమైన నగరంగా పేరుగాంచింది. అందుకే అనేక అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు తమ కీలక డేటా సెంటర్లను ఇక్కడ ఏర్పాటు చేశాయి. అలాంటి నగరంలోనే అత్యంత భద్రత ఉండాల్సిన ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం జరగడం 'రాష్ట్రంలో నిజంగా భద్రత ఉందా?' అనే సందేహాన్ని ప్రపంచానికి పంపుతోంది. ముఖ్యంగా రాజకీయంగా సున్నితమైన కేసులకు సంబంధించిన ఆధారాలు ఈ ల్యాబ్‌లో ఉన్నాయనే వాస్తవం అనుమానాలకు మరింత బలం చేకూ రుస్తోంది. వోటుకు నోటు కేసు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వంటి కీలక రాజకీయ కేసుల్లోని వాయిస్ రికార్డులు, డిజిటల్ ఆధారాలను తొలగించేందుకే ఈ అగ్నిప్రమాదం జరిగిందా అన్న అనుమానం పూర్తిగా నిరాధారమని చెప్పలేని పరిస్థితి నెలకొంది.

### గొర్రెల స్కాం నుంచి ఫోన్ ట్యాపింగ్ దాకా..

ఇది మొదటిసారి కాదు. గతంలో గొర్రెల స్కామ్ వెలుగులోకి వచ్చిన సమయంలో ఒక మాజీ మంత్రి కార్యాలయం అగ్నికి ఆహుతి కావడం, అలాగే సచివాలయంలోని రికార్డుల గది కాలిపోవడం వంటి ఘటనలు కూడా ప్రజల జ్ఞాపకాల్లో ఉన్నాయి. కీలక కుంభకోణాలు బయటపడే వేళ రికార్డులు కాలిపోవడం యాదృచ్ఛికమని ఎలా నమ్మాలి? ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ఈ ఘటనపై పౌర సమాజం, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఆశించిన స్థాయిలో స్పందించకపోవడం. ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రతిపక్షానిది. కానీ ఇంత తీవ్రమైన అంశంపైనా మౌనం పాటించడం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది.

### నిజాన్నే ధ్వంసం చేసినట్లయితే...

ఈ అగ్నిప్రమాదం ప్రభుత్వ భద్రతా వైఫల్యానికే కాకుండా, పాలనా సమర్థత లోపానికి నిదర్శనంగా కనిపి స్తోంది. ఆధారాల సంరక్షణలో ప్రభుత్వం విఫలమైతే, వ్యవస్థలపై ప్రజల నమ్మకం పోతుంది. నిజ నిర్ధారణ సంస్థలు సాక్షాలను భద్రపరచడంలో నిర్లక్ష్యం వహిస్తే అంతిమంగా నిజాన్నే ధ్వంసం చేసినట్లే కదా? ఏది ఏమైన విచారణలు కీలక దశలో చేరుకుంటున్న సమయంలో సాక్ష్యాలు ధ్వంసం కావడం పాలకుల నీతిని శంకించే పరిస్థి నెలకొన్నది. ప్రభుత్వ శ్రేణులు, ప్రతిపక్షాలు, ఒకరి మీద మరొకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను మధ్య పెట్టే చర్యగా ఈ సంఘటనను చూడవచ్చా? కాబట్టి ఈ ఘటనపై తక్షణమే స్వతంత్ర, పారదర్శక, కఠినమైన విచారణ జరగాలి. ఎవరి ప్రమేయం ఉన్నా నిర్భయంగా బయటపెట్టాలి.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలి. లేదంటే 'ఆధారాలు కాలిపోతాయి – న్యాయం కూడా కాలిపోతుంది' అన్న ప్రమాదకరమైన భావన రాష్ట్రంలో బలపడే ప్రమాదం ఉంది.



# కొబ్బరిపాలను తాగుతున్నారా..? అయితే ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే..!



కొబ్బరిపాలను కూడా మనం ఆహారంగా తీసుకుంటాం. కొబ్బరిని తురిమి దాని నుండి ఈ పాలను తయారు చేస్తారు. కొబ్బరి పాలల్లో చైన్ ట్రై గ్లిజరాయిడ్స్, లారిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటాయి. కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల శరీర జీవక్రియ మెరుగుపడడంతో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. కొన్ని అధ్యయనాలు కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని చెబుతున్నాయి. అయితే అధికంగా వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. కొబ్బరిపాలను వినియోగించే విధానం, శారీరక శ్రమ, జీవక్రియలపై వాటి వల్ల కలిగే ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. అసలు కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిల్లో ఎటువంటి మార్పులు వస్తాయి. కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి.. అలాగే కొబ్బరిపాలను ఏ విధంగా తీసుకోవాలి.. దీని గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.

### కొలెస్ట్రాల్ స్థాయిలకు..

కొబ్బరిపాలల్లో ఉండే లిపో ప్రోటీన్ మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో సహాయపడుతుంది. ఈ పాలను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. గుండెజబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. కొబ్బరిపాలను 8 వారాల పాటు తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ 18 శాతం పెరిగిందని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే కొన్ని పరిశోధనలు కొబ్బరి పాలను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని సూచిస్తున్నాయి. కొబ్బరి పాలల్లో ఉండే చైన్ ట్రైగ్లిజరాయిడ్స్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పాలు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచినప్పటికీ వీటిని అధికంగా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వీటిలో క్యాలరీలు అధికంగా ఉంటాయని వీటిని తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుందని, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. కనుక వీటిని తక్కువ మోతాదులో తీసుకోవడమే మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు.

### మోతాదులోనే తీసుకోవాలి..

ఇక కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల ఫ్రీరాడికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీర జీవక్రియ మెరుగుపడుతుంది. శరీర బరువు అదుపులో ఉంటుంది. జీర్ణ ఆరోగ్యం మెరుగు పడుతుంది. కొబ్బరిపాలు ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాకు కూడా మద్దతును ఇస్తాయి.

ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొబ్బరిపాలను మితంగానే తీసుకోవాలి. వీటిలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి కనుక రోజూ కొన్ని టేబుల్ స్పూన్ల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అలాగే తాజా కొబ్బరిపాలను ఎంచుకునే ప్రయత్నం చేయాలి. ప్యాక్ చేసిన, చక్కెర కలిపిన కొబ్బరి పాలను తీసుకోకూడదు. కూరగాయలు, తృణ ధాన్యాలు, పండ్లు, చిక్కుళ్లు, లీన్ ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలతో కొబ్బరిపాలను తీసుకునే ప్రయత్నం చేయాలి. సూప్స్, కూరలు, స్మూతీ వంటి వాటిలో పాలకు బదులుగా మనం కొబ్బరిపాలను కూడా మనం ఉపయోగించుకోవచ్చు. కొబ్బరిపాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని అయితే వీటిని తగిన మోతాదులో తీసుకోవడం అవసరమని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు ఉన్న వారు వీటిని అధికంగా తీసుకోకూడదని కూడా వారు చెబుతున్నారు.

# బొప్పాయి పండ్లను గర్భిణీలు తినవచ్చా.. వైద్యులు ఏం సూచిస్తున్నారు..



మహిళలకు గర్భధారణ సమయంలో అన్ని పండ్లను తీసుకోవాలని సూచిస్తూ ఉంటారు. కానీ బొప్పాయి పండును మాత్రం తీసుకోకూడదని చెబుతూ ఉంటారు. బొప్పాయి పండు తియ్యగా చాలా రుచిగా ఉంటుంది. దీనిలో మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. బొప్పాయి పండును తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. కానీ బొప్పాయి పండు విషయంలో ముఖ్యంగా పచ్చి బొప్పాయి విషయంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. అయితే నిజంగానే బొప్పాయి పండు గర్భిణీలకు హాని కలిగిస్తుందా.. దీనిని గర్భధారణ సమయంలో అస్సలు తీసుకోకూడదా.. దీని గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.

### కాస్త తింటే ఫర్లేదు.. కానీ ఇవి ముఖ్యం..

గర్భిణీ స్త్రీలు బొప్పాయి పండును తీసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. జీర్ణక్రియ మందగించడం, ఆకలి తగ్గిపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న గర్భిణీలు బొప్పాయి పండును కొద్ది మోతాదులో తీసుకోవడం వల్ల చక్కని ఉపశమనం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. సమస్య పండులో కాదని బొప్పాయి పండు ఎంత వరకు పండింది, దానిని ఎంత మోతాదులో తీసుకుంటున్నాం, అలాగే గర్భిణీల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అనే అంశాలపై ఆధారపడి ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు. బొప్పాయి పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అలాగే పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి పోషకాలు కూడా ఉంటాయి. శరీరంలో ఉండే హానికారక మూలాలను తొలగించే కెరోటినాయిడ్లు కూడా ఇందులో పుష్కలంగా ఉంటాయి.



### మలబద్ధకం తగ్గేందుకు..

గర్భధారణ సమయంలో స్త్రీలు ఎక్కువగా మలబద్ధకం సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి వారు బొప్పాయి పండును తగిన మోతాదులో తీసుకోవడం వల్ల సమస్య నుండి చక్కని ఉపశమనం కలుగుతుంది. అలాగే గర్భధారణ సమయంలో వచ్చే మార్నింగ్ సిక్‌నెస్, హార్ట్‌బర్న్ వంటి సమస్యలను తగ్గించడంలో కూడా బొప్పాయి పండు మనకు సహాయపడుతుంది. ఈ పండును తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. బొప్పాయి పండులో ఫోలేట్ ఉంటుంది. ఇది పిండం మెదడు, వెన్నునిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తుంది.

### ఇలా ఉంటే తినకూడదు..


గర్భిణీలు తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన మోతాదులో పండిన బొప్పాయిని తీసుకోవడం వల్ల ఎంతో మేలు కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే గర్భస్రావం, ముందస్తు ప్రసవం, లాటెక్స్ అలెర్జీ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడమే మంచిదని వారు చెబుతున్నారు. ఇక గర్భిణీలు బాగా పండిన బొప్పాయిని ఒక కప్పు మోతాదులో వారానికి ఒకటి లేదా రెండు సార్లు తీసుకోవచ్చు. పచ్చి బొప్పాయిని, దోరగా పండిన బొప్పాయిని మాత్రం గర్భిణీలు తీసుకోకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే తరచూ ఈ ఆహారాలను తీసుకోవాల్సిందే..!

మన శరీరం సక్రమంగా పనిచేయడానికి సహాయపడే అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు కూడా ఒకటి. ఇవి మన శరీరంలో అతి ముఖ్యమైన విధులను నిర్వర్తిస్తాయి. వ్యర్థాలను బయటకు పంపించడం, రక్తపోటును అదుపులో ఉంచడం, శరీరంలో ద్రవాలను సమతుల్యంగా ఉంచడం, శరీర జీవక్రియలకు మద్దతు ఇవ్వడం వంటి అనేక విధులను మూత్రపిండాలు నిర్వర్తిస్తాయి. అయితే ప్రస్తుత కాలంలో మనలో చాలా మంది మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారు. జంక్ ఫుడ్ ను, ప్రాసెస్ చేసిన ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా పడుతోంది. దీంతో మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతింటోంది. వాటి పనితీరు కూడా తగ్గుతోంది. మూత్రపిండాల ఆరోగ్యంపై మొత్తం శరీరం ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. కనుక మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహారాలను తీసుకోవడం వల్ల మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉంటాయి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ముఖ్యమైన ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.రక్తపోటు మానిటర్లు

### కీరదోస, నిమ్మకాయలు..


మనకు చాలా తక్కువ ధరలో ఏడాది పొడవునా లభించే కూరగాయల్లో కీరదోసకాయ ఒకటి. వీటిలో నీటిశాతం ఎక్కువగా ఉంటుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయి. కీరదోసకాయలను తీసుకోవడం వల్ల శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. కీరదోసకాయలలో పొటాషియం తక్కువగా ఉంటుంది కనుక మూత్రపిండ సంబంధిత సమస్యలతో బాధపడే వారు కూడా వీటిని తీసుకోవచ్చు. నిమ్మకాయలు కూడా మూత్రపిండాల ఆరోగ్యానికి మద్దతును ఇస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్ల సమస్య నుండి కూడా బయటపడవచ్చు. నిమ్మకాయల్లో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా చేయడంలో దోహదపడుతుంది. రోజూ గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యంతోపాటు వాటి పనితీరు కూడా మెరుగుపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి మూత్రపిండాల కణాలు దెబ్బతినకుండా రక్షిస్తాయి.



### కొత్తిమీర..

అలాగే కొత్తిమీరను తీసుకోవడం వల్ల కూడా మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది మూత్రం ఉత్పత్తిని పెంచుతుంది. శరీరంలో ఉండే అదనపు ద్రవాలు, వ్యర్థాలు, విషాలు మూత్రం ద్వారా బయటకు పంపించడంలో కొత్తిమీర ఎంతో సహాయపడుతుంది. దీంతో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా ఉంటాయి. కొత్తిమీరలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపులను తగ్గించడంతో పాటు కణజాల నష్టం జరగకుండా కాపాడడంలో కూడా సహాయపడతాయి. దీనిలో నైట్రేట్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో ఉపయోగపడతాయి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు అలాగే మూత్రపిండ సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ ఆహారాలను తీసుకుంటూనే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం, రక్తపోటును అదుపులో ఉంచుకోవడం, నీటిని తాగడం, ధూమపానాన్ని మానేయడం వంటివి చేయడం వల్ల మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు కూడా రాకుండా ఉంటాయని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# 50 ఏళ్లకు పైబడిన వారు ఈ సూచనలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు..!



వయసు పైబడే కొద్దీ ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన తరువాత భావోద్వేగంగా చాలా మంది నిరాశకు గురవుతూ ఉంటారు. బాధ్యతలను నెమ్మదిగా పిల్లలకు అప్పగిస్తారు. దినచర్య కఠినంగా మారుతుంది. వైద్యులు, కుటుంబ సభ్యులు ఇచ్చే సలహాలను పాటించరు. వయసుపైబడే కొద్దీ విశ్రాంతి తీసుకోవడం సహజం. కానీ ఎక్కువగా విశ్రాంతి తీసుకోవడం, శారీరక శ్రమ చేయకపోవడం, కదలకుండా కూర్చోవడం వల్ల శక్తి నిల్వలు హరిస్తాయి. శరీరం అనారోగ్య సమస్యలను ఆహ్వానిస్తుంది. శరీరంలో బలహీనత పెరుగుతుంది. పనుల కోసం ఇతరుల మీద ఆధారపడాల్సి వస్తుంది. 50 ఏళ్లు దాటిన తరువాత శరీరం అంతర్గత మార్పులకు లోనవుతుంది. ఎముకల సాంద్రత, కండర ద్రవ్యరాశి తగ్గుతుంది. నిద్ర నాణ్యత తగ్గుతుంది. అయితే వృద్ధాప్యం అనేది ఎవరికైనా అనివార్యం అని చెప్పవచ్చు. కానీ 50 ఏళ్లు దాటిన తరువాత కూడా ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం వల్ల అనారోగ్య సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి. ఫిట్ గా ఉండడంతో పాటు మన పనులను మనమే చేసుకోగలుగుతాం. 50 ఏళ్లు దాటిన తరువాత ఫిట్ గా, ఆరోగ్యంగా ఉండాలంటే జీవనశైలిలో ఎటువంటి మార్పులు చేసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.

### ఉదయం పూట ఇలా వద్దు..

వయసు పైబడిన తరువాత చాలా మంది ఉదయం పూట ఖాళీ కడుపుతో టీ, కాఫీలను బిస్కెట్లతో కలిపి తీసుకుంటూ ఉంటారు. ఇలా చేయడం వల్ల అలసట పెరుగుతుంది. ప్రేగు కదలికలు నెమ్మదిస్తాయి. తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కనుక ఇలా చేయడానికి బదులుగా గోరు వెచ్చని నీటిని తాగడం మంచిది. ఉదయం పూట గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ప్రేగు కదలికలు సరిగ్గా ఉంటాయి. శరీరం పోషకాలను ఎక్కువగా గ్రహిస్తుంది. చాలా మంది ఉదయం పూట చేసే ఈ ఒక్క పని శరీర శక్తి స్థాయిల్లో మెరుగైన మార్పును తీసుకువస్తుంది. అలాగే ఉదయం పూట రాత్రంతా నానబెట్టిన మెంతి గింజల నీటిని తీసుకోవాలి. అలాగే మెంతులను నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. వయసు పైబడిన వారిలో డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక 50 ఏళ్లు దాటిన వారు ఇలా మెంతి గింజలను తీసుకోవడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

### విటమిన్ డి లోపం..

అలాగే వయసు పైబడిన వారిలో విటమిన్ డి లోపం ఎక్కువగా కనిపిస్తుంది. దీంతో ఎముకలు బలహీనంగా తయారవ్వడం, అలసట, కండరాల నొప్పులు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక రోజూ ఉదయం పూట 15 నుండి 20 నిమిషాల పాటు శరీరానికి సూర్యరశ్మి తగిలేలా నడవాలి. దీని వల్ల ఎముకలు బలంగా తయారవ్వుతాయి. అలసట తగ్గుతుంది. నిద్రనాణ్యత పెరుగుతుంది. ఇక వయసు పైబడిన వారు ఎక్కువగా చేసే తప్పుల్లో ఉదయం పూట అల్పాహారం తీసుకోకపోవడం కూడా ఒకటి. ఇలా చేయడం వల్ల కండరాలు బలహీనంగా తయారవుతాయి. కీళ్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది. కనుక రోజూ ఉదయం ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. పెరుగు, పనీర్, మూంగ్ దాల్ వంటి వాటిని తీసుకునే ప్రయత్నం చేయాలి. ఈ అల్పహారాలను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలగడంతోపాటు వయసు పైబడడం వల్ల వచ్చే శరీర క్షీణత తగ్గుతుంది.

### వాకింగ్ చేయాలి..

అలాగే రోజూ 45 నిమిషాల పాటు నడవడం అలవాటు చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కడుపు ఉబ్బరం తగ్గుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె బలంగా తయారవుతుంది. మానసిక స్థితి మెరుగుపడుతుంది. సాధారణంగా వయసు పైబడిన తరువాత చాలా మందిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వస్తుంది. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తి ఇతరుల మీద ఆధారపడాల్సి వస్తుంది. కనుక వయసు పైబడిన తరువాత కూడా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే చాలు వయసుపైబడినప్పటికీ ఉత్సాహంగా, ఫిట్ గా జీవించవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే బ్లడ్ క్యాన్సర్ ఉన్నట్లే..


మనల్ని తీవ్ర అనారోగ్యానికి గురి చేయడంతో పాటు కొన్ని సార్లు మరణానికి కూడా దారి తీసే ప్రాణాంతక వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందని చెప్పవచ్చు. క్యాన్సర్ లో కూడా వివిధ రకాలు ఉంటాయి. వాటిలో బ్లడ్ క్యాన్సర్ ఒకటి. బ్లడ్ క్యాన్సర్ అనేది ఎముక మజ్జలో ప్రారంభమై రక్తకణాలను ప్రభావితం చేస్తుంది. దీనిని లుకేమియా అని కూడా అంటారు. ఇది మాత్రమే కాకుండా లింఫోమా, మైలోమా వంటి వివిధ రకాల రక్త క్యాన్సర్లు కూడా ఉన్నాయి. ఇక బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను గుర్తించడం కూడా చాలా అవసరం. ఈ లక్షణాల గురించి చాలా మందికి ఎటువంటి అవగాహన ఉండదు. కనుక బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను ఇప్పుడు తెలుసుకుందాం.

### జ్వరం, చెమటలు..

బ్లడ్ క్యాన్సర్ ప్రారంభదశలో ఉన్నప్పుడు మెడ లేదా చంక భాగాల్లో నొప్పి లేని రబ్బరు లాంటి గడ్డలు ఏర్పడతాయి. ఇవి కొన్ని వారాల పాటు అలాగే ఉంటే తనిఖీ చేసుకోవడం చాలా అవసరం. ఇది లింఫోమా ప్రారంభ సంకేతాలలో ఒకటి. అలాగే విపరీతమైన జ్వరం, రాత్రి సమయంలో చెమటలు ఎక్కువగా ఉండడం కూడా ప్రమాదకరమైన సంకేతాల్లో ఒకటి. లుకేమియా క్యాన్సర్ లో ఇటువంటి లక్షణాలు కనిపిస్తాయి. వారం లేదా నెలలోనే ఊహించనంతగా బరువు తగ్గుతారు. క్యాన్సర్ కణాలు జీవక్రియను ప్రభావితం చేయడం వల్ల శరీర బరువు తగ్గుతుంది. బ్లడ్ క్యాన్సర్ రక్తనిర్మాణాన్ని ప్రభావితం చేస్తుంది. దీంతో శరీరంలో రక్తహీనత తలెత్తుతుంది. రక్తహీనత కారణంగా వ్యాయామం చేసేటప్పుడు అలసట, శరీరం పాలిపోయినట్టుగా ఉండడం, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

### దంతాలు, చిగుళ్ల సమస్యలు..

ఇక బ్లడ్ క్యాన్సర్ బారిన పడిన వారిలో చిగుళ్ల నుండి రక్తస్రావం కావడం, చిన్న గాయాల నుండి ఎక్కువ రక్తస్రావం కావడం, సులభంగా గాయాలు కావడం వంటివి జరుగుతాయి. అదే విధంగా లింఫోమా క్యాన్సర్ లో ఎముక నొప్పి, పగుళ్లు, దీర్ఘకాలిక వెన్నునొప్పి వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అలాగే కొన్ని రకాల బ్లడ్ క్యాన్సర్ లల్లో కడుపు నొప్పి ఎక్కువగా ఉంటుంది. కొన్ని రకాల లింఫోమాలు కాలేయాన్ని పెద్దదిగా చేస్తాయి. దీనితో పాటు అజీర్ణం వంటి లక్షణాలు కూడా ఉంటాయి. ఇక ఈ లక్షణాలు కనిపించిన వెంటనే గాబరా పడకుండా వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి. టీబీ, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, ఐరన్ లోపం వంటి సమస్యల్లో కూడా ఇటువంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంది. కనుక లక్షణాలు కనిపించిన వెంటనే క్యాన్సర్ అని భావించకుండా, భయపడకుండా తనిఖీ చేసుకోవడం ముఖ్యమని వైద్యులు చెబుతున్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620